జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

## హెచ్-1బీ వీసా ఫీజు పెంపుపై దావా

న్యూఢిల్లీ,డిసెంబర్13(ప్రజాజ్యోతి): హెచ్-1బీ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ ట్రంప్ సర్కార్ తీసుకున్న నిర• యాన్ని వ్యతిరేకిస్తూ అమెరికాలోని 20 రాష్ట్రాలు సవాలు చేశాయి. ఈ విధానం చట్టవిరుద్ధమని, కీలక ప్రజా సేవలకు తీవ్ర ముప్పుగా మారుతుందని దావా వేశాయి. ఈ వీసా పథకాన్ని ఆసుపత్రులు, విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ

మిగతా1 2లో..

## బాధితులకు రూ.500 కోట్ల నష్టపరిహారం

### జనవరి నుంచి ఇచ్చేందుకు ఇండిగో ముందుకు

న్యూఢిల్లీ,డిసెంబర్13(ప్రజాజ్యోతి): ఇటీవలి విమానాల రద్దు, ఆలస్యం కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రయాణికులకు ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో భారీ ఊరట కల్పించింది. బాధితులకు చెల్లించాల్సిన

మిగతా 2లో..

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 14 డిసెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 279 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:32 AM , సూర్యాస్తమయం : 05:56 PM. దిన ఆనందాది యోగము : మానస యోగము, ఫలితము: కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# ఉప్పల్‌లో ఆద్యంతం ఆనంద క్షణాలు

### మెస్సీతో కలసి ఫుట్‌బాల్ ఆడిన రేవంత్
### అపర్ణ మెస్సీపై సింగరేణి టీమ్ విజయం
### మనవడిని మెస్సీకి పరిచయం చేసిన సీఎం
### మెస్సీని కలుసుకున్న రాహుల్ గాంధీ
### ఉప్పల్ స్టేడియంలో కేరింతలు
### ఆకర్షణగా అల్లు అయాన్, అర్హ



హైదరాబాద్,డిసెంబర్13(ప్రజాజ్యోతి): ఉప్పల్ స్టేడియం వేదికగా జరిగిన ఎగ్జిబిషన్ మ్యాచులో అపర్ణ మెస్సీ టీమ్‌పై సీఎం రేవంత్ నేతృత్వంలోని సింగరేణి టీమ్ విజయం సాధించింది. మెస్సీ అపర్ణ జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీ విన్నర్, రన్నరప్ జట్లకు కప్‌లు అందించారు. కాగా, గోట్ ఇండియా టూర్ 2025లో భాగంగా శనివారం మెస్సీ హైదరాబాద్‌కు వచ్చారు. కోల్‌కతా నుంచి ప్రత్యేక విమానంలో శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న మెస్సీ భారీ బందోబస్తు నడుమ విమానాశ్రయం నుంచి నేరుగా ఫలక్ నుమా ప్యాలెస్‌కు వెళ్లారు. ఫలక్ నుమా ప్యాలెస్?లో మెస్సీకి సీఎం రేవంత్ రెడ్డి గ్రాండ్ వెల్కమ్ చెప్పారు. ఆ తర్వాత ఫలక్ నుమా ప్యాలెస్‌లో నిర్వహించిన ప్రత్యేక మీట్-అండ్-గ్రీట్ కార్యక్రమంలో మెస్సీ, సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. మెస్సీ మ్యాచ్ చూసేందుకు హైదరాబాద్ వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా మీట్ అండ్ గ్రీట్‌లో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మెస్సీని కలిశారు. ఈ కార్యక్రమం తర్వాత మెస్సీ, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి నేరుగా ఉప్పల్ స్టేడియానికి వెళ్లారు. మెస్సీ అపర్ణ, రేవంత్ సింగరేణి జట్ల మధ్య జరిగిన ఫ్రెండ్లీ మ్యాచును తిలకించారు. మ్యాచ్ 18వ నిమిషంలో గ్రౌండ్‌లోకి దిగిన సీఎం రేవంత్ రెడ్డి వచ్చి రాగానే గోల్ కొట్టి అలరించారు. మ్యాచ్ అనంతరం నిర్వహించిన పెనాల్టీ షూటౌట్‌లో కూడా గోల్ కొట్టారు. పెనాల్టీ షూటౌట్‌లో మెస్సీ కూడా రెండు గోల్స్ కొట్టి అలరించారు. మ్యాచ్ ముగిశాక గ్రౌండ్ లోకి దిగిన మెస్సీ సీఎం రేవంత్ తో పాటు ఆటగాళ్లతో సరదాగా కాసేపు ఆట ఆడారు. సీఎం రేవంత్ తన మనువడిని గ్రౌండ్‌లోకి తీసుకొచ్చి

మిగతా 12లో..

## తిరువనంతపురంలో కాషాయ జెండా

### కార్పొరేషన్ ఎన్నికల్లో లెఫ్ట్ పాలనకు చరమగీతం
### 101 స్థానాలకు 50 సీట్లు గెల్చుకున్న ఎన్‌డిఎ
### కేరళ రాజకీయాల్లో ఇదో కీలక మలుపు అన్న ప్రధాని
### ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సాగుతామని ప్రకటన
### పనిచేసిన కార్యకర్తలను అభినందించిన మోదీ



తిరువనంతపురం,డిసెంబర్13(ప్రజాజ్యోతి): తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా నేతృత్వంలోని ఎన్డీఏ విజయం సాధించింది. ఈ గెలుపుతో 45 ఏళ్లుగా ఆ స్థానంలో అధికారంలో ఉన్న వామపక్ష పాలనకు ముగింపు పలికింది. తిరువనంతపురం కార్పొరేషన్‌లోని 101 వార్డుల్లో భాజపా 50, ఎల్డీఎఫ్ 29, యూడీఎఫ్ 19, స్వతంత్ర అభ్యర్థులు రెండు స్థానాలు గెలుచుకున్నారు. ఇది ఓ రకంగా చరిత్ర సృష్టించిన

మిగతా 2లో..

## మ్యాచ్ ఆడకుండానే వెనుదిరిగిన మెస్సీ

### కోల్‌కతాలో అభిమానుల ఆగ్రహం
### కుర్చీలు విరగ్గొట్టి హంగామా
### క్షమాపణలు చెప్పిన సిఎం మమతా బెనర్జీ

కోల్‌కతా,డిసెంబర్13(ప్రజాజ్యోతి): ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సి భారత పర్యటన మొదలయ్యింది. మూడు రోజుల పాటు ఆయన ఇండియాలో పర్యటించనున్నారు. శనివారం కోల్‌కతాతో పాటు హైదరాబాద్‌లో ఆయన పర్యటించారు. ఈ ఉదయం కోల్‌కతాలో ఏర్పాటు చేసిన తన విగ్రహాన్ని వర్చువల్‌గా ఆవిష్కరించారు. అనంతరం సాల్ట్ లేక్ స్టేడియానికి ఆయన వెళ్లారు. కేవలం 10 నిమిషాలు మాత్రమే ఆయన అక్కడ ఉన్నారు. ఆ వెంటనే అక్కడినుంచి వెళ్లిపోయారు. ఆయనను చూడ్డానికి వచ్చిన ఫ్యాన్స్ తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. మ్యాచ్ ఆడతానని చెప్పి ఆడకుండా వెళ్లిపోయాడని ఫ్యాన్స్ తీవ్ర స్థాయిలో రెచ్చిపోయారు. ఆగ్రహం వ్యక్తం చేస్తూ స్టేడియంలో కుర్చీలు విరగ్గగొట్టారు. విరగ్గొట్టిన కుర్చీలను సాల్ట్ లేక్ స్టేడియంలోని ట్రాక్‌పై పడేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక, ఈ సంఘటనపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు.

మిగతా 12లో..



## రూ.3.87 లక్షలతో తెలంగాణ టాప్

### జీఎస్‌డీపీలో దేశంలోనే మొదటిస్థానం
### రిజర్వు బ్యాంకు తాజా నివేదిక వెల్లడి

న్యూఢిల్లీ,డిసెంబర్13(ప్రజాజ్యోతి): పలు రంగాల్లో తెలంగాణ ముందున్నట్లు రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా పేర్కొంది. గత ఆర్థిక సంవత్సరం (2024-25)లో తలసరి రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి (జీఎస్ డీపీ)లో దేశంలో పెద్ద రాష్ట్రాల అన్నింటిల్లో రూ.3.87 లక్షలతో తెలంగాణ టాప్ ర్యాంకులో ఉంది. తర్వాత వరుసగా

మిగతా 2లో..

# నేడు రెండో విడత పంచాయితీ పోరు

### 3,911 సర్పంచులు, 29,903 వార్డు సభ్యులకు ఎన్నిక
### దాదాపు 28,278 మంది అభ్యర్థులు పోటీ
### ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్
### భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు



హైదరాబాద్,డిసెంబర్13(ప్రజాజ్యోతి): తెలంగాణలో రెండో దశ పంచాయతీ ఎన్నికలు ఆదివారం జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల సామగ్రిని అధికారులు పరిశీలించుకున్నారు. అలానే ఓటు హక్కును వినియోగించుకొనేందుకు పట్టణాల్లో ఉంటున్న ప్రజలు తమ స్వగ్రామాలకు బయలుదేరారు. దీంతో పలు చోట్ల ట్రాఫిక్ జామ్ నెలకొంది. ఏకగ్రీవాలు కాకుండా రెండో దశలో 3,911 పంచాయతీలకు సర్పంచులు, 29,903 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ జరగనుంది. తెలంగాణ రాష్ట్రంలో రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం శుక్రవారం సాయంత్రం ముగియడంతో, అధికారులు పోలింగ్‌కు సన్నద్ధమయ్యారు. మొత్తం 4,332 గ్రామ పంచాయతీలు, 29,903 వార్డు సభ్యుల స్థానాలకు రెండో విడతలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ విడతలో ఇప్పటికే 415 సర్పంచ్ స్థానాలు, 8,304 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 3,911 సర్పంచ్ స్థానాలకు 14న ఆదివారం పోలింగ్ జరగనుంది. ఈ స్థానాలకు దాదాపు 28,278 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగనుంది. అనంతరం 2 గంటల నుంచి కౌంట్ పక్రియ ప్రారంభం కానుంది. ఇదిలా ఉండగా, ఇటీవల ముగిసిన తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలు రాజకీయ వర్గాల్లో హాట్

మిగతా 2లో..

## నల్లమల ప్రాజెక్టుకు అనుమతులివ్వొద్దు

### ఎపిపై కేంద్రానికి తెలంగాణ ఫిర్యాదు

హైదరాబాద్,డిసెంబర్13(ప్రజాజ్యోతి): ఎపి చేపట్టనున్న నల్లమల ప్రాజెక్టుకు అనుమతులివ్వొద్దని తెలంగాణ కేంద్రాన్ని కోరింది. ఈ మేరకు లేఖను రాసింది. కృష్ణా, గోదావరి నీటి కేటాయింపులు, తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు కోరుతూ కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి కాంతారావుకు తెలంగాణ జలవనరుల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ రాశారు.

మిగతా 12లో..

## ఈవెంట్ మేనేజర్‌లా రేవంత్ వ్యవహారం

### సమస్యలు పక్కన పెట్టి మెస్సీతో ఆటలా?
### కవిత ఆరోపణలపై విచారణ జరిపించాలి
### బండి పిఆర్‌వో పోస్టుపై ఈటల ఆగ్రహం

హనుమకొండ,డిసెంబరు13 (ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈవెంట్ మేనేజర్‌లా వ్యవహరిస్తున్నారని భాజపా ఎంపీ ఈటల రాజేందర్

మిగతా 12లో..

# హాస్టల్ విద్యార్థులకు పట్టెడన్నం పెట్టలేరా?

### కలుషితాహారం కేసులు కనిపించడం లేదా
### మెస్సీతో ఫుట్‌బాల్ మీదున్న ధ్యాస పిల్లల మీద ఉండదా?
### సిఎం రేవంత్‌పై హరీశ్‌రావు ఆగ్రహం



హైదరాబాద్,డిసెంబరు13 (ప్రజాజ్యోతి): రేవంత్ రెడ్డి పిల్లల పాలిట 'పాయిజన్ 2047' గా మారాడని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. పేద పిల్లల మీద ముఖ్యమంత్రి పగబట్టాడు. రెండేండ్లలో 116 మంది పిల్లలను పొట్టన పెట్టుకున్నాడని చెప్పారు. ఇంతమంది విద్యార్థులు చనిపోతున్నా రేవంత్ రెడ్డికి కనీసం చీమకుట్టినట్లయినా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ రెండేండ్ల పాలనలో స్కూలు విద్యార్థులకు కనీసం పట్టెడన్నం పెట్టలేక పోతున్నావని మండిపడ్డారు. విద్యాశాఖమంత్రిగా, ముఖ్యమంత్రిగా రేవంత్ అట్టర్ ఫ్లాప్ అయ్యాడని దుయ్యబట్టారు. ఫుడ్ పాయిజన్ బారిన పడి హైదరాబాద్ కింగ్ కోఠి దవాఖానలో చికిత్స పొందుతున్న బాగ్ లింగంపల్లి మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వెంకటేశ్ కలిసి హరీశ్ రావు పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ..

మిగతా 2లో..

# సంపాదకీయం

## భారతీయ ఆత్మను ఆవిష్కరించాలి !

పథకాలు, ఊళ్లు, పట్టణాలు, వీధుల పేర్లు అవసరాన్ని బట్టి మార్చడంలో తప్పులేదు. కొన్ని సందర్భాల్లో అవసరం కూడా. అయితే అవసరంలేని చోట కూడా మార్చడం సరికాదు. ఉపాధిహామీ పథకం పేరు ఇప్పుడు మారింది. దానిని పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా మార్చారు. దీనితో ఒరిగేదేమీ లేదు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉండగా దానిని మార్చడంలో ఔచిత్యం కనిపించడం లేదు. దేవ విభజన, స్వాతంత్రా÷-యనాంతరం అనేక పథకాలు, కట్టడాలు, కాలేజీలు, ఎయిర్‌పోర్టులకు రెహ్‌ఉ, ఇందిర, రాజీవ్ పేర్లే ఉన్నాయి. ముందుగా వీటిని మార్చాలి. దేశానికి ఈ ముగ్గురే ముఖ్యం కాదు. స్వాతంత్ర్యం కోసం ఎందరో ప్రాణత్యాగం చేశారు. వారి పేర్లు ప్రతిబింబించేలా చూడాలి. అలాగే వక్రీకరించిన చరిత్రను సక్రమంగా మార్చుకోవాలి. ఔరంగాబాద్‌ను శంభాజీనగర్‌గా మార్చడంలో ఔచిత్యం ఉంది. దేశానికి అవసరమైన పేర్లు మార్చాలే తప్ప ఇలా మార్చడంలో ఉన్న లాభమేంటో కేంద్రం వివరించాలి. ఇకపోతే ఇటీవల ఢిల్లీలో ప్రధాని కార్యాలయం సౌత్ బ్లాక్ పేరును మార్చారు. ఇది కొంతవరకు ఫర్వాలేదు. ప్రధాని నివాసం కర్తవ్య పథ్ అన్నది నేటివిటీకి తగ్గట్లుగా ఉంటుంది. వలసవాద మనస్తత్వం నుంచి మనం విముక్తి పొందాల్సిందే. ఇందులో ఎలాంటి అనుమానం అవసరం లేదు. 'వలసవాద మనస్తత్వం' నుండి విముక్తి పొందే చర్యల్లో భాగంగా మొఘల్స్ నుంచి బ్రిటిషర్ల వరకు మన ఉనికిని దెబ్బతీసేలా అనేక పథకాలు, పేర్లు పెట్టారు. చరిత్రను మార్చారు. వాటిని మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చరిత్రను మార్చకుండా మన తరానికి, భావి తరానికి భారత ఔన్నత్యాన్ని తెలియచేయలేము. తెలంగాణలో కూడా కొన్ని పేర్లు మార్చుకున్నాం. తెలంగాణకు అనుగుణంగా మార్చుకున్నాం. ఎనిమిది శతాబ్దాల ఇస్లామిక్ పాలన చిహ్నాలను, పేర్లను, చారిత్రక కట్టడాలను మార్చడం ద్వారా భారతదేశ ప్రాచీన సాంస్కృతిక గుర్తింపును పునరుద్ధరించడానికి ప్రయత్నిస్తున్న తీరు స్వాగతించాల్సిందే. కుహనా లౌకిక వాదులు చరిత్రకు వక్రభాష్యాలు చెబుతున్నారు. చరిత్రను మసకబార్చే ప్రయత్నాలు సాగాయి. వలసవాద పాలకులను ఘనంగా కీర్తిస్తూ సాగరు. చరిత్ర అంతా వారిచుట్టే సాగేలా చేశారు. మొఘల్స్, బ్రిటిషర్లు తప్ప మన చరిత్ర అంటూ లేకుండా చేసారు. ఇదంతా ఓ పథకం ప్రకారం సాగింది. ఇలాంటి వారి చరిత్రను మార్చాలి. దేశ సంస్కృతిని దెబ్బతీసిన దుర్మార్గుల చరిత్రలను ముందు మార్చాలి. భారతదేశ అసలు చరిత్రను ఆవిష్కరించుకోవాలి. ఇకపోతే 2016లో ప్రధానమంత్రి అధికారిక నివాసం పేరును 'లోక్ కళ్యాణ్ మార్గ్'గా మార్చారు. అదేవిధంగా, రాజ్‌పథ్ పేరును 'కర్తవ్య పథ్'గా మార్చారు. తాజాగా రాష్ట్ర గవర్నర్ల అధికారిక నివాసాలైన రాజ్ భవన్‌ల పేరును 'లోక్ భవన్'గా మార్చారు. అన్ని రాష్ట్రాల్లో పేర్లు మారి పోయాయి. ఇప్పుడు ప్రధాని కార్యాలయానికి 'సేవాతీర్థ్' అని నామకరణం చేశారు. నగరాలు,వీధుల పేర్లు మార్చడంతో పాటు పాఠ్యపుస్తకాలలో చరిత్రను తిరగరాయాలి. శాస్త్రీయ అధ్యయనాల ఆధారంగా మన చిత్రకు ముందు ప్రాధాన్యం ఇవ్వాలి. మన చరిత్రను మకిలి చేసిన చరిత్ర పాఠ్యాలను తొలగించాలి. రాజ్‌భవన్ అంటే.. గవర్నర్ నివాసం అనుకుంటున్నారు కానీ, దాని వెనుక వలసవాద బానిసత్వం వుందని ఇప్పటి తరానికి అసలే తెలియదు. ఈ అర్థం ప్రజాస్వామ్యంలో ఎవరూ పాటించరు. కానీ, గవర్నర్‌లు గీత దాటి పోతున్నారు. రాజ్యాంగాన్ని ధిక్కరిస్తున్నారు. రాజకీయాలు చేస్తున్నారు. గవర్నర్ పేరు మీద ప్రభుత్వం నడిచినా, ఆయనకు ఎలాంటి అధికారాలు వుండవని రాజ్యాంగం స్పష్టం చేస్తున్నది. కానీ గవర్నర్ల వ్యవస్థనే తొలగిస్తే అందరూ హర్షిస్తారు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు కంటిలో నలుసుగా, కేంద్రానికి తాబేదార్లుగా మారుతున్నారు. కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో గవర్నర్లు వ్యవహరించే తీరే దీనికి తాజా ఉదాహరణ. వీరి రాజకీయాలన్నీ రాజ్‌భవన్ వేదికగానే నడుస్తున్నాయి. గవర్నర్ల వ్యవస్థను మారిస్తే మంచిది. దేశ రాజ్యాంగం, సమాఖ్య వ్యవస్థను, సుప్రీంకోర్టు, ఎన్నికల సంఘంతో సహా అన్ని రాజ్యాంగ వ్యవస్థలను మరింతగా బలోపేతం చేయాల్సి ఉంది. ఒకేదేశం ఒకే ప్రజ, ఒకే చట్టంతోనే ఇది సాధ్యం అవుతుంది. రాజ్‌భవన్ అయినా, లోక్‌భవన్ అయినా గవర్నర్ల పాత్రలో మార్పేమీ వుండదు. సేవాతీర్థం, లోక్ కళ్యాణ్ మార్గ్, కర్తవ్యపథ్, లోక్‌భవన్ వంటి పేర్లు నేటివిటీకి తగినట్లుగా ఉన్నా..ప్రజల జీవితాల్లో పెద్దగా మార్పు గోచరించదు. రైతుకి మద్దతు ధరలు కల్పించడం కార్మికుడికి భరోసా ఇవ్వడం యువతకు ఉద్యోగం వంటివన్నీ ప్రధాన సమస్యలుగా గుర్తించి అందుకు అనగుణంగా తీసుకునే చర్యలు మాత్రం ప్రభావితం చూపుతాయి. ముందుగా మన భారత చరిత్రను ప్రముఖంగా ప్రజలకు తెలియచేయాలి. వలసవాద ప్రచారాలను తిప్పికొట్టాలి. మన దేశీయ విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలి. విదేశీ విద్యా ప్రభావాన్ని తగ్గించాలి. మన సంస్కృతానికి ప్రాధాన్యం ఇవ్వాలి. దేశంలో ప్రతి ఒక్కరూ తలెత్తుకుని తిరిగేలా చేయగలగాలి. కులమతాలు, ప్రాంతీయ భేదాలు, మతభేదాలు లేని సమగ్ర భారత్ నిర్మాణం కోసం కృషి జరగాలి. మతప్రాతిపదికన దేశాన్ని విభజించిన తరవాత కూడా ఇంకా మైనార్టీలు అంటూ దువ్వే ప్రయత్నాలు సరికాదు. హిందువులను అణచివేసిన దురగాతాల నుంచి బయటపడాలి. ప్రజలంతా సమానమన్న భావనను వ్యాప్తి చేయాలి. అందుకు అవసరమైన పాలనా సంస్కరణలు రావాలి. అప్పుడు ఎన్నిపేర్లు మార్చినా అభ్యంతరం ఉండదు. అయితే వలసవాదానికి ప్రతీకగా ఉన్న అనేక పేర్లను మార్చాల్సిందే. ఇందులో అభ్యంతరం కూడా ఉండరాదు. అది ప్రజలకు తక్షణ ఉపయోగమా కాదా అన్నదే ముఖ్యం. అందుకే చరిత్రతో సహా భారత్ ఆవిష్కరణ జరగాలి.

## రూ.3.87 లక్షలతో తెలంగాణ టాప్

మొదటిపేజీ తరువాయి..

కరా• టక రూ.3.80 లక్షలు, తమిళనాడు రూ.3.61 లక్షలతో 2, 3 స్థానాల్లో కొనసాగుతున్నాయి. కేంద్రపాలిత ప్రాంతాలను కూడా చూస్తే దిల్లీ రూ.4.93 లక్షల జీఎస్‌డీపీతో ముందు వరుసలో ఉంది. ఇందులో ఏపీ తలసరి జీఎస్‌డీపీ రూ.2.66 లక్షలే. తలసరి జీఎస్‌డీపీనే వార్షిక తలసరి ఆదాయంగా కూడా చెబుతారు. పలు రంగాల్లో తెలంగాణలో స్థూల జాతీయోత్పత్తి గతేడాది అధికంగా ఉన్నందున, దేశంలోనే పెద్ద రాష్ట్రాల్లో టాప్ ర్యాంకులో నిలిచిందని ఆర్‌బీఐ తాజాగా విడుదల చేసిన గణాంకాల నివేదిక-2024-25లో పేర్కొంది. వార్షిక తలసరి విద్యుత్ లభ్యత 2,503 యూనిట్లతో పంజాబ్, 2,306 యూనిట్లతో తెలంగాణ, 2,293తో హరియాణా తొలి 3 ర్యాంకుల్లో నిలిచాయి. జాతీయ సగటు 1,208 యూనిట్లు. మొత్తం జీఎస్‌డీపీ విలువ ఆధారంగా చూస్తే మహారాష్ట్ర రూ.45.31 లక్షలు, తమిళనాడు రూ.31.18 లక్షలు, కరా• టక రూ.29.83 లక్షలతో తొలి 3 ర్యాంకుల్లో ఉండగా, రూ.16.40 లక్షలతో తెలంగాణ 7, రూ.15.93 లక్షలతో ఏపీ 8వ ర్యాంకులలో ఉన్నాయి. వినియోగదారుల ధరల సూచిక (సీపీఐ) ఆధారంగా తెలంగాణ ద్రవ్యోల్బణం 3.7 శాతంగా నమోదై, దేశంలో 29వ స్థానంలో ఉంది. ఏపీ 4.4 శాతంతో 16వ ర్యాంకులో ఉంది. కానీ జాతీయ సగటు 4.6 శాతం. అత్యధికంగా మణిపుర్‌లో 6.5, బిహార్‌లో 6 శాతం ఉంది. వరి సాగు విస్తీర• ంలో ఉత్తర్‌ప్రదేశ్(యూపీ) 73.90 లక్షల హెక్టార్లు, పశ్చిమ బెంగాల్ 55.92 లక్షల హెక్టార్లు, తెలంగాణ 48.09 లక్షల హెక్టార్లతో తొలి 3 ర్యాంకులలో నిలిచాయి. గత ఆర్థిక సంవత్సరంలో శీతల గాలులు వీచిన రోజులు తెలంగాణలో ఒక్కటి కూడా లేదు. వడగాలులు వీచిన రోజులు ఏపీలో 10 ఉన్నాయి. తెలంగాణలో ఒకటి ఉంది. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల(సస్టైయినబుల్ డెవలప్‌మెంట్ గోల్స్-ఎస్‌డీజీ) సాధనలో 2023లో తెలంగాణ, ఏపీ సమానంగా 74 మార్కులతో 10వ ర్యాంకులో ఉన్నాయి. 79 మార్కులతో కేరళ, ఉత్తరాఖండ్, 78తో తమిళనాడు తొలి ర్యాంకుల్లో ఉన్నాయి.తెలుగు రాష్ట్రాల్లో వార్షిక ఆర్థిక ద్రవ్యలోటు అంతకంతకు పెరుగుతూ ఉంటుంది. గతేడాది ఏపీలో ఈ లోటు రూ.68,743 కోట్లు కాగా, తెలంగాణ రూ.49,255 కోట్లు ఉన్నట్లు ఆర్‌బీఐ స్పష్టం చేసింది. ఈ విషయంలో ఏపీ 6, తెలంగాణ 9వ ర్యాంకులో కొనసాగుతున్నాయి. అత్యధికంగా మహారాష్ట్రలో రూ.1.10 లక్షల కోట్లు, తమిళనాడులో రూ.1.08 లక్షల కోట్ల ఆర్థిక ద్రవ్యలోటు నమోదైంది. దీన్ని అధిగమించడానికి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త రుణాలను సేకరించే పనిలో పడ్డాయి. గతేడాది చివరికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేరుగా తీసుకున్న రుణాల మొత్తం రూ.4.42 లక్షల కోట్లు, ఏపీ రూ.5.40 లక్షల కోట్లు. అత్యధికంగా తమిళనాడు రూ.9.55 లక్షల కోట్లు, యూపీ రూ.8.57 లక్షల కోట్లు, మహారాష్ట్ర రూ.8.12 లక్షల కోట్లతో తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పూచీకత్తు ఇవ్వడంతో ప్రభుత్వ రంగ సంస్థలు తీసుకున్న రుణాలు తెలంగాణలో మరో రూ.2.20 లక్షల కోట్లు ఉన్నాయి. ఇంకా ఏపీ వివరాలను ఆర్‌బీఐ వెల్లడించలేదు. తెలుగు రాష్ట్రాల్లో 2019-23 జనన, మరణ వివరాల ప్రకారం మనిషి సగటు జీవిత కాలం 70 ఏళ్లు కాగా, అందులో పురుషులది 68, మహిళలది 73 ఏళ్లుగా ఉంది.

## తిరువనంతపురంలో కాషాయ జెండా

మొదటిపేజీ తరువాయి..

విజయంగా భావించాలి. 2020లో జరిగిన ఇదే ఎన్నికల్లో.. ఎల్‌డీఎఫ్ 52 వార్డుల్లో విజయం సాధించింది. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే33 స్థానాల్లో, యూడీఎఫ్ 10 చోట్ల గెలుపొందాయి. అయితే.. 2026లో కేరళలో అసెంబ్లీ సాధ్యమని ప్రజలు నమ్మడం వల్లే తమ పార్టీ విజయం సాధించిందన్నారు. తిరువనంతపురం అభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి భాజపా కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఇది తొలి అడుగు మాత్రమేనని కూడా వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ అక్కడి ప్రజలకు ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం కేరళ రాజకీయాల్లో ఓ కీలక మలుపు అని ఆయన అభిప్రాయపడ్డారు. తిరువనంతపురం ప్రజలకు ధన్యవాదాలు! నగర కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ-ఎన్డీఏకు ఆధిక్యం లభించడం కేరళ రాజకీయాల్లో ఓ కీలక మలుపు. రాష్ట్ర అభివృద్ధి ఆకాంక్షలను మా పార్టీ మాత్రమే తీర్చగలదని ప్రజలు



ఎన్నికల నేపథ్యంలో.. తాజాగా జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఆధిక్యం సాధించడం ప్రాధాన్యం సంతరించుకుంది. సుమారు నాలుగు దశాబ్దాల అనంతరం.. కమ్యూనిస్టు కంచుకోటలో కాషాయ జెండా ఎగరడంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా విజయం సాధించడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. కేరళ రాజకీయాల్లో ఇదో కీలక మలుపుగా అభివర్ణించారు. క్షేత్రస్థాయిలో తమ కార్యకర్తలు చేసిన కృషి వల్లే దాదాపు 45 ఏళ్లుగా ఈ స్థానంలో అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్‌ను ఓడించ గలిగినట్లు పేర్కొన్నారు. ఈ విజయం కోసం శ్రమించిన భాజపా కార్యకర్తలను అభినందించారు. కేరళ అభివృద్ధి భాజపాతో మాత్రమే భావిస్తున్నారు. ఈ శక్తిమంతమైన నగరాభివృద్ధికి, ప్రజలకు జీవన సౌలభ్యాన్ని పెంపొందించేందుకు మా పార్టీ కృషి చేస్తుంది. ఈ ఎన్నికల్లో అద్భుత ఫలితాలను సాధించడంలో శ్రమించిన బీజేపీ కార్యకర్తలందరికీ నా కృతజ్ఞతలు. అట్టడుగు స్థాయి నుంచి పనిచేయడంలో కార్యకర్తల దీర్ఘకాల కృషి, పోరాటాలను నేడు మనం గుర్తుచేసుకోవాలి. మన కార్యకర్తలే మనకు బలం' అని మోదీ పేర్కొన్నారు. తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన భాజపా నేతలకు కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఫలితాలు నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమన్నారు. 45 ఏళ్లుగా అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్ చేస్తున్న అక్రమాలను చాలాసార్లు ప్రశ్నించానని..వారి పాలన నుంచి బయటపడాలని ప్రజలు కూడా కోరుకుంటున్నట్లు ఈ ఫలితాలతో తేలిందన్నారు.

# నేడు రెండో విడత పంచాయితీ పోరు

మొదటిపేజీ తరువాయి..

టాపిక్ గా మారాయి. మొత్తం 3,834 సర్పంచ్, 27,600కు పైగా వార్డులకు జరిగిన తొలి విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభమైన కౌంటింగ్‌లో అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు అద్భుతమైన సత్తా చాటారు. తొలి విడతలో మెజారిటీ స్థానాలను కైవసం చేసుకున్న కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు ఏకంగా 2,872 స్థానాల్లో విజయం సాధించారు. పల్లెపోరును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని ప్రకటించినా, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ మద్దతుదారులు కేవలం 1,160 స్థానాల్లో మాత్రమే గెలుపొందారు. బీజేపీ మద్దతుదారులు దారుణంగా కేవలం 195 స్థానాలకే పరిమితమయ్యారు. 460 మంది స్వతంత్ర అభ్యర్థులు కూడా విజయం సాధించారు. తొలి విడత ఎన్నికల సందర్భంగా, కౌంటింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. డీజీపీ శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు విజయోత్సవ ర్యాలీలకు అనుమతి ఇవ్వలేదు. ఇప్పుడు, తొలి విడత ఫలితాల జోరుతో రెండో విడత పోలింగ్‌కు అన్ని రాజకీయ పార్టీలు, అధికారులు సన్నద్ధమయ్యారు. ఇక మూడో విడత ఎన్నికలకు పోలింగ్ ఈనెల 17న జరుగనుంది. వికారాబాద్ జిల్లాలో రెండో విడత సర్పంచ్ ఎన్నికలు సాఫీగా జరిగేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ప్రతీక్? జైన్ సూచించారు. ఈ నెల 14న 7 మండలాల్లో పోలింగ్ ఉందన్నారు. 13 ఉదయం డిస్టిబ్యూషన్ సెంటర్లకు చేరుకుని, సాయంత్రం పోలింగ్ మెటీరియల్ ను తీసుకొని బూత్‌లకు వెళ్లిపోయేలా ఆదేశాలు ఇచ్చారు. గుర్తింపు లేని వ్యక్తులను పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించవద్దన్నారు.

# హాస్టల్ విద్యార్థులకు పట్టెడన్నం పెట్టలేరా?





మొదటిపేజీ తరువాయి..

రాష్ట్రంలో ప్రతిరోజూ ఏదో ఒక గురుకుల పాఠశాలలో, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కలుషిత ఆహారం తిని హాస్పిటల్ పాలవుతున్నారు. మొన్న షామీర్‌పేట బీసీ ఆసుపత్రి పాలయ్యారు. రేవంత్ రెడ్డి విజన్ 2047 అని డబ్బా కొట్టుకుంటున్నాడు. ఇది విజన్ 2047 కాదు.. విద్యార్థుల పాలిట పాయిజన్ 2047గా మారింది. రేవంత్ రెడ్డి పిల్లల పాలిట పాయిజన్ 2047గా మారిండు.



గురుకుల పాఠశాలలో అన్నంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థులు ఏకంగా పోలీస్ స్టేషన్‌కి వెళ్లే పరిస్థితి వచ్చింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విద్యార్థులే ఫిర్యాదు చేశారు. నిన్న మాదాపూర్‌లోని చందునాయక్ తండాలో మధ్యాహ్న భోజనం వికటించి 43 మంది పిల్లలు దవాఖానలో చేరారు. ఇప్పుడు ముషీరాబాద్ నియోజకవర్గంలో బాగ్ లింగంపల్లి మైనార్టీ గురుకులంలో కలుషిత ఆహారం తిని 90 మంది నీకు నిజాయితీ ఉంటే గురుకులాల్లోని పిల్లలకు కడుపునిండా అన్నం పెట్టు. ఆసుపత్రిలో చేరిన విద్యార్థులు తిరిగి మళ్లీ హాస్టల్‌కి వెళ్ళము అని భయపడి చెబుతున్నారు. ప్రభుత్వ హాస్టళ్లలో పిల్లలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. కేసీఆర్ హయాంలో సన్నబియ్యంతో మంచి నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందేది. ఇప్పుడు దొడ్డు బియ్యం పెడుతున్నారు, అన్నం ఉడకడం లేదు, సరైన భోజనం పెట్టట్లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫుట్‌బాల్ ఆడడంలో ముఖ్యమంత్రి బిజీగా ఉంటాడు. మెస్సితో ఫుట్‌బాల్ ఆడటానికి మేస్త్రి కోట్లు ఖర్చు చేస్తున్నాడు.ఈరోజు రాష్ట్రంలో దాదాపు 300 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటే రాహుల్ గాంధీ రాడు. 160 మంది ఆటో డ్రైవర్లు చనిపోతే రాడు. 116 మంది విద్యార్థులు చనిపోతే రాడు. 42 శాతం రిజర్వేషన్ కోసం బీసీలు పోరాటం చేస్తున్నా రాడు. రాష్ట్రంలో ఎన్ని సమస్యలు ఉన్నా ముఖం చాటేసి, ఈరోజు ఫుట్‌బాల్ మ్యాచ్ చూడటానికి వస్తున్నాడు. రాహుల్ గాంధీ ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు వచ్చి రేవంత్ రెడ్డి ఆడే ఫుట్‌బాల్ మ్యాచ్ చూసి పరవశిస్తాడంట. కలుషిత ఆహారంతో కడుపునొప్పి భరించలేక ఏడుస్తున్న విద్యార్థుల కన్నీళ్లు చూడు రాహుల్ గాంధీ అని హరీష్ ఎద్దేవా చేశారు. విద్యార్థులకు పాడైన భోజనం పెట్టి వారి ప్రాణాలతో చెలగాటమాడుతారా? అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ మండిపడ్డారు. బాగ్‌లింగంపల్లి మైనారిటీ గురుకులంలో ఫుడ్ పాయిజన్ ఘటనపై ఆయన స్పందిస్తూ విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత విషయంలో నిర్లక్ష్యం తగదని సూచించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించే లక్ష్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి సకల వసతులు కల్పించిందని గుర్తుచేశారు. 2016లో బాగ్‌లింగంపల్లి మైనార్టీ గురుకులాన్ని ఏర్పాటు చేయగా బీఆర్ఎస్ పాలనలో ఏనాడూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకోలేదని పేర్కొన్నారు. నాడు విద్యార్థులకు నాణ్యమైన విద్య, మంచి ఆహారం అందించామని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను, విద్యార్థులను పట్టించుకోకపోవడం వల్లనే ఇలాంటి ఘటనలు నిత్యం జరుగుతున్నాయని మండిపడ్డారు.

## వేర్వేరు చోట్ల ఫుడ్ పాయిజనింగ్

### 66 మంది విద్యార్థులకు అస్వస్థత

### వివిధ ఆస్పత్రుల్లో చికిత్స

హైదరాబాద్,డిసెంబరు13 (ప్రజాజ్యోతి): హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో గురువారం రాత్రి పాడైపోయిన పెరుగును ఆహారంలో ఇవ్వడంతో 22 మంది చిన్నారులు వాంతులు, విరేచనాలతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. అలాగే మాదాపూర్ పరిధిలోని చంద్రానాయక్ తండా ప్రాథమిక పాఠశాలలో కలుషితమైన పాయసం తిని 44 మంది విద్యార్థులు దవాఖాన పాలయ్యారు. అన్ని వసతులూ అందుబాటులో ఉండాల్సిన మహానగరంలోనే ఒకేరోజు 66 మంది విద్యార్థులు కలుషితాహారం బారినపడ్డారు. విద్యార్థులకు కింగ్‌కోఠి, నిలోఫర్, కొండాపూర్ దవాఖానలు, రెయిన్‌బో హాస్పిటల్‌లో చికిత్స అందిస్తున్నారు. బాగ్‌లింగంపల్లి మైనారిటీ గురుకులంలో 337 మంది విద్యార్థినులు చదువుతున్నారు. గురువారం రాత్రి భోజనం తిన్నతర్వాత తీవ్రమైన కడుపునొప్పి, వాంతులు, విరేచనాలతో విద్యార్థులు అవస్థలు పడ్డారు. వారిని అంబులెన్స్‌లో కింగ్‌కోఠి, నిలోఫర్ దవాఖానలకు తరలించారు. పాడైన పెరుగు తినడం వల్లే అస్వస్థతకు గురైనట్టు విద్యార్థినులు తెలిపారు. ఘటన గురించి తెలిసి తల్లిదండ్రులు గురుకుల పాఠశాల వద్దకు, దవాఖానల వద్దకు చేరుకొని ఆందోళన వ్యక్తంచేశారు.

చంద్రానాయక్ తండా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం కలుషితం కావడంతో 44 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. శుక్రవారం మధ్యాహ్న భోజనం తిన్న తనవాత 44 మంది అస్వస్థతకు గురయ్యారు. ఉపాధ్యాయులు అంబులెన్స్ ద్వారా 38 మందిని కొండాపూర్ ఏరియా దవాఖానకు తరలించారు. ఆరుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో నానక్‌రాంగూడలోని రెయిన్‌బో దవాఖానకు తరలించి చికిత్స అందించారు. మధ్యాహ్న భోజనంలో పాడైన పాయసం తినడం వల్లనే అస్వస్థతకు గురైనట్టు తెలుస్తున్నది. 44 మందికి విద్యార్థులు అస్వస్థతకు గురైనా ఉపాధ్యాయులు తమకు సమాచారం ఇవ్వలేదని తల్లిదండ్రులు చెప్తున్నారు. సాయంత్రమైనా తమ పిల్లలు ఇంటికి రాకపోవడంతో 5 గంటలకు తల్లిదండ్రులు పాఠశాలకు వెళ్లి ఆరా తీశారు. అప్పుడు ఫుడ్ పాయిజన్ అయిందని, దవాఖానకు తరలించినట్లు తెలిపారని వాపోయారు. తమ పిల్లలు అస్వస్థతకు గురైనా సమాచారం ఇవ్వకపోవడంతో ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తంచేశారు.

## బాధితులకు రూ.500 కోట్ల నష్టపరిహారం

మొదటిపేజీ తరువాయి..

నష్టపరిహారం మొత్తం రూ.500 కోట్లు దాటుతుందని అంచనా వేస్తున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఒక ప్రకటన విడుదల చేసింది. విమానం బయలుదేరడానికి 24 గంటల ముందు రద్దయిన సర్వీసుల






ప్రయాణికులకు, కొన్ని విమానాశ్రయాల్లో తీవ్రంగా చిక్కుకుపోయిన వారికి ఈ పరిహారం అందించనున్నట్టు కంపెనీ తెలిపింది. "నష్టపరిహారం అందించే ప్రక్రియను వీలైనంత పారదర్శకంగా, సులభంగా పూర్తి చేయడమే మా లక్ష్యం. మా ప్రస్తుత అంచనా ప్రకారం ఈ మొత్తం రూ.500 కోట్లు దాటుతుంది" అని ఇండిగో పేర్కొంది. ఈ నెల 3, 4, 5 తేదీల్లో తీవ్రంగా ప్రభావితమైన విమానాలను, విమానాశ్రయాల్లో చిక్కుకుపోయిన ప్రయాణికులను గుర్తించే పనిలో ఉన్నామని, జనవరిలో వారందరినీ సంప్రదించి సజావుగా పరిహారం అందిస్తామని వివరించింది. ఇప్పటికే చాలా మందికి రిఫండ్‌లు పూర్తి చేశామని, మిగిలినవి కూడా త్వరలోనే వారి ఖాతాల్లో జమ అవుతాయని స్పష్టం చేసింది. మరోవైపు గత నాలుగు రోజులుగా కార్యకలాపాలు సాధారణ స్థితికి వస్తున్నాయని, ఈరోజు దేశవ్యాప్తంగా 2,000లకు పైగా విమానాలను నడపనున్నట్టు ఇండిగో తెలిపింది. కార్యకలాపాల్లో అంతరాయానికి గల మూల కారణాలను విశ్లేషించడానికి ప్రముఖ విమానయాన నిపుణుడు కెప్టెన్ జాన్ ఇల్సన్ నేత ృత్వంలోని 'చీఫ్ ఏవియేషన్ అడ్వైజర్స్ ఎల్ఎల్‌సీ'ని నియమించింది. ఈ పరిణామాల నేపథ్యంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) ఇండిగో సీఈవో పీటర్ ఎల్బర్స్‌ను పిలిచి విచారించింది.

## హెచ్-1బీ వీసా ఫీజు పెంపుపై దావా

మొదటిపేజీ తరువాయి..

పాఠశాలలు విస్త ృతంగా ఉపయోగిస్తున్నాయని, ఫీజు పెంపుతో అధిక నైపుణ్యం గల విదేశీ ఉద్యోగులను నియమించాలనుకునే యజమానులపై భారీ భారం పడుతుందని దావాలో పేర్కొన్నాయి. ట్రంప్ సర్కార్‌కు ఫీజు విధించే అధికారం లేదని కాలిఫోర్నియా అటార్నీ జనరల్ రాబ్ బోంటా అన్నారు. 'ప్రపంచవ్యాప్తంగా ఉన్న నైపుణ్యం గల ప్రతిభ మన శ్రామిక శక్తిలో చేరినప్పుడు అది మా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తుంది. అధ్యక్షుడు ట్రంప్ చట్టవిరుద్ధమైన విధించిన ఈ అక్రమ 1 లక్ష డాలర్ల ఫీజు, కాలిఫోర్నియాలోని ప్రభుత్వ సంస్థలు కీలక సేవలు అందించే సంస్థలపై చట్టవిరుద్ధమైన, అనవసరమైన ఆర్థిక భారాన్ని మోపుతోంది. ఇది ముఖ్య రంగాల్లో కార్మికుల కొరతను మరింత తీవ్రమయ్యేలా చేస్తోంది' అని బాంటా అన్నారు. హెచ్-1బీ వీసా కార్యక్రమం 1990లో ప్రారంభమైంది. దీనిని అమెరికాలో కొరత ఉన్న రంగాల్లో ఉన్నత విద్యావంతులు, నిపుణులైన విదేశీ నిపుణులను నియమించుకోవడానికి తీసుకువచ్చారు. అయితే, హెచ్-1బీ వీసా ఫీజు ఇప్పటివరకు దాదాపు రూ.1 లక్ష నుంచి రూ.6 లక్షల మధ్యే ఉండేది. 2025 సెప్టెంబర్ 19న హెచ్-1బీ



వీసా ఫీజును పెంచుతూ ట్రంప్ ఒక అధికారిక ప్రకటన జారీ చేశారు. సెప్టెంబర్ 21 తర్వాత దాఖలైన %ఎ-1దీ% పిటిషన్లకు ఈ విధానాన్ని హెూంల్యాండ్ సెక్యూరిటీ వర్తింపజేసింది. ఏ దరఖాస్తులకు ఫీజు వర్తించాలి, ఏవాటికి మినహాయింపులు ఇవ్వాలన్న నిర• యాన్ని హెూంల్యాండ్ సెక్యూరిటీ కార్యదర్శి విచక్షణకు వదిలింది. అయితే, హెచ్-1బీ వీసాపై విధించిన లక్ష డాలర్ల రుసుము వార్షిక ఫీజు కాదని, దరఖాస్తు చేసుకొనే సమయంలో కట్టాల్సిన వన్‌టైమ్ ఫీజు అని వైట్‌హౌస్ స్పష్టతనిచ్చింది. అలాగే అమెరికాలో చదువుకొని, ఉద్యోగాల కోసం హెచ్-1బీ వీసాకు దరఖాస్తు చేసుకొనే విదేశీ విద్యార్థులు లక్ష డాలర్లు చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపింది. ఈ విధానం అడ్మినిస్ట్రేటివ్ ప్రొసీజర్ యాక్ట్ (%ూూూ%), అమెరికా రాజ్యాంగాన్ని ఉల్లంఘించిందని రాష్ట్రాలు వాదిస్తున్నాయి. నిబంధనల రూపకల్పనకు అవసరమైన ప్రక్రియను పాటించకుండా, కాంగ్రెస్ ఇచ్చిన అధికారాలను మించి ఈ ఫీజును విధించారని వారు పేర్కొంటున్నాయి. ఈ దావాను కాలిఫోర్నియా అటార్నీ జనరల్ రాబ్ బొంటా, మసాచుసెట్స్ అటార్నీ జనరల్ ఆండ్రియా జాయ్ క్యాంప్‌బెల్ దాఖలు చేశారు. వారితో పాటు అరిజోనా, కొలరాడో, కనెక్టికట్, డెలావేర్, హవాయి, ఇల్లినాయిస్, మేరీల్యాండ్, మిచిగన్, మిన్నెసోటా, నెవాడా, నార్త్ కరోలినా, న్యూజెర్సీ, న్యూయార్క్, ఒరెగాన్, రోడ్ ఐలాండ్, వెర్మాంట్, వాషింగ్టన్, విస్కాన్సిన్ రాష్ట్రాల అటార్నీ జనరల్స్ కూడా చేరారు.

# ప్రశాంతంగా నవోదయ పరీక్ష

నిర్మల్, డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి) : నిర్మల్ జిల్లాలో శనివారం జరిగిన నవోదయ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న తెలియజేశారు. ఉదయం 11:30 నుండి పగలు 1:30 వరకు జరిగిన ఈ పరీక్షకు జిల్లాలో 1552 మంది విద్యార్థులకు గాను 1278 మంది విద్యార్థులు హాజరుకాగా 274 మంది విద్యార్థులు గైరాజరయ్యారని , హాజరు శాతం 82.3 శాతంగా కలదని వెల్లడించారు. నిర్మల్ పట్టణంలో సెయింట్ థామస్ ,వాసవి, విజయ హై స్కూల్ పాఠశాలల్లో, బైంసా పట్టణంలో ఆల్ ఫోర్స్, వేదం, వాసవి పాఠశాలల్లో ఈ పరీక్ష జరిగినట్లు పేర్కొన్నారు. పరీక్ష పకడ్బందీగా, కట్టుదిట్టంగా నిర్వహించినట్లు తెలియజేశారు. పరీక్ష నిర్వహణను కాగజ్ నగర్ నవోదయ విద్యాలయానికి చెందిన అధ్యాపకులు సెంటర్ లేవల్ అబ్జర్వర్ లు గా వ్యవహరించరని తెలిపారు .నిర్మల్ పట్టణంలోని సెయింట్ థామస్ పరీక్ష కేంద్రాన్ని సందర్శించి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించినట్లు వెల్లడించారు. జిల్లాలోని నవోదయ పరీక్ష కేంద్రాలను జిల్లా ప్రభుత్వ పరీక్షల సహాయక కమిషనర్ ముడారపు పరమేశ్వర్ సందర్శించినట్లు తెలిపారు.

# రెండవ విడత పంచాయతీ ఎన్నికల కొరకు భారీ బందోబస్త్

- 800 పోలీస్ అధికారులు, సిబ్బందితో గస్తీ • ప్రతి గ్రామంలో పకడ్బందీ భద్రతా చర్యలు
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాల మోహరింపు
- శాంతియుత ఎన్నికల నిర్వహణే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం • అధికారులు, సిబ్బందికి దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ




నిర్మల్, డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి) : నిర్మల్ జిల్లా కేంద్రంలో రేపు జిల్లాలో జరుగనున్న రెండవ విడత పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని రకాల భద్రతా చర్యలను పకడ్బందీగా చేపట్టామని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలిపారు. పంచాయతీ ఎలక్షన్ బందోబస్తు సందర్భంగా జిల్లా ఎస్పీ, సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ పోలీసు అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక దిశానిర్దేశాలు జారీ చేశారు. ప్రతి గ్రామంలో శాంతిభద్రతలు క్షుణ్ణంగా పర్యవేక్షించేలా బలగాల నియోజకవర్గాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఎన్నికల కేంద్రాల వద్ద క్రిటికల్, సాధారణ, అత్యంత సున్నిత ప్రాంతాలుగా గుర్తించి, అదనపు బలగాలను మోహరించినట్లు వివరించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు తావు ఇవ్వకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టంచేశారు. ప్రజలు, అభ్యర్థులు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని అన్ని పోలీసు అధికారులకు, బందోబస్తు సిబ్బందికి తమ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, ప్రజాస్వామ్య పండుగ అయిన ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించే దిశగా కట్టుదిట్టంగా పని చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డాజి.జానకి షర్మిలతో పాటు అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీ పోల్స్‌కి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

- రెండవ విడత పంచాయతీ ఎన్నికలకు నిర్మల్ పోలీస్ సర్వం సిద్ధం
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు
- శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలి
- పోలీస్ అధికారులకు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ




నిర్మల్, డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి) : నిర్మల్ జిల్లా కేంద్రంలో రేపు జరగనున్న రెండవ విడత పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు చేపట్టిన భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ముధోల్‌లో భైంసా సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో బందోబస్తు ఏర్పాట్లు, రూట్ మొబైల్స్ విధులు, ముఖ్యంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన ప్రత్యేక జాగ్రత్తలపై విస్తృతంగా చర్చించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా, పోలింగ్ ప్రక్రియ పూర్తిగా శాంతియుతంగా ముగియాలనే లక్ష్యంతో ప్రతి అధికారి అప్రమత్తంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ సూచించారు.పోలీస్ అధికారులు, సిబ్బంది నిరంతరం ఫీల్డ్‌లో ఉండి పరిస్థితిని పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తో పాటు భైంసా ఏఎస్పీ రాజేష్ మీన , సబ్ డివిజన్‌కు చెందిన ఏఎస్పీ, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐ లు ఉన్నారు.

# శాంతియుత ఎన్నికల నిర్వహణే తమ లక్ష్యం

## రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా



మంచిర్యాల, 13, డిసెంబర్, (ప్రజాజ్యోతి) : రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో రెండో విడుత గ్రామపంచాయతీ ఎన్నికలు ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు నిర్వహించడం జరిగిందని ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా శనివారం హెచ్చరించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి మంచిర్యాల జోన్ పరిధిలోని బెల్లంపల్లి, కన్నెపల్లి, భీమిని, తాండూర్, నేన్నెల, కాసిపేట్, వేమనపల్లి 7 మండలాలలో 114. గ్రామపంచాయతీలు, 112 పోలింగ్ కేంద్రాలలో, 724 పోలింగ్ లొకేషన్స్ అని, పెద్దపల్లి జోన్ పరిధిలో రెండోవ విడుత పాలకుర్తి, అంతర్గం, జూలపల్లి, ధర్మారం 4 మండలాలలో 73 గ్రామపం చాయతీలు, 97 పోలింగ్ కేంద్రాలలో, 684 పోలింగ్ లొకేషన్స్ అని తెలిపారు. మొత్తం రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధి లో 1680, మొత్తం పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు-1161, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు 519 కలవన్నారు. రెండో విడుత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు....డీసీపీ - 02, ఏసీపీ - 07, సీఐలు - 30, ఎస్ఐలు-95, ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుళ్లు- 270, కానిస్టేబుళ్లు - 520, హోం గార్డులు - 240, ఆర్మడ్ సిబ్బంది -190, గస్త్రుఊ టీమ్స్ - 32, రూట్ మొబైల్ పార్టీలు - 62, మిగతా సిబ్బంది, సుమారు 200, మొత్తంగా సుమారు 1700 మంది పోలీస్, భద్రతా సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కమిషనరేట్ పరిధిలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేశామని, ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని, అనుమానిత వ్యక్తులను బైండోవర్ చేశామని, చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి భద్రత కట్టుదిట్టం చేశామని, ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడితే, స్థానిక పోలీస్, డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజలు ప్రశాంత వాతావర ణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని సీపీ తెలిపారు. పోలీస్ సిబ్బందితో రూట్ మొబైల్స్, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేసి ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కమీషనరేట్‌లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుటకు క్రిటికల్ పోలింగ్ గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించి ఎన్నికలపై ప్రజల్లో భరోసా కల్పించడం జరిగిందని సీపీ అన్నారు.

# పెగడపల్లి సర్పంచ్ ఎన్నికల్లో ఉత్కంఠ

## - పోటాపోటీగా అభ్యర్థుల ప్రచారం - అందరి చూపు పెగడపల్లి వైపు




జైపూర్, డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి) : జైపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో సర్పంచ్ ఎన్నికలు ఉత్కంఠభరితంగా మారాయి, గ్రామంలో ఇద్దరు అభ్యర్థుల మధ్య నడుస్తున్న పోటాపోటీ రాజకీయ వాతావరణాన్ని మరింత రసవత్తరంగా చేసింది,ఎవరు గెలుపొందుతారన్న దానిపై గ్రామ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రామగిరి నరేష్ నామినేషన్ దాఖలు చేయగా,ఆయనకు ఎదురుగా రామగిరి రామన్న ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలోకి దిగారు.ఇద్దరూ ఒకే గ్రామానికి చెందినవారే కావడంతో పోటీ మరింత తీవ్రంగా మారింది.కాంగ్రెస్ అభ్యర్థి రామగిరి నరేష్ పార్టీ బలాన్ని ఆధారంగా చేసుకొని గ్రామాభివృద్ధి,సంక్షేమ పథకాల అమలు, యువతకు అవకాశాలు కల్పిస్తామని హామీలు ఇస్తూ ప్రచారాన్ని ఉద్ధృతంగా కొనసాగిస్తున్నారు, ఇంటింటా తిరుగుతూ ప్రజల మద్దతు తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు.మరోవైపు ఇండిపెండెంట్ అభ్యర్థి రామగిరి రామన్న గ్రామ సమస్యలపై లోతైన అవగాహనతో,పార్టీ ప్రభావానికి అతీతంగా స్వతంత్రంగా పనిచేస్తానని ప్రజలకు భరోసా ఇస్తున్నారు,గత అనుభవాన్ని ముందుకు తెచ్చి స్థానిక సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని ప్రచారం చేస్తున్నారు.గ్రామంలో కొందరు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా నిలుస్తుండగా,మరికొందరు వ్యక్తిగత నమ్మకంతో ఇండిపెండెంట్ అభ్యర్థికి మద్దతు తెలుపుతున్నారు,ఈ నేపథ్యంలో పెగడపల్లి గ్రామం మొత్తం ఎన్నికల వాతావరణంతో కదలాడుతోంది.ఎన్నికల రోజున ప్రజల తీర్పు ఎవరి వైపు మొగ్గుతుందో, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధిస్తారా లేక ఇండిపెండెంట్ అభ్యర్థి ఫలితం సాధిస్తారా అన్నది ఉత్కంఠగా మారింది. పెగడపల్లి సర్పంచ్ పీఠం ఎవరి సొంతమవుతుందో అన్నది త్వరలోనే తేలనుంది.

# ఎస్సీ విభాగం ఏఐసీసీ అడ్వైజరీ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ

## దళితుల న్యాయం, విద్య హక్కే కాంగ్రెస్ లక్ష్యం



మంచిర్యాల, 13, డిసెంబర్, (ప్రజాజ్యోతి) : ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసిసి) ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో శనివారం న్యూఢిల్లీలో నిర్వహించిన అడ్వైజరీ కౌన్సిల్ సమావేశం ఘనంగా జరిగింది. ఈ కీలక సమావేశానికి లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్, రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య తదితర జాతీయ స్థాయి కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ పాల్గొన్నారు. "జై భీమ్ - జై సంవిధాన్ - జై కాంగ్రెస్" నినాదంతో జరిగిన ఈ సమావేశంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరంపై విస్తృతంగా చర్చ జరిగింది. దళితులు, వెనుకబడిన వర్గాల హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని నేతలు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీ కృష్ణ మాట్లాడుతూ, గత ఆరు నెలలుగా దేశవ్యాప్తంగా ఎస్సీ విభాగం సమావేశాలను రాహుల్ గాంధీ, రాజేంద్ర పాల్ గౌతం అత్యంత చురుకుగా నిర్వహిస్తూ దళిత సమాజాన్ని ఒక తాటిపైకి తీసుకువస్తున్నారన్నారు. దళితుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ఎస్సీ నేషనల్ కమిటీ లో తనను సభ్యుడిగా చేర్చినందుకు రాహుల్ గాంధీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, దళిత సమాజానికి న్యాయం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని, రాజ్యాంగం మరియు డాక్టర్ అంబేద్కర్ ఆశయాలే పార్టీకి మార్గదర్శకమని స్పష్టం చేశారని వంశీ కృష్ణ తెలిపారు. అలాగే, బీజేపీ-ఆర్ఎస్ఎస్ అనుసరిస్తున్న మనుస్మృతి ఆధారిత భావజాలం దేశానికి హానికరమని రాహుల్ గాంధీ హెచ్చరించారని చెప్పారు.అదేవిధంగా, రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ఏ-విద్య హక్కు అంశంపై తాను ఇప్పటికే పార్లమెంట్‌లో మాట్లాడిన విషయం ను ఎంపీ వంశీ కృష్ణ గుర్తు చేశారు. దళితులు, బలహీన వర్గాలకు నిజమైన సాధికారత విద్య ద్వారానే సాధ్యమని, విద్య హక్కును బలోపేతం చేయకుండా సామాజిక న్యాయం సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు.అంబేద్కర్ ఆలోచనలను ఆధారంగా చేసుకుని దేశవ్యాప్తంగా దళితులను ఐక్యపరుస్తూ ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చిన రాహుల్ గాంధీ మార్గదర్శకత్వంలో, ప్రజాప్రతినిధిగా దళితుల సమస్యలపై దేశమంతటా తన వంతు బాధ్యతను పూర్తిగా నిర్వర్తిస్తానని ఎంపీ గడ్డం వంశీ కృష్ణ తెలిపారు.

# కమీషనరేట్‌లో రెండో విడుత ఎన్నికలు జరిగే మండలాలలో 163 -బిఎన్ఎస్ఎస్ అమలు

## - రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా



మంచిర్యాల, 13, డిసెంబర్, (ప్రజాజ్యోతి) : రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో తేది 14న అనగా నేడు గ్రామ పంచాయతీ ఎన్నికలు ఫేజ్-%॥% సందర్భంగా ఎన్నికల సమయంలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కోసం సెక్షన్ 163- బిఎన్ఎస్ఎస్ ఉత్తర్వులు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా జారీ చేశారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి మంచిర్యాల జోన్ పరిధిలో బెల్లంపల్లి , కన్నెపల్లి, భీమిని, తాండూర్, నేన్నెల, కాసిపేట్, వేమనపల్లి మండలాలలో, పెద్దపల్లి జోన్ రెండోవ విడత పాలకుర్తి, అంతర్గం, జూలపల్లి, ధర్మారం మండలాలలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి పైన తెలియజేసిన ప్రాంతాలలో సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలులో ఉంటుందని సిపి తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో 5 మంది లేదా అంతకంటే ఎక్కువ మంది ప్రజలు గుమిగూడకూడదని, సంబంధిత అధికారుల నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే చట్టబద్ధమైన సమావేశాన్ని నిర్వహించాలి. ఈ ఉత్తర్వులు 12 ఉదయం 5 గంటల నుండి 14 నాడు ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పూర్తయి ఫలితాలు వెల్లడి వరకు అమలులో ఉంటుందని, ఆదేశాలను ఉల్లంఘించే ఏ వ్యక్తి అయినా చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడును అని సిపి తెలిపారు .


# సిరుల సింగరేణిలో కంప్యూటర్ల కొరతతో కార్యాలయ వ్యవహారాలకు తీవ్ర ఆటంకాలు

## ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు




మంచిర్యాల, 13, డిసెంబర్, (ప్రజాజ్యోతి) : సిరుల సింగరేణిలో కంప్యూటర్ల కొరతతో కార్యాలయ వ్యవహారాలకు తీవ్ర ఆటంకాలు కలుగుతున్నాయని ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు అన్నారు . సెక్రటరీ జనరల్, ఐఎన్టీయూసీ, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి. జనక్ ప్రసాద్, ఆదేశాల మేరకు, శ్రీరాంపూర్ ఏరియాలోని జీఎం కార్యాలయం, అన్ని మైన్స్, డిపార్ట్మెంట్లలో శనివారం పర్యటించారు . ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, కార్యాలయ వ్యవహారాలకు తీవ్ర ఆటంకాలు కలుగుతున్నాయని నాయకులు, ఆఫీస్ స్టాఫ్ / క్లరికల్ ఉద్యోగులు ఉపయోగిస్తున్న కంప్యూటర్లు కాలం చెల్లిపోవడంతో రోజువారీ కార్యాలయ పనులు అస్తవ్యస్తంగా మారుతున్నాయని ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు తెలిపారు. నాలుగు సంవత్సరాల కాంట్రాక్ట్ గడువు పూర్తయిన కంప్యూటర్లనే కొనసాగించడం వల్ల తరచూ రిపేర్లు, నెట్‌వర్క్ సమస్యలు, ప్రింటర్ ఫెయిల్యూర్లు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. మానిటర్లు, కీబోర్డు, మౌస్‌లు, కేబుల్స్ వంటి పరికరాలు పూర్తిగా ఔట్‌డేటెడ్ అయి మోరాయిస్తున్నప్పటికీ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తీవ్రంగా విమర్శించారు. ఏరియాలో ఐ టి విభాగం అధికారులు, సిబ్బంది ఉన్నప్పటికీ వారు కాంట్రాక్టర్లకు సహకరిస్తూ వారి లాబాలకు దోహద పడుతున్నారన్నారని విమర్శించారు. కార్మికులకు సంబంధించిన రోజువారీ వివరాల నమోదు, ప్రొడక్షన్ సమాచారం, జీతభత్యాల ఎంట్రీలు, సంస్థ పరిపాలనా వ్యవహారాల్లో అనేక ఆటంకాలు ఎదురవుతున్నాయని, ఈ కారణంగా పనులు ఆలస్యమవుతు న్నప్పటికీ, దానికి బాధ్యులైన యాజమాన్యం ఆఫీస్ సిబ్బందిపైనే ఒత్తిడి తెచ్చి చర్యలకు పూనుకోవడం అన్యాయ మన్నారు. లక్షల రూపాయల వేతనాలు చెల్లించే సింగరేణి సంస్థ, ఒక్కొక్కటి సుమారు 50 వేల విలువైన కంప్యూటర్లను సమకూర్చడంలో విఫలమవడం విచారకర మన్నారు. అదేవిధంగా అవసరమైన స్పేర్ పార్ట్స్ సమయానికి అందించకపోవడం వల్ల కోట్ల రూపాయల విలువైన మిషనరీ, సంస్థ ఆస్తులకు నష్టం వాటిల్లుతోందన్నారు. సంబంధిత విభాగాలపై తగిన విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అందువల్ల శ్రీరాంపూర్ ఏరియాలోని జీఎం కార్యాలయంతో పాటు అన్ని మైన్స్, డిపార్ట్మెంట్లలో వెంటనే కొత్త కంప్యూటర్లను ఏర్పాటు చేసి, సంస్థకు, కార్మికులకు ఎలాంటి ఆటంకం లేకుండా కార్యాలయ వ్యవహారాలు సజావుగా సాగేలా యాజమాన్యం తక్షణ చర్యలు తీసుకోవాలని ఐఎన్టీయూసీ తరపున డిమాండ్ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు సిహెచ్. భీమ్రావు, కలవేని శ్యామ్, గరిగ స్వామి, తిరుపతి రాజు, భీమ్ రవి, పేరం రమేష్, ఏనుగు రవీందర్ రెడ్డి, జీవన్ జోయల్, ఐరెడ్డి తిరుపతి రెడ్డి, చాట్ల అశోక్, లేగల శ్రీనివాస్, ఆర్. గోపాల్, పెన్నింటి మల్లారెడ్డి, కారుకూరి మనోజ్‌లు పాల్గొన్నారు.

# బిజెపి బలపరిచి ఎంపికైన సర్పంచ్‌లను సన్మానించిన రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు



మంచిర్యాల, 13, డిసెంబర్, (ప్రజాజ్యోతి) : బిజెపి బలపరిచి ఎంపికైన మంచిర్యాల జిల్లా సర్పంచ్‌లను బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు శాలువాలతో శనివారం సన్మానించారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ఆధ్వర్యంలో శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావును ఇటీవల నూతనంగా ఎన్నికైన దొన బండ సర్పంచ్ బేతు రమాదేవి రవి, వెల్గనూర్ సర్పంచ్ మోరుపుటాల మానస తులసి, నాగ సముద్రం సర్పంచ్ నందుర్క సుగుణ, నంబాల సర్పంచ్ గోపే రాజమల్లు, లక్ష్మీపూర్ సర్పంచ్ సురమల్ల సౌజన్య లాగే నంబాల ఉప సర్పంచ్ బుద్దే వెంకటేష్‌లు కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు వారిని అభినందించి శుభా కాంక్షలు తెలిపి శాలువాలతో సన్మానించారు . ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులూ కూడా పాల్గొన్నారు.



# వ్యాక్సిన్ కొరకు 14 సంవత్సరాలు నిండిన ఆడపిల్లల వివరాలను నమోదు చేసుకోవాలి





## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత

మంచిర్యాల, 13, డిసెంబర్, (ప్రజాజ్యోతి) : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత శనివారం జిల్లాలో జరుగుతున్న వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని మాట్లాడుతూ, ముఖ్యంగా ఆయుష్మాన్ ఆరోగ్య ఉపకేంద్రములలో ఆరోగ్య కార్యకర్తలు గ్రామాలలో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టినప్పుడు ఈరోజు వేసుకుని ఆ వ్యాక్సి నేషన్‌డే రోజు వేసుకుని పిల్లల వివరాలను దగ్గర ఉంచుకోవాలన్నారు. అదేవిధంగా అన్ని రకాల వ్యాక్సినేషన్లు వ్యాక్సిన్‌లను తీసుకుని వెళ్లాలని, హెచ్పీవీ వ్యాక్సిన్ కొరకు 14 సంవత్సరాలు నిండిన ఆడపిల్లల వివరములను నమోదు చేసుకోవాలని, కార్యక్రమం మొదలైన తర్వాత అందరికీ ఇప్పించాలని అదేవిధంగా జాతీయ కార్యక్రమాల్లో భాగంగా 100 శాతం గర్భవతుల నమోదు టీకాలు ఇప్పించడం, అసంక్రమణ వ్యాధులు, డయాబెటిస్ బిపి క్యాన్సర్లను గుర్తించడం, 30 సంవత్సరములు పైబడిన వారందరికీ పరీక్షలు చేయించాలని ఆదేశించారు. ముఖ్యంగా "ఆరోగ్యమే మహాభాగ్యము" కావున వ్యాధులను తొందరగా గుర్తించడం, గుర్తించిన వారికి మందులు అందజేయడం, అవగాహన కలిగించడం చేయాలని గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా వైద్య శిబిరములను పోలింగ్ స్టేషన్లలో, డిస్ట్రిబ్యూషన్ పాయింట్లలో ఏర్పాటు చేయాలని దాని కోసం ఫస్ట్ ఎయిడ్ కిట్లను తయారు చేసుకోవాలన్నారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ సాయంత్రం వరకు పోలింగ్ స్టేషన్లో అందుబాటులో ఉండాలని, యూనిఫామ్‌తో ఉండాలని అదే విధంగా ఎలాంటి మొబైల్ ఫోన్ తీసుకెళ్లరాదని, రేపు జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలలో పాల్గొంటున్న వైద్య సిబ్బంది కిట్లులను వైద్య సిబ్బందిని వైద్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తీసుకెళ్లాలని, ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, సిహెచ్ఓ సత్తయ్యలు సందర్శించి తగు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమములో బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీ అధికారి, సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# శాంతియుత ఎన్నికలే ధ్యేయం: జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు

## కట్టుదిట్టమైన భద్రతతో గద్వాల్ పోలీస్ సర్వం సిద్ధం





**గద్వాల డిసెంబర్ 13(ప్రజా జ్యోతి ప్రతినిధి):** 14న జరగనున్న రెండో విడత స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మల్దకల్,అయిజ మండలాల్లో అధికారులకు మరియు సిబ్బందికి ఎన్నికల విధులపై సమగ్ర సమావేశని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు నిర్వహించబడమైనది. ఈ సందరరేగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,మొదటి దశ గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా,విజయవంతంగా నిర్వహించడంలో పాల్గొన్న పోలీస్ సిబ్బంది,అధికారులు అందరి కృషిని జిల్లా ఎస్పీ హృదయపూర్వకంగా అభినందించారు.ఎన్నికల ప్రక్రియలో కట్టుదిట్టమైన బందోబస్త్,నిబంధనల అమలు, సమన్వయంతో విధులు నిర్వర్తించినందుకు సిబ్బందిని మెచ్చుకొని,ఇదే అంకితభావం తదుపరి దశ ఎన్నికలలో కూడా కొనసాగించాలని సూచించారు.పోలింగ్ బూతుల్లో భద్రత,రూట్ మొబైల్ టీంలు,రూట్ ఇన్చార్జులు,క్యూ.ఆర్.టీ స్ట్రైకింగ్ ఫోర్స్ మరియు స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ అన్ని రకాల ప్రత్యేక బృందాలు చేపట్టాల్సిన పనులు, నివారించాల్సిన అంశాలను స్పష్టంగా వివరించారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలను కఠినంగా పర్యవేక్షించి వెంటనే చర్యలు తీసుకోవాలి.అభ్యర్థులు, ఏజెంట్లు,రాజకీయ కార్యకర్తల ఒత్తిడి లేదా ప్రలోభాలకు లోనుకాకుండా పూర్తి నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలి.పోలింగ్ స్టేషన్ల వద్ద అనుమానాస్పద వ్యక్తులు,వాహనాలు,మద్యం/డబ్బు/ఉచితాలు పంపిణీ వంటి అక్రమాలపై నిఘా,ప్రతి ఓటరు స్వేఛగా,ఎలాంటి భయం లేకుండా ఓటు వేయగల వాతావరణాన్ని కల్పించాలి. చిన్న గొడవలనైనా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించి,శాంతి భద్రతలకు భంగం కలగకుండా చూడాలి.అత్యవసర సమాచారం అందిన వెంటనే పై అధికారులను అప్రమత్తం చేస్తూ,సమన్వయాన్ని పటిష్టంగా కొనసాగించాలి.సోషల్ మీడియాలో వ్యాపించే పుకార్లు,తప్పుడు సమాచారాన్ని పర్యవేక్షించి అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి."ఎన్నికల సమయంలో ఎటువంటి అక్రమాలు చోటుచేసుకోకుండా, ప్రతి పోలీస్ అధికారి సమన్వయంతో పనిచేసి ప్రజలు ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది.ప్రజల భద్రతే మా ప్రధాన ధ్యేయం.శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రయత్నాలను కఠినంగా అణచివేస్తాం.ప్రతి పోలీసు అధికారి,సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాలి" అని సూచించారు.రెండో విడత స్థానిక సంస్థలు ఎన్నికలు మొత్తం 74 గ్రామ పంచాయతీలలో 17 ఏకగ్రీవం కావడంతో మిగిలిన 57 స్థానాలలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగుతున్నానవి.వాటిలో 40 సమస్యాత్మక,48 సాధారణ,88 పోలింగ్ లొకేషన్ లలో 568 పోలింగ్ స్టేషన్లను ఉండగా దీనికి మొత్తంగా 380 మంది పోలీస్ ఫోర్స్ కు గాను 20 రూట్ మొబైల్ పార్టీలు, 4 స్ట్రైకింగ్ ఫోర్స్,2 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ లు,క్యూ ఆర్.టి.లు 4,రూట్ ఇంచార్జ్ లు13 మందిని మిగిలిన సిబ్బందిని పోలింగ్ కేంద్రంలలో నియమించడం జరిగింది . ఈ కార్యక్రమంలో డి.ఎస్పీ.వై మొగిలయ్య,గద్వాల్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు టంగుటూరి శ్రీను, ఇన్స్పెక్టర్లు మరియు ఎస్సైలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పాలనలో గ్రామ పంచాయతీలు నిర్వీర్యం

- సర్పంచుల ఆత్మహత్యలకు బాధ్యత వహించాలి
- నేడు బి ఆర్ ఎస్ నాయకులు నీతులు వల్లించడం సిగ్గు చేటు
- నూతన సర్పంచ్ లు గ్రామాలను సర్వతోముఖాదివృద్ధి సాధించాలి
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి):**
పదేళ్ల బి ఆర్ ఎస్ పాలనలో గ్రామ పంచాయతీలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయని, ప్రభుత్వ నిర్లక్ష్యం మరియు అప్పుల భారం కారణంగా ఎంతోమంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్న బాధాకర ఘటనలు చోటుచేసుకున్నాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. శనివారం వనపర్తి పట్టణంలోని తన నివాస కార్యాలయంలో నిర్వహించిన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి పేరుతో అధినాయకులు గ్రామస్థాయిలో నిధులను దోచుకుని సర్పంచులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు. ప్రభుత్వ పరమైన ఇబ్బందులను తట్టుకోలేక అప్పులు చేసి, వాటిని తీర్చలేక





పలువురు సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచుల ఆత్మహత్యలకు పరోక్షంగా కారణమైన నాయకులు నేడు గ్రామాల అభివృద్ధి గురించి నీతులు చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. పదేళ్లు అభివృద్ధి చేశామని చెప్పుకునే వారు ఎమ్మెల్యే ఎన్నికల్లో ఎందుకు ఓడిపోయారో ప్రజలు గమనించారని ప్రశ్నించారు. బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్రంలో అంపశయ్యపై ఉందని, మునిగిపోయే పడవలో ప్రజలు ప్రయాణం చేయరని అన్నారు. అవినీతి మహావృక్షంగా మారిన బి ఆర్ ఎస్ పార్టీని కాంగ్రెస్ ప్రభుత్వం కూకటివేళ్లతో పెకిలిస్తుందని, తాజా సర్పంచ్ ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శనమని తెలిపారు. కాంగ్రెస్ మద్దతుతో గెలుపొందిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు అందరూ గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ సందరరేగా పెద్దమందడి, గోపాల్పేట, రేవల్లి, ఖిల్లా ఘణపురం, ఏదుల మండలాలకు చెందిన పలువురు సర్పంచులను శాలువాలతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ రెండో విడత పోలింగ్‌కు సర్వం సిద్ధం

**మహబూబ్ నగర్ డిసెంబర్ 13 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
గ్రామపంచాయతీ రెండో విడత ఎన్నికల పోలింగ్‌ను సజావుగా నిర్వహించేందుకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. శనివారం దేవరకద్ర మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు,




చిన్నచింతకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కౌకుంట్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 14న జరగనున్న రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ కోసం పంపిణీ చేస్తున్న పోలింగ్ సామగ్రిని ఆమె పరిశీలించారు. అలాగే సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజన ఏర్పాట్లను కూడా పరిశీలించారు. ఈ సందరరేగా పీఓలు, ఓపీఓలు అందరూ విధులకు హాజరయ్యారా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. హాజరుకాని సిబ్బంది వివరాలు వెంటనే అందజేయాలని, తదుపరి ఎన్నికల విధులకు గైర్హాజరైతే ఎన్నికల సంఘం నిబంధనల మేరకు సస్పెన్షన్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ మెటీరియల్ మొత్తం అందిందా, సక్రమంగా ఉందా అని పీఓలు, ఓపీఓలను అడిగి తెలుసుకుని, ఏవైనా లోటుపాట్లు ఉంటే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చిన్నచింతకుంట, కౌకుంట్ల, దేవరకద్ర, హన్వాడ, మిడ్జిల్, కోయిల్‌కొండ మండలాల్లో రెండో విడత గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఈ నెల 14న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని చెప్పారు. పోలింగ్ సిబ్బంది శనివారం సాయంత్రం వరకు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని, ఓటింగ్ కంపార్ట్‌మెంట్ వంటి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. లెక్కింపు పూర్తైన తర్వాత సాధారణ పరిశీలకుల అనుమతితోనే గెలుపొందిన అభ్యర్థులను ప్రకటించాలని స్పష్టం చేశారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. పోలింగ్ సామగ్రి తరలింపును జోనల్ అధికారులు, రూట్ అధికారులు పర్యవేక్షించడంతో పాటు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



**ఎన్నికల వివరాలు:**

దేవరకద్ర, చిన్నచింతకుంట, కౌకుంట్ల, కోయిల్‌కొండ, మిడ్జిల్, హన్వాడ %--% మొత్తం 6 మండలాల్లో 151 గ్రామపంచాయతీలు, 1334 వార్డులకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. వీటిలో 9 సర్పంచ్‌లు, 267 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన 142 సర్పంచ్‌లు, 1065 వార్డులకు పోలింగ్ జరగనుంది. రిటర్నింగ్ అధికారులు 164 మంది (రిజర్వ్‌తో కలిపి), 3503 మంది పీఓలు, ఓపీఓలు (రిజర్వ్‌తో కలిపి) నియమించారు. 45 జోన్లకు 45 మంది జోనల్ అధికారులు, 48 రూట్లకు 67 మంది రూట్ అధికారులు (రిజర్వ్‌తో కలిపి) కేటాయించారు. పోలింగ్ సిబ్బంది, సామగ్రి తరలింపుకు 148 బస్సులు (రిజర్వ్‌తో కలిపి) ఏర్పాటు చేయగా, ప్రతి మండలానికి జిల్లా స్థాయి అధికారిని పర్యవేక్షణకు నియమించారు.

# గ్రామాలు అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి

## మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి

### ముడుమాల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థికి మద్దతుగా మాజీ ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి):**



నారాయణపేట జిల్లా క్రిష• మండలం ముడుమాల్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కే.బాలరాజ్ ఇంటింటి ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన ముడుమాల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి కే.బాలరాజ్ కు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి ఇంటింటి ప్రచారంలో పాల్గొని బాలరాజుకు కేటాయించిన ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. పదేళ్ల పాలనలో గ్రామాలు ఎలా అభివృద్ధి చెందాయో మీ అందరికీ తెలిసిందే కాబట్టి 17న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో ఉంగరం గుర్తుపై ఓటు వేసి బాలరాజును భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో తాను సర్పంచ్ ఉన్నప్పుడు ఎన్నో నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేశానని తనకంటూ ఇల్లు ఆస్తులు అక్కర్లేదని గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళుతున్నానని,ఇప్పటికీ తనకు ఇల్లు కాని ఒక ఎకరా పొలం కూడా లేదని కావున మూడుమాల్ గ్రామ ప్రజలు ఆలోచన చేసి మీ



అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుపై వేసి భారీ మెజార్టీ ప్రజనిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి కే.బాలరాజ్ ప్రజలకు హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో సర్పంచ్ అభ్యర్థి బాలరాజుతో పాటు వార్డ్ మెంబర్లు బస్వరాజ్,చెన్నయ్య గౌడ్,బోయ వన్నప్ప,వెంకటేష్, లక్ష్మి,బిఆర్ఎస్ నాయకులు అశోక్ గౌడ్, కే అంజప్ప, చిన్న అశోక్, కురువ హనుమంతు తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెండో విడత ఎన్నికల పోలింగ్‌కు సన్నద్ధం

- పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్
- డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో పోలింగ్ సామాగ్రి తనిఖీ
- ఎన్నికల విధులకు గైర్హాజరైన సిబ్బందిపై చర్యలు తీసుకుంటాం
- జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ : డిసెంబర్ 13(ప్రజా జ్యోతి):**
ఎన్నికల విధులకు హాజరు కాకుండా ఎవరైనా సిబ్బంది అనధికారికంగా గైర్హాజరైనట్లయితే వెంటనే వారి పేర్లను సస్పెన్షన్కు సిఫారసు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతి అధికారి జాగ్రత్తగ వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లా రెండో విడత ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ బాదావత్ సంతోష్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఎన్నికల పోలింగ్ సామాగ్రి పంపిణీ కోసం ఏర్పాటు చేసిన పంపిణి కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్ల తీరుతెన్నులను సమీక్షించారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని తిమ్మాజీపేట మండల కేంద్రంలో గుడ్ షెఫర్డ్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన పంపిణి కేంద్రంలో పోలింగ్ సిబ్బందికి అందించాల్సిన ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రక్రియను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించి ప్రతి పోలింగ్ కేంద్రానికి అవసరమైన సామాగ్రిని విడిగా గుర్తించి సిద్ధంగా ఉంచాలని,పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల్లో బందోబస్తుకు నియమించిన పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా



ఉంచిన వాహనాలను కలెక్టర్ తనిఖీ చేసిన కలెక్టర్ సకాలంలో నిర్దేశిత పోలింగ్కేంద్రాలకు చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని మైక్రో అబ్జర్వర్లను కోరారు. బ్యాలెట్ పత్రాలను అత్యంత జాగ్రత్తగా తనిఖీ చేసి ప్యాకింగ్ చేయాలని,డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న తర్వాత ఓటింగ్ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను మరోసారి నిర్ధారించుకొని సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని,విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పోలింగ్ అధికారులు (పీ.ఓ), సహాయ పోలింగ్ అధికారులు (ఓ.పీ.ఓ)లతో కూడిన అన్ని బృందాలు హాజరయ్యాయా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు ముఖ్యంగా బ్యాలెట్ పేపర్లు వంటి కీలక పోలింగ్ సామాగ్రి తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసు బందోబస్తు ఉండాలని,ఎలాంటి లోపాలు లేదా సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని,డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద



త్రాగునీరు, లైటింగ్, పార్కింగ్ సదుపాయాలు, రాకపోకల మార్గాల్లో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.అనంతరం తిమ్మాజీపేట మండల పరిధిలోని అవంచ గ్రామంలో రెండోవ విడుత ఆదివారం జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో భాగంగా తిమ్మాజీపేట మండలంలోని అవంచ గ్రామంలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను సందర్శించి పోలింగ్ కేంద్రం ఏర్పాట్లను కలెక్టర్ అధికారులతో అడిగి తెలుసుకున్నారు.గ్రామంలోని ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని,ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు.కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి డీఈఓ రమేష్ కుమార్,స్థానిక మండల అధికారులు ఉన్నారు.

# గ్రామపంచాయతీ రెండో విడత ఎన్నికలకు భారీ పోలీసు బందోబస్తు

## - 151 గ్రామాలు, 255 పోలింగ్ కేంద్రాలు, 1249 మంది సిబ్బందితో సమగ్ర ఏర్పాట్లు

**మహబూబ్ నగర్ డిసెంబర్ 13 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా నేడు జరగనున్న గ్రామపంచాయతీ రెండో విడత ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు యంత్రాంగం సమగ్ర సిద్ధతతో ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో దేవరకద్ర మండల కేంద్రంలో ఎన్నికల బందోబస్తు విధులకు హాజరైన పోలీసు అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ దరావత్ జానకి సమగ్ర బ్రీఫింగ్ నిర్వహించారు. ఎన్నికల విధుల్లో పాటించాల్సిన చేయవలసినవి–చేయకూడనివి, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, విధి నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ఓటర్లు ఎలాంటి భయభ్రాంతులు లేకుండా ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రతి పోలీసు అధికారి నిష్పక్షపాతంగా, బాధ్యతాయుతంగా చురుకుగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.
ఎన్నికల సమయంలో ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు తలెత్తితే తక్షణమే నియంత్రణ చర్యలు చేపట్టి ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని, మొత్తం ఎన్నికల ప్రక్రియ శాంతియుతంగా సాగేలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళికి అనుగుణంగా పాటించాల్సిన అన్ని అంశాలపై సిబ్బంది, అధికారులకు విస్తృత స్థాయిలో మార్గదర్శకాలు అందించినట్లు తెలిపారు.



**బందోబస్తు వివరాలు :**
గ్రామపంచాయతీ రెండో విడత ఎన్నికల కోసం మొత్తం 1249 మంది పోలీసు సిబ్బందిని నియమించారు.
ఎస్పీ - 1, అదనపు ఎస్పీలు - 2, డీఎస్పీలు - 7, ఇన్స్పెక్టర్లు - 29, సబ్ ఇన్స్పెక్టర్లు - 66, ఇతర సిబ్బంది - 1134 మంది విధుల్లో పాల్గొంటున్నారు.
ఈ సిబ్బంది హన్వాడ, కోయిలకొండ, దేవరకద్ర, సీసీ కుంట, కౌకుంట్ల, మిడ్జిల్ మండలాల్లో ఎన్నికల విధులు



నిర్వహించనున్నారు. మొత్తం 151 గ్రామాల్లో 255 పోలింగ్ కేంద్రాలు, 1334 పోలింగ్ స్టేషన్లు ఉండగా, 36 సమస్యాత్మక గ్రామాల్లో 42 లొకేషన్లలో 355 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి.
అదనంగా రూట్ మొబైల్స్ - 49, ఎఫ్ఎస్‌టీలు - 16, స్ట్రైకింగ్ ఫోర్సులు - 5, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సులు - 5 ను ఏర్పాటు చేశారు. ఈ విధంగా విస్తృత స్థాయిలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, గ్రామపంచాయతీ రెండో విడత ఎన్నికలు పూర్తిగా శాంతియుతంగా, పారదర్శకంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా నిర్వహించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ జానకి తెలిపారు.

# గ్రామ అభివృద్ధి లక్ష్యం

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.**
గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని ప్రజా సంఘాలు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి దయపు రేణుక అన్నారు శనివారం రోజు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజల నుంచి విస్తృత మద్దతు లభించిందని వారు అన్నారు గ్రామంలో పెండింగ్లో ఉన్న సమస్యలను పూర్తిగా పరిష్కరించేందుకు నిరంతరం పోరాడుతానని త్రాగునీరు డ్రైనేజీలు సిసి రోడ్లు వీధి దీపాలు పారిశుద్ధ్యం పేదలకు సంక్షేమ పథకాల వంటి అంశాలకు తొలి ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు అదేవిధంగా ప్రజాసంఘాలు తనపై నమ్మకంతో మద్దతుగా నిలవడం శక్తిని ఇస్తుందని ఎన్నికలలో గెలిచి గ్రామ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మహిళలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# పోలింగ్ పంపిణీ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్




**హసన్‌పర్తి, డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలింగ్ పంపిణీ కేంద్రాన్ని హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సిబ్బంది హాజరు పట్టికను ఆమె పరిశీలించారు. మండల పరిధిలో ఉన్న గ్రామపంచాయతీల సంఖ్య, వాటిలోని పోలింగ్ కేంద్రాలు, కేంద్రాల వారీగా కేటాయించిన పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులు హాజరయ్యారా లేదా అనే వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. పోలింగ్ సామగ్రి పంపిణీ నిర్వహణ, మార్గాల వారీగా వాహనాల ఏర్పాట్లు, ఎన్నికల సిబ్బందికి భోజన సదుపాయాలపై ఆమె సమీక్షించారు. బ్యాలెట్ పత్రాలు సక్రమంగా ఉన్నాయా లేదా పరిశీలించారా అని అడిగి తెలుసుకున్నారు. రిజర్వ్‌లో ఉన్న పోలింగ్ సిబ్బందితో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ రెండో విడతలో హనుమకొండ జిల్లాలో హసన్‌పర్తి, ధర్మసాగర్, ఐనవోలు, వేలేరు, పరకాల మండలాల్లో ఆదివారం పోలింగ్ జరుగుతుందని తెలిపారు. ఈ ఐదు మండలాల్లో 73 గ్రామపంచాయతీలు, 694 వార్డులు ఉన్నాయని చెప్పారు. రెండో విడత మండలాల్లో ఐదు గ్రామపంచాయతీల్లో సర్పంచ్, వార్డు, ఉపసర్పంచ్ స్థానాలు ఏకగ్రీవమయ్యాయని, మరో గ్రామంలో సర్పంచ్ స్థానం ఏకగ్రీవమైందన్నారు. మిగిలిన గ్రామపంచాయతీల్లో 67 సర్పంచ్ స్థానాలు, 570 వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని వివరించారు. పెద్ద గ్రామపంచాయతీల్లో ఓట్ల లెక్కింపు ఆలస్యం కాకుండా ఎక్కువ లెక్కింపు మేజాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రెండు వేలకుపైగా ఓటర్లు ఉన్న ప్రతి గ్రామ పంచాయతీలో మూడు లెక్కింపు మేజాలతో ఓట్ల లెక్కింపు చేపడతామని చెప్పారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మూడో విడత ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. విజయోత్సవ ర్యాలీలు, సమావేశాలకు అనుమతి లేదన్నారు. రెండో విడతలో ఐదు మండలాల్లో 18 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ ప్రత్యేక పరిశీలకులను నియమించామని తెలిపారు. మొదటి విడతలో ఓట్ల లెక్కింపులో కొంత ఆలస్యం జరిగిన నేపథ్యంలో, రెండో విడతలో లెక్కింపు ప్రక్రియను వేగంగా పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సిబ్బందికి ఇప్పటికే శిక్షణ ఇచ్చామని, ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా ఎన్నికలు నిర్వహిస్తున్నామన్నారు. ధర్మసాగర్, నాగారం వంటి పెద్ద గ్రామాల్లో ఎక్కువ లెక్కింపు మేజాలు ఏర్పాటు చేస్తామని, ధర్మసాగర్‌లో ఏడు మేజాలతో లెక్కింపు ప్రారంభిస్తామని చెప్పారు.

**ఓటు హక్కు వినియోగించుకోవాలి :** కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఓటు హక్కు రాజ్యాంగం ఇచ్చిన విలువైన హక్కు అని, ప్రతి ఓటరు తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో టెంట్లు, తాగునీరు, దివ్యాంగుల కోసం వీల్ కుర్చీలు, సహాయక కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. గ్రామస్థాయి ఎన్నికల అధికారులు అందుబాటులో ఉంటారని చెప్పారు. ఈ నెల 14వ తేదీ ఆదివారం ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం రెండు గంటల తర్వాత ఓట్ల లెక్కింపు ప్రారంభించి సర్పంచ్, వార్డు స్థానాల ఫలితాలను ప్రకటిస్తామని ఎన్నికల అధికారులు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని వెల్లడించారు.

# కట్రియాల ఉపసర్పంచ్ నాంపెల్లి రవీందర్‌కు సన్మానం



**వర్ధన్నపేట డిసెంబర్ 13, ప్రజాజ్యోతి :** వర్ధన్నపేట మండలం, కట్రియాల గ్రామంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభావం స్పష్టంగా కనిపించింది. గ్రామంలో మొత్తం 10 వార్డులు ఉండగా, కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు 7 వార్డుల్లో అత్యధిక మెజార్టీతో ఘన విజయం సాధించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి సుల్తాన్ దర్గమ్మ కేవలం 9 ఓట్ల స్వల్ప తేడాతో పరాజయం పాలయ్యారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు, 1వ వార్డు నుంచి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సీనియర్ నాయకులు నాంపెల్లి రవీందర్‌ని ఉపసర్పంచ్‌గా ఎన్నుకున్నారు. ఉపసర్పంచ్‌గా ఎన్నికైన సందర్భంగా వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య నాంపెల్లి రవీందర్‌ని శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య మాట్లాడుతూ, ముందుగా కట్రియాల గ్రామ ప్రజలకు ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను సుమారు 70 శాతం స్థానాల్లో సర్పంచులుగా గెలిపించినందుకు తెలంగాణ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పది సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ నాయకులు నేడు సర్పంచ్ ఎన్నికల్లో కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కొన్ని గ్రామాలలో బీఆర్ఎస్-బీజేపీ చీకటి ఒప్పందాల వల్ల కాంగ్రెస్ అభ్యర్థులు స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారని, దీనికి కట్రియాల గ్రామమే నిదర్శనమని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సర్కారు మరియు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వర్ధన్నపేట నియోజకవర్గంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల వల్లే ప్రజల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు భారీ విజయం సాధించారని తెలిపారు. గత బీఆర్ఎస్ పాలనలో దళిత బంధు పథకం పేరుతో కమిషన్లు తీసుకుని దళితులను మోసం చేశారని విమర్శించారు.



# నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**- ఆదరించి గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు**
**- ఉప్పరపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ శీనపెల్లి రాజు**

**వర్ధన్నపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 13 :** ఓటు వేసి గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటామని ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని ఉప్పరపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్‌గా మమ్మల్ని ఆశీర్వదించి గెలిపించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామని నూతనంగా ఎన్నికైన ఉప్పరపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ శీనపెల్లి రాజు అన్నారు. గురువారం జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉప్పరపల్లి ప్రజలు తమను ఆదరించి ఆశీర్వదించారని మొదటిసారి సర్పంచ్‌గా ఎన్నికైనందుకు ఆనందంగా ఉందన్నారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తామని గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. తమ గెలుపు కోసం అహర్నిశలు కృషిచేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, స్నేహితులకు రుణపడి ఉంటామని ఈ సందర్భంగా అన్నారు.

## గ్రామాల అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తాం



**రాయపర్తి డిసెంబర్ 13 ప్రజాజ్యోతి :** రాయపర్తి మండలంలోనీ గ్రామాలలో మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికలలో భారీ మెజార్టీలతో గెలిచి ప్రజల ఆదరణ పొంది గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని ప్రతిన చేస్తున్న ఆయాగ్రామాల సర్పంచులు. గ్రామాలలో మౌలిక సదుపాయాలు, రోడ్లు త్రాగునీరు, విద్యుత్తు, ఆరోగ్యం విద్య సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందేలా కృషి చేస్తామని ముక్తా కంఠముతో ప్రతిన భునారు. ఈ సందర్భంగా గ్రామాలలో ప్రతి ఒక్క కుటుంబాన్ని పరామర్శిస్తూ కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. తమ ఏకైక లక్ష్యం గ్రామాభివృద్ధి చేయడమని తెలుపుతున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచి వార్డు సభ్యుల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారూ.

## కొండాపురం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

**- గ్రామ సర్పంచ్ కనుకుంట్ల మంజుల అశోక్**



**రాయపర్తి డిసెంబర్ 13 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని కొండాపురం గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ కనుకుంట్ల మంజుల అశోక్ అన్నారు. శనివారం మండలంలోని కొండాపురం గ్రామంలో తన ఇంటి వద్ద విలేకర్లతో మాట్లాడుతూ గ్రామ ప్రజలు తన మీద నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనతో పాటు త్రాగునీరు, విద్యుత్, రహదారుల అభివృద్ధి విద్యా వైద్యం అందరికీ అందేలా తన వంతు సహాయ సహకారాలను అందిస్తానని ఆమె తెలిపారు. పూజ్య బాపూజీ కలలు కన్న గామా స్వరాజ్యం రావాలని అనుకుంటే గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలకు అన్ని రకాల సేవలు అందించేలా కృషి చేస్తానని రాయపర్తి మండలంలోని గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్ది ప్రజలు కలలను నెరవేరుస్తానని అన్నారు.

## రాయపర్తి మండలంలో సర్పంచులుగా ఎన్నికైన అభ్యర్థుల జాబితా

**రాయపర్తి,డిసెంబర్ 12 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో సంస్థల ఎన్నికలలో భాగంగా మొదటి విడతలో సర్పంచులుగా ఎన్నికైన వివిధ పార్టీల అభ్యర్థుల జాబితా ఈ విధంగా ఉంది. 1)ఆరెగూడెం బల్లకారి యాకయ్య (బీఆర్ఎస్), 2)అవుసల కుంట తండా హలావత్ సోమ్లానాయక్ (కాంగ్రెస్), 3)బాలాజీనగర్ భూక్యా మోహన్(ఏకగ్రీవం కాంగ్రెస్), 4)బాల్నా యకండా భూక్యా శ్రీదేవి(ఏకగ్రీవం కాంగ్రెస్), 5)గణేష్ కుంటతండా మునావత్ రవి(కాంగ్రెస్), 6) జెతురామ్ తండ గుగులోతు స్వప్న (కాం గ్రెస్), 7)బంధనపల్లి గుగులోతు ఆంత్రి(బీఆర్ఎస్), 8)బురహనపల్లీ సూదుల ఉమాదేవేందర్ (రెబల్ స్వతంత్ర), 9)దుబ్బతండా దేదావత్ గోపాల్ (కాంగ్రెస్), 10) ఎర్రకుంటతండా గుగులోతు బుజ్జమ్మ (బీఆర్ఎస్), 11)గన్నారం గడ్డం విజయ (బీఆర్ ఎస్), 12)జగన్నాదపల్లి. బద్దం. సుగుణమ్మ (కాంగ్రెస్), 13)జయరాం తండా(కె) లావుడ్యా శిల్ప (బీఆర్ఎస్), 14)జయరాంతండా(ఎస్) గుగులోతు రమేష్(బీఆర్ఎస్), 15)జింకు రాంతండా గుగులోతు స్వప్న (కాంగ్రెస్), 16)కాట్రపల్లి రాపాక పద్మ (బీజేపీ), 17)కేశవపురం గుజ్జ సుధాకర్ (కాంగ్రెస్), 18)కిష్టాపూర్ కొండం రంగారెడ్డి (ఏకగ్రీవం స్వతంత్ర), 9) కాట్రపల్లి.

## గ్రామ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు

**- నల్లబెల్లి నూతన సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్**

**వర్ధన్నపేట డిసెంబర్ 13, ప్రజాజ్యోతి :** నల్లబెల్లి గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకంతో అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు గ్రామ ప్రజలందరికీ నల్లబెల్లి గ్రామ నూతన సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామ ప్రజలు తనపై ఉంచిన విశ్వాసాన్ని ఎప్పటికీ వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, ప్రజాపాలనను సమర్థవంతంగా అమలు చేస్తూ నల్లబెల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానని తెలిపారు. అన్ని కులాలు, అన్ని మతాల ప్రజలను ఐక్యతతో కలుపుకొని గ్రామపంచాయతీ పాలకమండలిలో అన్ని వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించే విధంగా కమిటీలను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. నల్లబెల్లి గ్రామాన్ని ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని, అందరం కలిసి ముందుకు సాగితేనే గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. తనను ఆశీర్వదించి గెలిపించిన గ్రామ ప్రజలందరికీ మరోసారి పాదాభివందనాలు తెలియజేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## శివరామపురం గ్రామ అభివృద్ధి నా లక్ష్యం

**- గ్రామ సర్పంచ్ షీలా హేమలత రత్నాకర్ రెడ్డి**



**రాయపర్తి డిసెంబర్ 13 ప్రజాజ్యోతి :** శివరామ పురాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ప్రజలకు అందించాలని నా ఏకైక లక్ష్యం అని నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ షీలా హేమలత రత్నాకర్ రెడ్డి అన్నారు. శనివారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తనను గ్రామ సర్పంచిగా ఎన్నుకున్న ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తన మీద నమ్మకంతో తనకు మంచి మెజారిటీ ఇచ్చి సర్పంచిగా ఎన్నుకున్న అందుకు తన రుణం తీసుకుంటానని తెలిపారు గ్రామామూలో మౌలిక సదుపాయాలను కల్పించి జిల్లాలోనే నెంబర్ వన్ స్థానంలో శివరామపురం గ్రామాన్ని అభివృద్ధి చేసి తన కర్తవ్యాన్ని నెరవేరుస్తానని ప్రజల ఆశలకు అనుగుణంగా పనులను చేపడుతానని ఆమె తెలిపారు.

## ప్రచారంలో పాల్గొన్న బీజేపీ నాయకులు చల్ల నారాయణరెడ్డి




**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు రాంశెట్టి మనోజ్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మహాదేవపూర్‌లో బీజేపీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డీ ప్రచారంలో పాల్గొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంను సందర్శించి అక్కడ వున్న హమాలీ కార్మికులకు కండువలను పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని, గ్రామపంచాయితీకి వచ్చే నిధులు అన్ని కేంద్ర ప్రభుత్వం ఇచ్చినవని ప్రజలు ఎవరు కూడా కాంగ్రెస్ నాయకుల మోసపురితమైన మాటలు నమ్మొద్దని, మహాదేవపూర్ ను అభివృద్ధి చేయాలన్న, ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలన్న అది బీజేపీ తోనే సాధ్యం అని, అందరు తప్పకుండ మహాదేవపూర్ బీజేపీ సర్పంచ్ అభ్యర్థి చాగర్ల రమాదేవి,రవీందర్ గార్ల బాల్ గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రాంశెట్టి మనోజ్, బీజేపీ మండల నాయకులు కన్నెబోయిన ఐలయ్య, దాడిగేలా వెంకటేష్, కొక్కు రాకేష్,వెంకటస్వామి, సందీప్ రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నడికూడలో కాంగ్రెస్ ప్రచార హోరు



**పరకాల, డిసెంబర్ 14, (ప్రజాజ్యోతి) :** నడికూడ మండలంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరందుకుంది. కంటాత్మకూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కొనుగంటి తిరుపతి, వార్డు మెంబర్ల గెలుపు కోసం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని ఆయన తెలిపారు. రామకృష్ణాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పెండ్లి లక్ష్మీ రాజు, వార్డు మెంబర్లకు మద్దతుగా రేవూరి ప్రకాశ్ రెడ్డి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి



**శాయంపేట డిసెంబర్ 13 ప్రజాజ్యోతి :** శాయంపేట గ్రామానికి చెందిన బాసని శాంతా బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర కార్మిక మినిమం వేజెస్ అడ్వైజరి మెంబర్ భాషని చంద్రప్రకాష్ పిలుపునిచ్చారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ భూపాలపల్లి శాసన సభ్యులు సత్యనారాయణ రావు సహాయ సహకారాలతో గ్రామాన్ని అభివృద్ధి చేయిస్తామని తెలిపారు.

గ్రామంలో నెలకొన్న కోతుల కుక్కల బెడదను సంపూర్ణంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా సైడ్ డ్రైనేజ్ లను నిర్మిస్తామని అన్నారు. తాగునీటి సమస్య లేకుండా చూస్తామని అన్నారు. అంతర్గత రోడ్ల నిర్మాణాన్ని పూర్తిస్థాయిలో చేపడుతామని అన్నారు. వీధి దీపాల పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.

## నర్సక్కపల్లిలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

**- కత్తెర గుర్తును గెలిపించాలని కోరిన నాగుర్ల**



**పరకాల, డిసెంబర్ 14, (ప్రజాజ్యోతి) :** నర్సక్కపల్లి గ్రామంలో బీఆర్ఎస్ మద్దతిచ్చిన సర్పంచ్ అభ్యర్థి కొడపాక ముత్యాలు ఐలయ్యతో పాటు వార్డు సభ్యులను భారీ మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం ఆయన గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగూర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ గత పది సంవత్సరాలుగా ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిందని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుబంధు పథకం కింద రైతులకు సంవత్సరానికి రెండు సార్లు ఆర్థిక సహాయం అందించేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సంవత్సరానికి ఒక్కసారి లేదా ఎన్నికల సమయానికే ఇస్తూ రైతులను మోసం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు చెక్ పెట్టాలంటే బీఆర్ఎస్ పార్టీనే గెలిపించాలని, అందరూ కత్తెర గుర్తుకు ఓటు వేసి కొడపాక ముత్యాలు ఐలయ్యను, వార్డు సభ్యులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భారీగా మద్యం తరలింపు



**శాయంపేట డిసెంబర్ 13 ప్రజాజ్యోతి :** మండల కేంద్రంలోని కళ్యాణి వైన్ షాపులో నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. మద్యం షాప్ నుండి పదుల సంఖ్యలో మద్యం కాటన్ బాక్సులు విచ్చలవిడిగా బయటకు పంపుతున్నారు. పోలీసు అధికారులు, ఎక్సైజ్ అధికారులు, ఎన్నికల అధికారులు పట్టించుకోకపోవడంతో మద్యం గ్రామాలకు తరలి వెళుతున్నది. శాయంపేట మండల కేంద్రంలో మూడో విడత సర్పంచ్ ఎలక్షన్లు డిసెంబర్ 17న ఉన్నందున నాయకులు అధికం మొత్తంలో మద్యమును వాహనాలలో తరలిస్తున్నారు. ఎలక్షన్ కోడ్ నియమ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. జిల్లాస్థాయి అధికారులు దృష్టి సారించి విచ్చలవిడిగా అమ్ముతున్న మద్యంను అరికట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ఆరు గ్యారెంటీలపై కాంగ్రెస్‌ను నిలదీయాలి-చల్లా ధర్మారెడ్డి



**పరకాల, డిసెంబర్ 14, (ప్రజాజ్యోతి) :** సర్పంచ్ ఎన్నికల్లో ఓటు అడగటానికి వచ్చే కాంగ్రెస్ నాయకులను ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయని ప్రశ్నించాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నడికూడ మండలం చర్లపల్లి, పులిగిల్ల, రాయపర్తి గ్రామాల్లో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకోసం నిర్వహించిన సన్నాహక సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలంతా ఏకమై అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి బిఆర్ఎస్ అభ్యర్థులనే గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల, గ్రామ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు ఎల్లవేళల అండగా ఉంటా



**శాయంపేట డిసెంబర్ 13 ప్రజాజ్యోతి :** ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చిన అడ్డంగా ఉండి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని ప్రగతి సింగారం గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి మచ్చిక మధుకర్ తెలిపారు. శనివారం మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో ఆయన ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మధుకర్ మాట్లాడుతూ ప్రగతి సింగారం గ్రామంలో ఎన్ని సమస్యల ఉన్న ప్రతి సమస్యలో తాను ముందుండి పరిష్కారం కొరకు పోరాడుతానని తెలిపారు. గ్రామంలో ఏ ఒక్కరికీ చిన్న సమస్య వచ్చినా వారి ఇంటి ముందు వారి ముందు నిలబడి ఆ సమస్య పరిష్కారం అయ్యేవంత వరకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రగతి సింగారం గ్రామ ప్రజలందరూ ఈ నెల 17 జరిగే ఎన్నికల్లో కత్తెర గుర్తుపై ఓటు వేసి తనను బారీ మెజార్టీతో గెలిపించాలని మధుకర్ కోరారు.

## గులాబిమయంగా మారిన తీర్మలాపురం

చింతపల్లి మండలంలోని ఊపందుకున్న ప్రచారం

ఆకట్టుకున్న చిన్నారుల ఫోటోలు

చింతపల్లి డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి)
తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికల ప్రచారాల హోరు ఊపందుకుంది.మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహిస్తుండగా దేవరకొండ నియోజకవర్గంలో మాత్రం మూడో విడతలో ఎన్నికలు జరగనున్నాయి.అయితే పోటీచేసే అభ్యర్థులకు ఎన్నికలు సమయం సమీపిస్తుండటంతో వివిధ పార్టీల అభ్యర్థులు ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ ప్రచారం చేస్తున్నారు.ఇక చింతపల్లి మండలానికి వస్తే మొత్తం 36



గ్రామపంచాయతీలు ఉండగా అందులో నాలుగు పంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి.ఇక మిగిలిన 32 గ్రామపంచాయతీలో ఎన్నికల ప్రచారం జరుగా సాగుతోంది.చింతపల్లి మండలం తీర్మలాపురం గ్రామపంచాయతీలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఉజ్జిని కిషన్ రావు ని బలపర్చిన విషయం తెలిసిందే.ప్రచారంలో భాగంగా శనివారం బిఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ప్రచారం చేస్తున్న తరుణంలో గ్రామం పూర్తగా గులాబీ జెండాలతో గులాబి మయంగా మారింది ఇందులో గులాబీ జెండాలు మోస్తూ చిన్నారుల ఫోటోలు మాత్రం ఆకర్షణీయంగా మారాయి.కిషన్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నుండి ఇప్పటివరకు గ్రామంలో ఉన్న సమస్యలను పరిస్కారం చేసే దిశగా ముందుకు వెళు _న్నట్లు తెలిపారు.ఒకసారి సర్పంచిగా అవకాశం ఇస్తే తీర్మలాపురం గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.తమకు ఓటర్ల మద్దతు మెండుగా ఉందని భారీ మెజారిటీతో గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## ప్రజాభిమానం తుఫాన్..

తుంగతుర్తి, డిసెంబర్ 13,(ప్రజా జ్యోతి):
ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో సర్పంచ్ అభ్యర్థి అత్యధిక మెజార్టీతో సంచలనం స ృష్టించాయి. ఓటర్లు చూపిన



అపూర్వమైన ఆదరణతో సర్పంచ్ అభ్యర్థి అత్యధిక మెజార్టీతో ఘన విజయం సాధించారు.ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో తుంగతుర్తి మండల కేంద్రంలో ప్రత్యర్థులను భారీ తేడాతో ఓడిస్తూ, సంకినేని బ్రదర్స్ ఆశీస్సులతో బిజెపి పార్టీ అభ్యర్థి మల్లెపాక సాయిబాబు జిల్లాలోనే రికార్డు స్థాయి మెజార్టీని నమోదు చేశారు. ఎక్కడ చూడని రీతిలో వచ్చిన ఓట్ల తేడా గ్రామ ప్రజల్లో ఉన్న విశ్వాసానికి నిదర్శనంగా నిలిచింది.ఈ సందరరేగా సాయిబాబా మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రంలో మొదటి స్థానంలో ములుగు నియోజకవర్గంలోని ఏటూరూనాగారం అభ్యర్థి గెలుపొందగా, రెండవ స్థానంలో(1789) నియోజకవర్గ కేంద్రంలో భారీ మెజార్టీతో గెల్పొందానానని తెలిపారు.నా గెలుపులో భాగస్వామ్యం అయినా ప్రతి ఒక్కరికి పేరుపేరునా పాదాభివందనాలు చేస్తున్నానని తెలిపారు.అభ్యర్థి నిబద్ధత, ప్రజాసేవపై నమ్మకం, గ్రామాభివ ృద్ధి లక్ష్యాలే ఈ ఘన విజయంలో కీలక పాత్ర పోషించాయని స్థానికులు పేర్కొన్నారు. ఈ విజయం గ్రామ రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలికిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## గ్రామ అభివృద్ధికి కత్తెర గుర్తుకు ఓటు వేయండి : మహమ్మద్ యాకూబి ఆలీం

ప్రజల సమస్యలకు ప్రత్యక్ష పరిష్కారం చూపిస్తా

గుండాల డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి):
గుండాల మండలంలోని గంగాపురం గ్రామంలో నిజమైన మార్పును తీసుకురావడమే తన ప్రధాన లక్ష్యమని బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన





సర్పంచ్ అభ్యర్థి మహమ్మద్ యాకూబి ఆలీం తెలిపారు.శనివారం గంగాపురం గ్రామంలో వార్డు సభ్యులు, పార్టీ నాయకులతో కలిసి గడపగడపకు తిరుగుతూ, ప్రజలను కత్తెర గుర్తుపై ఓటు వేయాలని కోరారు. గ్రామస్తులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మహమ్మద్ యాకూబి ఆలీం మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సమగ్రాభివ ృద్ధి కోసం నిరంతరం క ృషి చేస్తానని, ప్రభుత్వ నిధులు పక్కదారి పట్టకుండా, పారదర్శకంగా పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రతి నిర యంలోనూ గ్రామ ప్రజల భాగస్వామ్యాన్ని తీసుకుంటానని స్పష్టంగా తెలిపారు.గ్రామస్తులు తమ ఓటు హక్కును వినియోగించుకుని,తనకు కేటాయించిన కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బుక్క చంద్రశేఖర్, పింగళి విజయభాస్కర్ రెడ్డి శ్రీనివాస్, యాకుబ్, నర్సయ్య, సోమన్న, అంజయ్య, సమద్ పాషా,సురేష్,పులమ్మ,సుమలత, పాపిరెడ్డి, క ృష ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం

## అధికారులు సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలి
## సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్: పలుచోట్ల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల పరిశీలన

మిర్యాలగూడ, డిసెంబర్ 13,( ప్రజాజ్యోతి ):
స్థానిక సంస్థల ఎన్నికల్లోభాగంగా మిర్యాలగూడ డివిజన్ లో జరిగే రెండో విడత పంచాయతీ ఎన్నికలను



పగడ్బందీగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు.శనివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ డివిజన్ లోని మాడుగులపల్లి, వేములపల్లి,దామరచర్ల, మిర్యాలగూడ తదితర డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సబ్ కలెక్టర్ పరిశీలించారు.అధికారులకు సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ మిర్యాల గూడ డివిజన్ లో మొత్తం 282 గ్రామపంచాయతీలు ఉండగా, 3,28,016 మంది ఓటర్లు వున్నారు. ఇప్పటికే 38 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కాగా, వాటిలో 30 పంచాయతీల్లో సర్పంచ్,వార్డు సభ్యుల స్థానాలు పూర్తిస్థాయిలో ఏకగ్రీవం అయ్యాయి.8 గ్రామపంచాయతీలలో వార్డు సభ్యులకు యధావిధిగా ఎన్నిక కొనసాగుతుంది. మాడుగులపల్లి మండలం ఇందుగులలో కోర్టు ఆదేశాలతో సర్పంచ్ స్థానానికి ఎన్నిక నిలిచిపోగా,వార్డు సభ్యుల స్థానాలకు యధావిధిగా పోలింగ్ కొనసాగనుంది. అనుముల మండలం పేరూరులో సర్పంచ్ స్థానం ఎస్టికి రిజర్వు అయ్యింది. గ్రామం లో ఒక్కరు కూడా ఎస్టి జనాభా లేకపోవటంతో ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాకపోవటంతో అక్కడ ఎన్నిక నిలిచిపోయింది. మిగిలిన 251 గ్రామాల్లో యధావిధిగా పోలింగ్ కొనసాగనుంది. డివిజన్ వ్యాప్తంగా 2,418వార్డులు ఉన్నాయి. వాటిలో 553 ఇప్పటికే ఏకగ్రీవం కాగా,1839 వార్డ్ సభ్యుల స్థానాలలో ఎన్నిక కొనసాగనుంది. మొత్తం 2,175 పోలింగ్ కేంద్రాలు ఉండగా 88 రూట్ లలో అధికారులను ఏర్పాటు చేశామని, వీటిలో 122 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించిఅక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అదనపు భద్రత ఏర్పాట్ల ను చేసినట్లు తెలిపారు. 7గురు డిఎస్పీలు, 25 మంది సీఐలు, 80





మంది ఎస్సైలు, 1200 మంది పోలీస్ సిబ్బంది తోపాటు రిజర్వు, పారామిలటరీ దళాలతో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు సబ్ కలెక్టర్ తెలిపారు. వీటితోపాటు ప్రతి అంశాన్ని క్షుణ• ంగా పరిశీలించేందుకు వెబ్ కాస్టింగ్ , మైక్రో అబ్జర్వర్ల ను ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.పోలింగ్ విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి ఇప్పటికే పూర్తిస్థాయి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి సమస్యను గుర్తించేందుకు వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికలను నిర్వహిస్తు న్నామన్నారు. ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఈ ఎన్నికలను బాధ్యతా యుతంగా,ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించేందుకు అధికారులు,సిబ్బంది పూర్తి సహకారం అందజేయాలని, అంకితభావంతో పనిచేయాలని కోరారు. భారీ బందోబస్తు నడుమ పకడ్బందీ ఏర్పాట్లు చేశామని, ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కును స్వేఛగో వినియోగిం చుకోవాలని కోరారు. ఆయన వెంట జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్, డీఏవో శ్రీనివాస్ శర్మ, ఎంపీడీవో శేషగిరి శర్మ, ఎంఈఓ బాలు నాయక్, ఎం.వి.ఐ లు చంద్రశేఖర్, లావణ్య ఉన్నారు.

## గ్రామ అభివృద్ధికి కత్తెర గుర్తుకు ఓటు వేయండి: గూడెపు కుమారస్వామి

ప్రజల సమస్యలకు ప్రత్యక్ష పరిష్కారం చూపిస్తా

గుండాల, డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి):
గుండాల మండలంలోని మరిపడిగ



గ్రామంలో నిజమైన మార్పు తీసుకురావడమే తన ప్రధాన లక్ష్యమని బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గూడెపు కుమారస్వామి తెలిపారు. శనివారం మరిపడిగ గ్రామంలో వార్డు సభ్యులు, పార్టీ నాయకులతో కలిసి గడపగడపకు ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను కత్తెర గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు.ఈ సందరరేగా గ్రామస్తులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సమగ్రాభివ ృద్ధి కోసం నిరంతరం క ృషి చేస్తానని, ప్రభుత్వ నిధులు పక్కదారి పట్టకుండా పారదర్శకంగా అభివ ృద్ధి పనులు పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలందరికీ ఉచితంగా మంచినీటి వసతి కల్పించడమే కాకుండా, స్థానిక సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించడాన్ని తన బాధ్యతగా తీసుకుంటానన్నారు.గ్రామ ప్రజలు తనను సర్పంచిగా ఆశీర్వదిస్తే, సర్పంచ్‌కు వచ్చే గౌరవ వేతనాన్ని పూర్తిగా గ్రామ అభివ ృద్ధి కోసమే వినియోగిస్తానని తెలిపారు. పార్టీలకతీతంగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయించేందుకు క ృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించేందుకు చర్యలు



తీసుకుంటానన్నారు.ప్రతి నిర• యంలోనూ గ్రామ ప్రజల భాగస్వామ్యంతోనే పాలన సాగిస్తానని గూడెపు కుమారస్వామి, గ్రామస్తులు తమ ఓటు హక్కును వినియోగించుకుని తనకు కేటాయించిన కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాంద్ర శోభన్ బాబు, పార్టీ కార్యకర్తలు, వార్డ్ మెంబర్ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధే నా లక్ష్యం ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

ఉంగరం గుర్తుపై ఓటు వేయండి-కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి కుమ్మరి కుంట్ల స్వామి

గుండాల, డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి):
గ్రామాభివ ృద్ధే తన ప్రధాన లక్ష్యమని, ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామాన్ని అన్ని



రంగాల్లో అభివ ృద్ధి చేసి చూపించే బాధ్యత తనదేనని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అనంతారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి కుమ్మరి కుంట్ల స్వామి అన్నారు.గుండాల మండలంలోని అనంతారం గ్రామంలో నిర్వహించిన విస్త ృత ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ%ొౕ%గ్రామంలో ఉ న్న అండర్ డ్రైనేజీ సమస్యలను తక్షణమే పరిష్కరిస్తానని, ప్రతి వీధికి సోలార్ వీధిదీపాలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ యువత అవసరాలను ద ృష్టిలో ఉంచుకుని లైబ్రరీ భవనం నిర్మాణం, క్రీడా ప్రాంగణం, వ్యాయామశాల ఏర్పాటు చేస్తామని తెలిపారు.గ్రామంలోని అన్ని రోడ్లను దశలవారీగా సీసీ రోడ్లుగా మార్చడం, నిరుపేద కుటుంబాలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయించడం, అర్హులైన వారికి పింఛన్లు అందేలా చర్యలు తీసుకోవడం, రేషన్ కార్డు లేని అర్హులకు రేషన్ కార్డులు ఇప్పించడం తన ప్రాధాన్య లక్ష్యమని చెప్పారు.గ్రామ ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి క ృషి చేస్తానని, తాగునీరు,



రహదారులు, పారిశుధ్యం వంటి మౌలిక వసతులపై ప్రత్యేక ద ృష్టి పెట్టి పనిచేస్తానని తెలిపారు. గ్రామాభివ ృద్ధికి తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని, ఉంగరం గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను ఆయన కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ పెద్దలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఓట్ల డబ్బులు ఇవ్వాలని సర్పంచ్ అభ్యర్థి నిరసన

నార్కట్ పల్లి, డిసెంబర్ 13 ( ప్రజా జ్యోతి ):
నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం ఔరవాణి సర్పంచ్



ఎన్నికల్లో ఓటమిపాలైన బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి కల్లూరి బాలరాజు వింత చర్యకు పాల్పడ్డారు. ఆయన తన భార్యతో కలిసి దేవుని ఫోటో, పురుగుల మందు డబ్బా పట్టుకొని ప్రతి ఇంటి ఇంటికి వెళ్లారు. ఎన్నికల్లో బాలరాజు భారీ ఓట్లతో ఓడిపోవడంతో ఓట్ల కోసం తాను ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని ఓటర్లను డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటన నల్గొండ జిల్లాలో చర్చనీయమైనది.

## నివాళులు అర్పించి 20.000 ఆర్థిక సహాయం అందజేసిన జిల్లా గ్రంథాలయం చైర్మన్ అవేస్ చిస్తీ

భువనగిరి,రూరల్ డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి)
భువనగిరి మండలం బస్వాపురం గ్రామంలో,9వ వార్డు కాంగ్రెస్ పార్టీ,బలపరిచిన అభ్యర్థి వనగంటి లక్ష్మి ఉదయం గుండెపోటుతో,మరణించడం జరిగింది.విషయం తెలిసిన వెంటనే యాదాద్రి భువనగిరి జిల్లా,గ్రంథాలయ సంస్థ చైర్మన్,అవేస్ చిస్తి అక్కడికి వెళ్లి వారి పార్థిహ దేహానికి నివాళు



లు,అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి,తెలిలిపి 20,000 రూ,ఆర్థిక సహాయం అంద జేయడం జరిగింది.ఈ సందర్భంగా మ ృతురాలి కుటుంబాన్ని ఉద్దేశించి చైర్మన్ మాట్లాడుతూ,మీకు మీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఎప్పుడు ఏ అవసరం వచ్చిన తనను సంప్రదించాలని ఎల్లవేళల అందుబాటులో ఉంటానని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో,కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చిక్కుల వెంకటేశం,మాజీ ఎంపీపీ,వెంకట స్వామి,మాజీ సర్పంచ్ ఉడుత సత్య నారాయణ, ఉడుత నరేష్,సాయి కిరణ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపల్లి సర్పంచ్‌కు అభినందన

– జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ మోహన్ రెడ్డి



**రామారెడ్డి డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి)** మండలంలోని గొల్లపల్లి గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ గా అటికెల కిషన్ యాదవ్ ను శనివారం జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి సన్మానించారు. అనంతరం కిషన్ యాదవ్ మోహన్ రెడ్డిని చాలువాతో సన్మానించారు. మోహన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించినందుకు, ప్రజలకు కాంగ్రెస్ పార్టీ తరఫున ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సమస్యలే పరిష్కారంగా, గ్రామ అభివృద్ధిని చేస్తూ వ్యక్తిగతంగా, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సూచించారు.

# మాజీ ఎమ్మెల్యేను కలిసిన బిఆర్ఎస్ నాయకుడు



**రామారెడ్డి డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గురువారం జరిగిన ఎన్నికల్లో 5వ వార్డు సభ్యునిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఘనంగా గెలుపొందడం జరిగింది. తదుపరి మర్యాదపూర్వకంగా మాజీ ఎమ్మెల్యే జజలా సురేందర్ నీ కలవడం జరిగింది. గట్టి పోటీని ఎదుర్కొని గెలుపొందిన రెడ్డి మల్లేష్ కి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రెడ్డి మల్లేష్ మాట్లాడుతూ 5వ వార్డు ప్రజలకు తనను గెలిపించినందుకు రుణపడి ఉంటాను అన్నారు. అంతేకాకుండా వారికి ఏ కష్టం వచ్చినా పార్టీ పెద్దలతో మాట్లాడి పరిష్కరించడానికి ముందు ఉంటాను అన్నారు అంతేకాకుండా వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన నవోదయ పరీక్షలు





**ఎల్లారెడ్డి, డిసెంబర్-13(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మండలంలోని జీవదాన్ హై స్కూల్ లో సెంటర్-1,సెంటర్-2 రెండింటిలో నిర్వహించిన నవోదయ ఎంట్రన్స్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసిందని అధికారులు తెలిపారు.మొత్తం రెండు సెంటర్లలోనూ కలిపి 373 విద్యార్థులను కేటాయించగా 315 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఆయా సెంటర్ ల చీఫ్ సూప రింటెండెంట్ తెలిపారు.58 మంది విద్యార్థులు గైర్హాజర్ అన్నారు. పరీక్ష కేంద్రాలలో పకడ్బందీగా పరీక్షలను నిర్వహించినట్లు చెప్పారు.

# జర దేకో ఏఈ సబ్

– పెద్ద వాహనాలతో ట్రాన్స్ఫార్మర్ వల్ల ప్రమాదం జరగొచ్చు

– ద్విచక్ర వాహనాలు, కార్లు అదుపు తప్పితే పెను ప్రమాదం



**భిక్కనూరు, డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి)** భిక్కనూరు పట్టణం నుండి రామేశ్వర్ పల్లికి వెళ్లే ప్రధాన రహదారి పక్కన ప్రమాదకరంగా కరెంటు ట్రాన్స్ఫార్మర్ మరియు తీగలు రోడ్డుకు దగ్గరగా ఉండడం వల్ల, ఎవరైనా గమనించకుండా దానికి దగ్గరగా నడిచి వెళ్తే జరగరాని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కాబట్టి, ముఖ్యంగా పెద్ద వాహనాలైన లారీలు, డీసీఎంలు,బోరుబండ్లు, జెసిబిలు ఎక్కువగా తిరిగే రహదారి కావడం వల్ల, ద్విచక్ర వాహనదారులు రోడ్డు తప్పించే క్రమంలో అదుపు తప్పితే గోరప్రమాదం జరిగే అవకాశం ఉంది కాబట్టి విద్యుత్ అధికారి సత్వరమే ట్రాన్స్ఫార్మర్ ని కాస్త లోపలికి అని బిగించవలసిందిగా పాదాచారూలు, వాహనదారులు డిమాండ్ చేశారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలకు
## గాంధారి మండలంలో పోలీసు పటిష్ట బందోబస్తు

– పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించిన ఎల్లారెడ్డి డిఎస్పీ శ్రీనివాస్ రావు







**గాంధారి, డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలో జరుగుతున్న 29 గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ఎన్నికల నిర్వహణ కోసం మండలంలో 1 ఏఎస్పీ, 3 సీఐలు, 6 ఎస్ఐలు, దాదాపు 200 మంది పోలీస్ సిబ్బందిని మోహరించినట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.శనివారం సాయంత్రం ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్ రావు మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా ముందస్తు చర్యలు చేపట్టామని తెలిపారు. పోలింగ్ ప్రక్రియను స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



**బిక్కనూరు డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి)** బిక్కనూరు మండలం ఇసన్నపల్లి గ్రామానికి చెందిన మంద స్వామి శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. గత మూడు సంవత్సరాలుగా తీవ్రమైన ఆనారోగ్య సమస్యలను భరించలేక మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి తనువు చాలించాడు. ఇతనికి భార్య, కూతురు, కొడుకు ఉన్నారు.

# నేడు రెండో విడత పోలింగ్..ఎన్నికలకు అంతా సిద్ధం

- ప్రశాంతంగా వంద శాతం పోలింగ్ జరగాలి
- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్
- డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్
- భారీ ఏర్పాట్లు చేసిన జిల్లా యంత్రాంగం














**ఎల్లారెడ్డి, డిసెంబర్ 13,(ప్రజా జ్యోతి)** రెండవ విడతలో ఆదివారం జరుగనున్న 2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా వంద శాతం పోలింగ్ జరగాలని, కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. శనివారం ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పీఓ ,ఏపీఓ, ఇతర పోలింగ్ సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించారు. ఆతర్వాత కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ విలేఖరులతో మాట్లాడుతూ....మాక్ పోల్ అనంతరం ఉదయం 7.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఎల్లారెడ్డి డివిజన్ లో వార్డ్స్ మొత్తం 1654, నామినేషన్ దాఖలు చేయని వార్డులు 5, ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డులు 776, పోలింగ్ జరిగే వార్డులు 873, పోటీ చేసే అభ్యర్థుల సంఖ్య 2,655, గ్రామ పంచాయతీలు మొత్తం 197, గాంధారి 45, లింగం పేట 41, మహ్మద్ నగర్ 13,నాగిరెడ్డి పేట 27, నిజాంసాగర్ 14, పిట్లం 26, ఎల్లారెడ్డి31, ఉన్నాయన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ లు 44, పోలింగ్ జరిగే జి పి లు 153, పోటీ చేసే అభ్యర్థుల సంఖ్య 506, మొత్తం ఓటర్ల సంఖ్య 1,89,177, పురుషులు 90,739, స్త్రీలు 98,435, ఇతరులు ముగ్గురు ఉన్నారన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద పంపిణీ కార్యక్రమం ముగిసిన వెంటనే ఎన్నికల అధికారులు తమకు కేటాయించిన కేంద్రాలకు సకాలంలో చేరుకొని, ఎన్నికల సామాగ్రి నీ ఒకసారి చెక్ చేసుకొని సిద్ధంగా ఉండాలని సూచించారు. ఉదయం 7 గంటల కు పోలింగ్ ప్రారంభించి మధ్యాహ్నం 1.00 గంటకు ముగించాలన్నారు. పోలింగ్ వంద శాతం జరగాలన్నారు. పోలింగ్ కొరకు సర్వం సిద్ధం ఉందని తెలిపారు. 2.00 గంటల నుంచి ఎన్నికల్లో పొలైన వార్డు సభ్యుల ఓట్లను లెక్కించి, విజేతలను ప్రకటించాలని, తర్వాత సర్పంచ్ అభ్యర్థుల ఓట్లను లెక్కించి విజేతను ప్రకటించాలి, పిదప ఉపసర్పంచ్ ను ఎన్నుకొని గెలుపొందిన ధృవ పత్రాలను అందించాలని సూచించారు. శీతాకాలం దృష్ట్యా ఎన్నికల సిబ్బందికి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు సమకూర్చడం జరిగిందని తెలిపారు. అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం, బస్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఆర్డీఓ పార్థ సింహారెడ్డి, ఎంపీడీఓ తహెరా బేగం, ఎంపీఓ అతినారపు ప్రకాష్, తహశీల్దార్ ప్రేమ్ కుమార్, ఎంఈఓ ఎల్. రాజులు, ఆర్ ఓ లు, పి ఓ, ఏపీఓ, ఇతర ఎన్నికల అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఎన్నికల సామాగ్రితో బయలుదేరిన ఎలక్షన్ అధికారులు










**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 13 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలంలో గ్రామపంచాయతీ రెండవ సాదరణ ఎన్నికల సందర్భంగా సామాగ్రి పంపిణీ స్వీకరణ కేంద్రం ప్రవేట్ ప్రతిభ హైస్కూల్లో ఏర్పాటు చేశామని ఎంపీడీవో కేఆర్ మనోహర్ రెడ్డి తెలిపారు రూట్ 1 జోనల్ అధికారిగా టి నర్సయ్య, రూట్ అధికారి రనిల్, సిరికొండ, మైలారం, పందిమడుగు, ధూప్య తాండ, చిమన్ పల్లి, తాట్పల్లి వరకు. రూట్ 2 జోనల్ అధికారి హర్షత్, రూట్ అధికారి పి ప్రకాష్, కుర్దుల్ పేట్, జగదాంబ తండా, న్యావనంది, రావుట్ల వరకు. రూట్ 3 జోనల్ అధికారి అహ్మద్ హుస్సేన్, రూట్ అధికారి కె నవీన్, కొండూర్, సర్పల్లి తండా, పెద్ద వాల్గోట్, పోత్నూర్, చిన్నవాల్గోట్ వరకు. రూట్4 జోనల్ అధికారి ఏ పవన్, రూట్ అధికారి బి అన్వేష్ ,హుస్సేన్ నగర్, రామడ్గు, గడ్కోలు, గడ్డమీద తండా, ముషీర్ నగర్ వరకు. రూట్ 5 జోనల్ అధికారి సాయినాథ్, రూట్ అధికారి ఎస్ కళ్యాణ్, కొండాపూర్, తూంపల్లి, పాకాల వరకు. ఈ విధంగా రూటు మ్యాప్ నిర్వహిస్తున్నామని ఎన్నికల సహాయక జిల్లా అధికారి ఎంపీడీవో కే మనోహర్ రెడ్డి, తెలిపారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమాలని పాటిస్తూ సామరస్యంగా ఎలక్షన్ జరపాలని అధికారులకు సూచించారు. అనంతరం వారు భోజనాలు చేసి బ్యాలెట్ బాక్స్, బ్యాలెట్ పత్రాలు, ఎన్నికల సామాగ్రితో వారికి కేటాయించిన గ్రామపంచాయతీలకు బస్సులలో బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సహాయక జిల్లా అధికారి ఎంపీడీవో కేఆర్ మనోహర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ గా లక్ష్మి ప్రసాద్, తహసిల్దార్ ఆర్ రవీందర్ రావు, ఎంపీ ఓ తార చంద్, ఏపీవో రాజశేఖర్ మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది ఎలక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో
# భారీ బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు సిపి వెల్లడి




**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 13 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ రెవెన్యూ డివిజన్లో 14 వ తేదీన గ్రామ పంచాయతి ఎన్నికలు నజావుగా జరిగేందుకు గాను అన్ని రకాల పకడ్బందీగా భారీ బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ప్రజలందరూ ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని చట్టాన్ని అతిక్రమించేవారిపై కఠినంగా వ్యవహరిస్తామని, ముఖ్యంగా గొడవలు సృష్టించే వ్యక్తులపై తమ దృష్టి ఉన్నదని. ప్రజలు పోలీసు శాఖ పట్ల ఎంతో స్నేహ భావంతో నమ్మకంతో ఉంటారని, ఎవ్వరికైనా శాంతిభద్రతలకు సమస్య ఏర్పడితే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కు ఫోన్ చేయాలని తెలిపారు. ఎన్నికల సందర్భంగా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైనా నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఎవ్వరయిన శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజలు ఎల్లప్పుడు పోలీస్ వారికి సహకరించాలని తెలియజేశారు.ఎన్నికల సందర్భంగా 1120 మంది సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశామని సిపి పి సాయి చైతన్య తెలిపారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో అదనపు డీ.సీ.పీలు 2. ఏ.సీ.పీలు 5.సర్కిల్ ఇన్స్పెక్టర్స్ లు,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు 16.సబ్ ఇన్స్పెక్టర్లు, ఆర్.ఎస్.ఐలు 67. ఏ.ఎస్.ఐలు, ఏ.ఆర్.ఎస్.ఐలు 74.హెడ్ కానిస్టేబుళ్లు 136. కానిస్టేబుళ్లు, మహిళా కానిస్టేబుళ్లు 601.హోంగార్డులు, మహిళా హోంగార్డులు 218 మంది సిబ్బంది ఎన్నికల బందోబస్తులో పాల్గొంటున్నారని పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య తెలిపారు.

## ప్రతి సోమవారం జరిగే
## పోలీస్ ప్రజావాణి కార్యక్రమం వాయిద

పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య వెల్లడి

**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 13 (ప్రజా జ్యోతి)** నిజామాబాదు పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే పోలీస్ ప్రజావాణి కార్యక్రమం వాయిదా వేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. నిజామాబాదు పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే పోలీస్ ప్రజావాణి కార్యక్రమం వాయిదా వేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. సాధారణ రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా 15 -12- 2025 సోమవారం పోలీస్ ప్రజావాణి కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు జిల్లా ప్రజలకు తెలియజేశారు తదుపరి కార్యక్రమాన్ని పత్రిక ప్రకటన ద్వారా తెలియపరుస్తామని ప్రజలకు తెలిపారు.

# సర్పంచ్‌కు ఘన సన్మానం



**రెంజల్, డిసెంబర్ 13(ప్రజాజ్యోతి ) :** రెంజల్ మండల కేంద్రంలోని సాటాపూర్ గ్రామంలో సర్పంచ్ లఛహేర్ సుహాసిని నితిన్ ను మరియు గ్రామ పెద్దలను మూడవ వార్డు మెంబర్ దెబ్బడ రాజు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుహాసిని మాట్లాడుతూ తమపై నమ్మకంతో సర్పంచిగా గెలిపించినందుకు గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజెస్తూ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సహాయ సహకారాలు మరియు సూచనలతో గ్రామంలో గల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి గ్రామ పెద్దలు గంగాధర్ గౌడ్ ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి మాజీ సర్పంచ్ జావిదోద్దిన్, గ్రామ పెద్దలు గంగాధర్ గౌడ్, నందకుమార్,కుర్మా సాయిలు,రాజు, సాయిలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పండగ

- అభ్యర్థులలో టెన్షన్ టెన్షన్
- సర్పంచ్ గిరి ఎవరికో
- ఓటు వేయనున్న 39269 మంది ఓటర్లు

**చిన్నకోడూరు, డిసెంబర్ 13, (ప్రజా జ్యోతి):-** గ్రామ పంచాయతీ ఎన్నికల సమరం నేటితో తుది ఘట్టానికి చేరుకుంది. గ్రామాల్లో రాజకీయ ఉత్కంఠ తారాస్థాయికి చేరగా పోలింగ్‌కు అవసరమైన అన్ని ఏర్పాట్లు అధికారులు పూర్తి చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. సర్పంచ్ పీఠం ఎవరి వశం అవుతుందన్న ఉత్కంఠ అభ్యర్థుల్లో స్పష్టంగా కనిపిస్తోంది. చివరి క్షణం వరకు ప్రచారంలో పాల్గొన్న అభ్యర్థులు, నేడు ఓటర్ల తీర్పు కోసం ఎదురుచూస్తున్నారు. గెలుపు ఎవరిదో తేలే సమయం కావడంతో గ్రామాల్లో ఆసక్తి నెలకొంది.

**ఎన్నికలకు అంతా సిద్ధం..**

ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పోలింగ్ సిబ్బందిని నియమించారు. బ్యాలెట్ బాక్స్‌లు, ఓటింగ్ సామగ్రి ఇప్పటికే పోలింగ్ కేంద్రాలకు చేరాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

**ఓటర్లే కీలకం..**

ప్రజాస్వామ్య పండుగగా భావించే ఈ ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకమని అధికారులు భావిస్తున్నారు. ఓటర్లు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరుతున్నారు. సర్పంచ్ గిరి ఎవరికో.. గ్రామ అభివృద్ధికి కీలకఓటర్ల తీర్పుతోఅదృష్టం ఎవరి వైపు మొగ్గుతుందో, గెలుపు కిరీటం ఎవరి శిరస్సు అలంకరిస్తుందో మరి కొద్ది గంటల్లో తేలనుంది. అదృష్టవంతులు ఎవరనేది బయటపడనుండగా మండల వ్యాప్తంగా 28 గ్రామ పంచాయతీలలో 39269 మంది ఓటర్లు ఉన్నారు.256 పోలింగు స్టేషన్లలో 19196 మంది పురుషులు,20072 మంది మహిళలు తమ తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

# ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యంగా ఉండొద్దు

– జిల్లా కలెక్టర్ హైమావతి హెచ్చరిక



**చిన్నకోడూరు, డిసెంబర్13,(ప్రజా జ్యోతి):-** ఎన్నికల విధులకు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా విధులకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ హైమావతి స్పష్టం చేశారు. విధులకు కాని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన లంచ్ ఏర్పాట్లపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బందికి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన భోజనంతో పాటు సమయపాలన పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు.

# పార్టీలు వేరైనా ప్రచారాలు వేరైనా

సేద తీరేది ఒకే చోట – స్థానిక ఎన్నికల్లో వినూత్న దృశ్యం





**కొమురవెల్లి, డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల వేడి మండల కేంద్రంలో జోరుగా కొనసాగుతున్న వేళ, కొమురవెల్లిలో ఒక వినూత్న సన్నివేశం చోటుచేసుకుంది. పార్టీలు వేరైనా, ప్రచార శైలులు వేరైనా, అలసట తీర్చుకునే వేళ మాత్రం అభ్యర్థులు, కార్యకర్తలు ఒకే చోట చేరి సేద తీరడం గమనార్హంగా మారింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇంటింటా ప్రచారాలు, సమావేశాలు, నినాదాలతో బిజీగా ఉన్న అభ్యర్థులు ప్రచారం ముగిసిన అనంతరం ఒకే ప్రదేశంలో కలుసుకుని పరస్పరం పలకరించుకోవడం స్థానికులకు ఆకట్టుకునే దృశ్యంగా కనిపించింది. రాజకీయ భేదాలు ఉన్నప్పటికీ, వ్యక్తిగత స్నేహాలు, గ్రామీణ ఐక్యత ఇంకా నిలిచివున్నాయని ఈ సంఘటన చాటి చెప్పింది. ఎన్నికల పోరు ఉత్కంఠభరితంగా సాగుతున్నా, గ్రామీణ సంస్కృతి, పరస్పర గౌరవం కొనసాగుతుండటంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎన్నికల సమరంలో ఇలాంటి దృశ్యాలు ప్రజాస్వామ్యానికి మరింత అందాన్ని చేకూరుస్తున్నాయని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.

# రెండవ విడత పోలింగ్‌కు సర్వం సిద్ధం





**మిరుదొడ్డి, డిసెంబర్ 13, ( ప్రజాజ్యోతి ) :** స్థానిక సంస్థల రెండో విడత పోలింగ్ కు అధికారులు సర్వం సిద్ధం చేశారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గంలోని మిరుదొడ్డి, తొగుట, దుబ్బాక మండలాల్లోని అన్ని గ్రామ పంచాయతీలకు పోలింగ్ సామాగ్రిని తరలించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రేపు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సర్పంచ్ ఎన్నికలు కొనసాగుతాయని ఆర్డిఓ సదానందం వెల్లడించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేసే విధంగా ,పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు చేశామని తెలిపారు. ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

# ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా నూతన డివిజన్‌లు

– పటాన్ చెరు కేంద్రంగా జోనల్ కార్యాలయం

– జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కరన్‌ను కోరిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని జిహెచ్ఎంసి డివిజన్ ల విభజన ప్రక్రియను జనాభా మరియు ఓటర్ల ప్రాతిపదికన చేపట్టాలని.. పటాన్ చెరు కేంద్రంగా జోనల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని బల్దియా కమిషనర్ ఆర్ వి కర న్ ను పటాన్ చెర్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ లోని బల్దియా కార్యాలయంలో కమిషనర్ ని కలిసి నూతన డివిజన్ ల ఏర్పాటుపై అభ్యంతరాలను నివేదిక రూపంలో అందించారు. ఈ సందర్భంగా ప్రజలు, పుర ప్రముఖులు, మాజీ ప్రజా ప్రతినిధుల నుండి వచ్చిన అభ్యంతరాలను, సలహాలను కమిషనర్ కు వివరించారు. ప్రధానంగా అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో లక్ష 20 వేలకు పైగా ఓటర్ లు,రెండు లక్షల జనాభా నివసిస్తుందని తెలిపారు. పాత అమీన్ పూర్ మండలం, అమీన్ పూర్ మున్సిపల్ కలిపి కేవలం రెండు డివిజన్ లను మాత్రమే ఏర్పాటు చేశారని.. పరిపాలన వికేంద్రీకరణ, సౌలభ్యం కోసం కిష్టారెడ్డి పేట, బీరంగూడ, అమీన్ పూర్, పిజిఆర్ కాలనీల పేరిట 30 వేల ఓటర్లకు అనుగుణంగా నాలుగు డివిజన్ ల ఏర్పాటు చేయాలని సూచించారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో తెల్లాపూర్, ముత్తంగి డివిజన్ లను ఏర్పాటు చేశారని.. వీటి పరిధిలో గల రెండు పడక గదుల ఇళ్ళ సముదాయాల ఓటర్లకు అనుగుణంగా నాలుగు డివిజన్ లు తెల్లాపూర్, వెలిమల, కొల్లూరు, ముత్తంగి పేరుతో నాలుగు డివిజన్ ల ను ఏర్పాటు చేయాలని కోరారు. తెల్లాపూర్ పరిధిలోని 450 గృహాలు ప్రస్తుతం భారతీ నగర్ డివిజన్ పరిధిలో ఉన్నాయని.. వీటిని తిరిగి తెల్లాపూర్ డివిజన్ లో కలపాలని కోరారు. ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు అందుబాటులో ఉండే విధంగా పటాన్ చెరు కేంద్రంగా జోనల్ కార్యాలయం సైతం ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కమిషనర్.. అభ్యంతరాలను, సలహాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు.

# నా ఊరే నాకు ప్రాణం నా ఊరే నాకు సర్వసం

– ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం

– కొమురవెల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి సార్ల భానుప్రియ సురేష్





**కొమురవెల్లి డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి)** కొమురవెల్లి గ్రామ ప్రజలకు సేవ చేసుకునేందుకు ఎన్నికల్లో పోటీ చేయడం జరుగుతుందని గ్రామ ప్రజలు నాకు ఒకసారి అవకాశం ఇస్తే ఐదేళ్లపాటు గ్రామ ప్రజలకు రుణపడి ఉండి సేవ చేస్తానని కొమురవెల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిసార్ల భానుప్రియ సురేష్ అన్నారు శనివారం రోజు గ్రామస్తులతో కలిసి ఇంటింటా ప్రచారం చేపట్టారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యంగా ముందుకు రావడం జరిగిందని గ్రామ ప్రజలు ఆశీర్వదించి ఒకసారి అవకాశాన్ని ఇస్తే ఐదు సంవత్సరాల పాటు ప్రజలకు సేవ చేస్తానని ఊరి గ్రామ అభివృద్ధికి తోడ్పడి ముందుకు తీసుకెళ్తానని అన్నారు ప్రజలకు సేవ చేయాలని లక్ష్యంతో మీ ముందుకు రావడం జరిగిందని మీ ఆశీర్వాదంతో నాకు ఓటు వేసి గెలిపిస్తే గ్రామ ప్రజల రుణం తీర్చుకుంటానని గ్రామంలో ఏ సమస్య ఉన్న సమస్యలు నెరవేర్చడానికి కృషి చేస్తానని అన్నారు కొమురవెల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దాలని అంతేకాకుండా యువత కోసం స్పోర్ట్స్ సదుపాయం చదువుకునేందుకు గ్రంథాలయం ఏర్పాటు చేస్తానన్నారు గ్రామ అభివృద్ధి యువతతోనే సాధ్యమవుతుందని అలాంటి నన్ను మీరందరూ ఆదరించి కత్తెర గుర్తుపైన ఓటేసి గెలిపించాలన్నారు అంతేకాకుండా రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రైతు కల్లాలను కూడా ఏర్పాటు చేస్తానన్నారు మీరు వేసే ఓటు ఎంతో అమూల్యమైందని మీ ఓటు అమ్ముకోకుండా గ్రామాన్ని అభివృద్ధి చేసే నాయకునికి ఆలోచించి ఓటు వేయాలని ఆయన కోరారు కొమురవెల్లి గ్రామ ప్రజలంతా ఆలోచించి నన్ను మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు.






# నేడు తేలిపోనున్న సర్పంచ్ అభ్యర్థుల భవితవ్యం

- తొగుట మండలంలో మలిదశ పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం
- సర్పంచ్ బరిలో 17 గ్రామ పంచాయతీలకు 58 మంది అభ్యర్థులు పోటీ
- 152 వార్డులకు బరిలో 365 మంది అభ్యర్థులు
- ఎల్లారెడ్డిపేట గ్రామ సర్పంచ్ పదవికి అత్యధికంగా ఆరుగురు అభ్యర్థులు పోటీ
- ఉదయం 7 గంటలనుండి మద్యాన్నం ఒంటి గంట వరకు పోలింగ్
- 2 గంటల నుండి కౌంటింగ్, సాయంత్రం వరకు పలితాలు వెల్లడి

**తొగుట డిసెంబర్ 13,(ప్రజాజ్యోతి):-** మలి విడత పంచాయతీ పోరుకు తొగుట మండలంలో రంగం సిద్ధమైంది. ఆదివారం జరిగే పోలింగ్‌కు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రెండో దశ పంచాయతీ పోలింగ్ ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ముగించి 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు మొదలు పెట్టి, సాయంత్రం 7 గంటల లోపు పలితాలు వచ్చే అవకాశం ఉంది. మెజారిటీ ఓట్లు సాధించిన అభ్యర్థిని సర్పంచ్ గా అధికారులు ప్రకటించిన అనంతరం అదేరోజు ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహిస్తారు. ఓటు హక్కు ఉన్న వారు పోలింగ్ కేంద్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన 18 గుర్తింపు కార్డుల్లో ఏ ఒక్కటి చూపినా ఎన్నికల అధికారులు ఓటు వేయడానికి అవకాశం ఇస్తారు.

**సర్పంచ్ బరిలో 58 మంది అభ్యర్థులు**

తొగుట మండలంలోని 17 గ్రామ పంచాయతీలలో 58 మంది అభ్యర్థులు పోటీ చేస్తుండగా ఆదివారం వారి భవితవ్యం తేలనుంది. మండలంలోని బండారుపల్లి గ్రామంలో కోల వెంకటస్వామి, నీల మల్లయ్య, గుంటి యాదగిరి, కోల యాదగిరి గౌడ్, ఎల్.బంజేరుపల్లి గ్రామంలో అల్వాల కృష , పిట్ల నర్సింలు, రాచకొండ మంజుల, చందాపూర్ లో బెజగామ కిష్టవ్వ, చందా లావణ్య, చందా సత్తవ్వ, గణపురం లో ఆక్కం స్వామి, గంగసాని రాజు, గోవర్ధనగిరి లో నక్క సమీరా, గడ్డం మహాలక్ష్మి, కె.రాణి, నంట స్నేహిత, గుడికందుల లో భూరెడ్డిగారి జ్యోతి, కన్నయ్యగారి లక్ష్మి, మల్లుగారి అనిత, నెవురి పద్మ, కాన్గల్ లో దోమల కొమురయ్య, ఐలిగొండ చంద్రశేఖర్ గౌడ్, పిట్ల సత్తయ్య, లింగంపేట లో గొడుగు జయవ్వ, గొడుగు యాదవ్వ, సాన మమత, సంకుర్తి వనజ, లింగాపూర్ లో వర్దపల్లి నరసింహారెడ్డి, సప్పేట భూపాల్ రెడ్డి, గాంధారి లత, సూరంపల్లి సాయిలు, వర్దపల్లి రాజిరెడ్డి, పెద్దమాసాంపల్లి లో కూచి మహిపాల్ రెడ్డి, కుక్కునూరుపల్లి రమేష్, పన్యాల ప్రవీణ్ కుమార్, రాంపూర్ లో లచోళ్ళ రమేష్, లచోళ్ళ రవీందర్, జంగిటి బిక్షపతి, తొగుట లో కుర్మ శ్వేత, పాగాల శోభారాణి, పబ్బతి లావణ్య, వెంకట్రాముల అనూష, తుక్కాపూర్ లో మాష్టి కళావతి, నేవురి రాజమణి, వరదరాజుపల్లి లో ఏర్వ గోపాల్ రెడ్డి, కే.దేవయ్య, వెంకట్రావుపేట లో బండారి కవిత, పాల కలమ్మ, ఎల్లారెడ్డిపెట లో గంటా రవీందర్, నర్మేట రాజు, రాయపురం రమేష్, మన్నే రాజారాం, మన్నే సుగుణవ్వ, మన్నే ఎల్లయ్య, జప్తిలింగారెడ్డిపల్లి గ్రామంలో సంద రవి, బక్క కనకయ్య, కోదండ భూపాల్, సింగాటం రవీందర్ లు బరిలో ఉన్నారు. మండలంలోని గ్రామాల్లో 152 వార్డులు ఉండగా 365 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు.

**నేడు తేలనున్న అభ్యర్థుల భవితవ్యం**

ఆదివారం జరిగే రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యుల భవితవ్యం తేలనుంది. గత కొన్ని రోజులుగా గ్రామాల్లో ఓటర్లను కలిసి సర్పంచ్ గా గెలిస్తే చేయబోయే అభివృద్ధి పనులను వివరిస్తూ ఇంటింటికి తిరిగి ఓటర్లను అభ్యర్థించారు. కొన్ని చోట్ల ఓటర్లను మచ్చిక చేసుకోవడానికి తాయిలాలు అందించారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఒక్కో అభ్యర్థి ఒక్కో విధంగా ప్రచారం నిర్వహించినప్పటికీ సీసీ రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సౌకర్యం, ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అర్హులకు అందజేస్తామని తెలపడంతో పాటు నిరుపేదలకు ఆపద సమయంలో ఆదుకుంటామని, ఆడపిల్లల పెళ్ళిళ్ళకు పూస్తే మట్టెలు కానుకగా ఇస్తామని, గ్రామంలో ఎవరికైనా ఆడబిడ్డ పుడితే అయిదు వేల వరకు ఫిక్స్ డిపాజిట్ బాండ్ అందిస్తామంటూ పలు రకాలుగా హామీలు ఇస్తూ ఓటర్లను ఆకట్టుకొనే ప్రయత్నం చేశారు. గ్రామాల్లో ఓటర్లుగా ఉండి ఉద్యోగ రీత్యా, వలస కార్మికులు గా, వ్యాపార రీత్యా జిల్లా కేంద్రంల్లో గాని హైదరాబాద్ నగరంలో గాని స్థిరపడ్డ ఓటర్లకు ఫోన్ చేసి గ్రామానికి వచ్చి ఓటు వేసి తమను ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై మధ్యానం ఒంటి గంటకు ముగిసిన వెంటనే సాయంత్రం పలితాలు వస్తుండడంతో గ్రామంలో ఓటర్లతో పాటు సర్పంచ్, వార్డు సభ్యులకు ఎంతో ఉత్కంఠ రేపుతోంది. ఏది ఏమైనప్పటికీ ప్రచారాలు, ప్రలోభాలు ఎన్ని ఉన్నా గ్రామానికి నిస్వార్థంగా సేవలు అందించి గ్రామ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువయ్యేలా చేసే నాయకులనే ఎన్నుకోవడం ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందని ఓటర్లు గ్రహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# పంచాయతీ ఎన్నికల్లో విలక్షణమైన తీర్పునిచ్చిన అలిరాజపేట ఓటర్లు

– కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 50 ఏళ్ల రాజకీయ జీవితాన్ని కుప్పకూల్చిన వైనం



**గజ్వేల్ డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి):** జగదేవ్ పూర్ స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గురువారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో జగదేవ్ పూర్ మండల పరిధిలోని అలిరాజపేట గ్రామ ఓటర్లు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నాయకుడిని ఓడించి బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకుడికి పట్టం కట్టి విలక్షణమైన తీర్పునిచ్చారు. ఈ క్రమంలో జనరల్ స్థానమైన అలి రాజపేట గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నిక సర్వత్ర చర్చనీయాంశమయ్యింది. సర్పంచ్ అభ్యర్థులుగా ప్రధాన పార్టీల నుంచి అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుదారుడు మొగిలి జనార్దన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నుంచి బీసీ సామాజిక వర్గానికి చెందిన రాచమల్ల ఎల్లేష్ లు ఎన్నికల బరిలోకి దిగారు. కాగా రాజకీయంగా సుదీర్ఘ అనుభవం ఉన్న సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మొగిలి జనార్దన్ రెడ్డి గతంలో రెండు దశాబ్దాలుగా గ్రామానికి సర్పంచ్ గా ఒక పర్యాయం ఎంపీటీసీగా మండల సహకార బ్యాంకు చైర్మన్ గా ఇటీవల ఉమ్మడి మెదక్ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గా పదవులు నిర్వహించారు. ఇకపోతే వామపక్ష భావాలు గల రాచమల్ల ఎల్లేష్ పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ తెలంగాణ ఉద్యమ నాయకుడిగా బిఆర్ఎస్ పార్టీ నాయకుడుగా మాత్రమే గుర్తింపు ఉంది. ఈ క్రమంలో ఇరు పార్టీల అభ్యర్థులు నామినేషన్ల దాఖలు తర్వాత ఎన్నికల ప్రచారపర్వం ప్రారంభించి తమ తమ ప్రచారాన్ని హోరెత్తించారు. ఆయా పార్టీల అభ్యర్థులు పథకం ప్రకారం అన్ని రకాలుగా ఓటర్లను ఆకట్టుకున్నారు. నువ్వా నేనా అన్న రీతిలో సాగిన ప్రచారంలో ఓట్ల పోలింగ్ అనంతరం అంచనాలను తారుమారు చేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాచమల్ల ఎల్లేష్ 430 భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మొగిలి జనార్దన్ రెడ్డిని ఓడించారు. ఈ నేపథ్యంలో అనూహ్యమైన రీతిలో అల్లిరాజపేట సర్పంచిగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాచమల్ల ఎల్లేష్ గెలుపొందడం గజ్వేల్ నియోజకవర్గ స్థాయిలో చర్చనీ అంశమైందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఉంగరం గుర్తుకు ఓటు వేసి మరోసారి ఆశీర్వదించండి

– ఇంటింటి ప్రచారంలో అభ్యర్థి కరంట్ రాజగౌడ్



**కొల్చారం (ప్రజాజ్యోతి) డిసెంబర్ 13:** ఉంగరం గుర్తుకు ఓటెసి అత్యధిక మెజారిటీ తో రెండోసారి ఆశీర్వదించాలని కొల్చారం బిఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థి కరెంటు రాజాగౌడ్, మాజీ సర్పంచ్ ఉమా రాజా గౌడ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని మూడో విడత ఎన్నికలు జరగనున్న కొల్చారంలో నాల్గవ రోజు శనివారం ఇంటింటికి తిరుగుతూ ఆప్యాయంగా పలకరిస్తూ... చేసిన అభివృద్ధి పనులను తెలుపుతూ బి ఆర్ఎస్ పార్టీ తరపున మరోసారి అవకాశం ఇచ్చినందున ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఇంటింటి ప్రచారంలో వార్డు సభ్యుల అభ్యర్థులు ఎర్రోళ్ల శ్రీనివాస్, కోరంపల్లి గోపి, ఎండుగుల అంజనీపుత్ర కృష , మంగళ సిద్దు, చింతల కృష , వనమాల శ్రీధర్, సాతెల్లి షేకులు, నీరుడి శివయ్య, వల్లె కిరణ్, గడ్డం యాదగిరి, దుర్గా ప్రసాద్ గౌడ్, ఆశమొల్ల సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్, నింగోళ్ల చెన్నయ్య, చౌరీ గారి చిన్న రాములు, చౌరీ గారి భాస్కర్, పాండ్ర వెంకటేశం, శ్రీనివాస్, లంబాడి శ్రీనివాస్, అర్కెల నాగయ్య, గ్యాస్ కృష , నేరెళ్ల చంటయ్య, ఆశన్న గారి ఆంజనేయులు, సొసైటీ చైర్మన్ మనోహర్, గుండు లక్ష్మి నారాయణ,దోమకొండ సత్యనారాయణ, బొల్లి శేఖర్, ముత్యం అనిల్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## నిస్వార్థంతో 'గ్రామ అభివృద్దే.. నా ధ్యేయం

– సర్పంచ్ అభ్యర్థి దొంతుల యాదగిరి గౌడ్

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** ఖాజీపేట గ్రామాన్ని నిస్వార్థంతో అన్ని విధాలా అభివృద్ధి చేసి, సమస్యలు లేని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి దొంతుల యాదగిరి గౌడ్ గ్రామా ప్రజలకు హామీ ఇచ్చారు. మీ అమూల్యమైన ఓటును కత్తెర గుర్తుకు వేసి, తనను ఆశీర్వదించి ఒక అవకాశం కల్పిస్తే, గ్రామాభివృద్ధికి పాటుపడతానని ఆయన కోరారు. సర్పంచ్‌గా గెలిస్తే అధికార పార్టీ సహకారంతో గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు, వృద్ధులకు/వితంతువులకు ఆసరా పెన్షన్లు, గ్రామంలోని ప్రతి వీధికి సిమెంట్ రోడ్డు, గ్రామ రక్షణ కోసం సీసీ కెమెరాల ఏర్పాటు, మెరుగైన పారిశుధ్యం, ఎస్సీ కమ్యూనిటీ హాల్, అన్ని సౌకర్యాలతో కూడిన నూతన పాఠశాల భవనం నిర్మాణం, ప్రస్తుత పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణం, పాడి పశువుల దాహార్తిని తీర్చేందుకు నీటి తొట్ల ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు ఆదరించి 'కత్తెర' గుర్తుకు ఓటు వేయాలని మరోమారు కోరారు.

# 45 కోట్లతో నస్కల్‌లో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ శంకుస్థాపన

**– పరిగి నియోజకవర్గ అభివృద్ధికి మరో కీలక అడుగు – 200 మందికి శిక్షణ – పెద్ద కంపెనీలతో ఒప్పందాలు : మంత్రి వివేక్ వెంకటస్వామి**





**పరిగి, డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి) :** పరిగి నియోజకవర్గంలోని నస్కల్ గ్రామంలో 45 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటిసి-ఐటిఐ) భవనానికి రాష్ట్ర గనులు, కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించి యువతకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనతో ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అదే క్రమంలో పరిగి నియోజకవర్గానికి నస్కల్ వద్ద 45 కోట్లతో ఏటిసి భవనాన్ని నిర్మిస్తున్నామని చెప్పారు. రెండు ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ కేంద్రంలో అన్ని రకాల ఆధునిక టెక్నాలజీ కోర్సులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఒకేసారి సుమారు 200 మంది విద్యార్థులకు శిక్షణ అందించడంతో పాటు, శిక్షణ పూర్తయిన అనంతరం ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం పెద్ద పెద్ద కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నట్లు వెల్లడించారు. సమీపంలోని లగచర్ల పారిశ్రామిక వాడల్లో పనిచేసే అవకాశం కూడా విద్యార్థులకు లభిస్తుందని అన్నారు.

భవిష్యత్తులో నైపుణ్యం కలిగిన యువతకు మంచి ఉపాధి అవకాశాలు ఉంటాయని పేర్కొంటూ, ఇలాంటి అవకాశాలను ఉపయోగించుకుని తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ కళాశాలల్లో చేర్పించి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని సూచించారు. పరిగి నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని, రోడ్లు, రవాణా సౌకర్యాలు మెరుగుపడుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి చొరవతో నియోజకవర్గంలో ప్రత్యేక అభివృద్ధి జరుగుతోందని ప్రశంసించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని అభివృద్ధి పరిగి నియోజకవర్గంలో జరుగుతోందంటే దానికి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి కృషే ప్రధాన కారణమని మంత్రి తెలిపారు. ఇలాంటి నాయకులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చి నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. భవిష్యత్తులో పరిగి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రస్తుతం అప్ప జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు నాలుగు లైన్ల రహదారి, వికారాబాద్%--%షాద్‌నగర్ పట్టణాలకు నాలుగు లైన్ల రహదారి అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. అదేవిధంగా ఓఆర్ఆర్ నుంచి లగచర్ల వరకు రేడియల్ రోడ్డు పూర్తి చేసి అధునాతన రోడ్డు సౌకర్యాలు కల్పిస్తామని, త్రిపుల్ ఆర్ రహదారి తెలంగాణలో మరో నూతన శకానికి నాంది పలుకుతుందని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న రైల్వే లైన్ కూడా త్వరలోనే రానుందని వెల్లడించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి జూట మాటలు నమ్మొద్దు

**– సర్పంచ్ ఎన్నికలలో బిఆర్ఎస్‌కు అభ్యర్థులే లేరు**
**– కార్యకర్తలకు స్వేచ్ఛ ఇచ్చాం**
**– ఒక గ్రామంలో ఇద్దరు కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ చేశారు**
**– మనోహర్ రెడ్డి నాయకత్వాన్ని పల్లె ప్రజల స్వాగతించారు**
**– డిసిసిబి జిల్లా అధ్యక్షుడు దారాసింగ్**



**తాండూరు డిసెంబర్ 13 ప్రజాజ్యోతి :** తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి జూటకోరి మాటలు ఎవరు కూడా నమ్మరని వికారాబాద్ జిల్లా డీసీసీబీ అధ్యక్షుడు దారాసింగ్ గుర్తు చేశారు. శనివారం రోజు తాండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజా భవన్)లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమయంలోపై విదంగా స్పందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫస్ట్ పేజ్‌లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచులు అత్యధికంగా గెలుపొందారనే వాస్తవాలనే తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడామని చెప్పారు. విదేశాలకు తిరిగే అలవాటుతో కార్యకర్తలను కూడా మర్చిపోయి ఎవరు బిఆర్ఎస్ ఎవరు కాంగ్రెస్ కూడా తెలియని దీనస్థితిలో ఉన్నారని విమర్శించారు. శుక్రవారం రోజు విలేకరుల ముందు ఇష్టానుసారంగా మాట్లాడి గొప్పలు చెప్పుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేగా గెలుపొంది తల్లి లాంటి పార్టీకే వెన్నుపోటు పొడిచి బిఆర్ఎస్ కండువా కప్పుకొని కాంగ్రెస్‌నే విమర్శిస్తారా అంటూ ప్రశ్నించారు. ముమ్మటికి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులే అత్యధికంగా గెలుపొందారని దీనికి ఎక్కడైన నిరూపించుకోవడానికి సిద్ధమన్నారు. నోటికి వచ్చిన మాటలు మాట్లాడి ప్రభుత్వాన్ని విమర్శించడం సబబు కాదన్నారు. తాండూరు ఎమ్మెల్యేగా గత రెండు సంవత్సరాలుగా ఎన్నో సంక్షేమ పథకాలతో పాటు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత మాకే దక్కుతుంది అన్నారు. రాయలసీమ రాజకీయాలు చేసింది నువ్వు కాదా అంటూ గుర్తు చేశారు. మా ఎమ్మెల్యేకు పల్లెటూరు ప్రజలే బంధువులని మీకు రాయలసీమ బంధుత్వం ముందేమో చూసుకోవాలన్నారు. ఈ సమయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగప్ప, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జర్నప్ప, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుపాకుల అనిల్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు నయ్యూమ్ (ఆప్పు), తదితరులు ఉన్నారు.

# రెండవ విడత ఏడు మండలాలలో ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

**– ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలి – ప్రలోభాలకు లోను కాకుండా సరైన వ్యక్తిని ఎన్నుకోండి – జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి) :** రెండవ విడత గ్రామ పంచాయతి ఎన్నికలు 7 మండలాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. శనివారము కల్లెక్టరేట్ ఆవరణలో స్థానిక మీడియా తో మాట్లాడుతూ 175 గ్రామ పంచాయతీలకు1520 వార్డ్‌స్‌కు ఎన్నికలు జరుగు తాయని, వాటిలో కొన్ని ఏకగ్రీవం అయినవని తెలిపారు. ఓటింగ్ సమయము ఉదయం 7 .00 గంటలకు మొదలవుతుంది, కులం మతం, జాతి వివక్ష చూపకుండా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఓటు హక్కు వినియోగించుకోవా లని తెలిపారు. ప్రజా స్వామ్యం వ్యవస్థలో ఓటర్లు తమ ఓటును దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చేసుకుంటేనే నిజమైన ప్రజాస్వామ్యం నిలుస్తుందని, గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి ఒక్కరికి లభించిన విలువైన హక్కు మాత్రమే కాకుండా, ఒక గొప్ప బాధ్యత అని అన్నారు. ఓటు వేయక పోవడం ఒక రకమైన తప్పని, ఓటు అనేది కేవలం ఒక గుర్తుకే వేయడం కాదని,అది మన భవిష్యత్తును నిర్ణయించే శక్తివంతమైన ఆయుధం, దాన్ని దుర్వినియోగం కాకుండా సద్వినియోగం చేసుకున్నప్పుడే ఓటుకు విలువ ఉంటుందన్నారు. డబ్బు, మద్యం, బహుమతులు లేదా ఇతర ప్రలోభాలకులోను కాకుండా ఓటును వినియోగించుకోవాలని తెలిపారు.

# దేవేందర్ నగర్‌ను డివిజన్‌గా ఏర్పాటు చెయ్యాలి

**దేవేందర్ నగర్ పరిసర బస్తీ నాయకుల ఆధ్వర్యంలో కున శ్రీశైలం గౌడ్‌కు, జోనల్ కమిషనర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేత..**




**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 13(ప్రజా జ్యోతి) :** జిహెచ్ఎంసి వార్డుల పెంపు, పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఇటీవల హైదరాబాద్ ను అనుకోని ఉన్న మున్సిపాలిటీలను జిహెచ్ఎంసిలో విలీనం చేసుకొని జిహెచ్ఎంసి 150 నుండి 300 వరకు డివిజన్లుగా ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక ప్రాథమిక గెజిట్ ను విడుదల చేసింది. జిహెచ్ఎంసి నూతన డివిజన్లో ఏర్పాటులో భాగంగా మహాదేవపురం 277గా పేరు ప్రకటించగా, ఈ ప్రకటనపై మహాదేవపురం స్థానంలో దేవేందర్ నగర్ 277 డివిజన్ పేరు మార్చుతూ ప్రకటించాలని కోరుతూ శనివారం దేవేందర్ నగర్, సమీప బస్తిల, కాలని ప్రజలు, జేఏసీ నాయకులు కలిసి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కు, కూకట్పల్లి జోనల్ కమిషనర్ కార్యాలయంలో వినతి పత్రలు అందజేశారు.

ఎన్నో కాలనీలను అలుముకొని ఎక్కువ జనసాంద్రత, కలిగి ఉండడం కుత్బుల్లాపూర్ తహసీల్దార్ కార్యాలయం కూడా ఉండడం దాదాపు 30 సంవత్సరాల క్రితమే దేవేందర్ నగర్ ఏర్పాటు కావడం జరిగింది కావున దేవేందర్ నగర్ పేరుతో 277డివిజన్ గా మార్చాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ నగర్ జేఏసీ అధ్యక్షులు పీట్ల మల్లేష్, నాయకులు విట్టల్, పూలమ్మ రెడ్డి, చెట్ల వెంకటేష్, ప్రసాద్ రెడ్డి, మహేష్, ఆర్ గణపతి, సంధ్యరెడ్డి, డాన్ శ్రీను, పేస్టు లక్ష్మయ్య, భాస్కర్, హనుమంత్ నాయక్, జర్నలిస్ట్ పాండు ముదిరాజ్, అంబదాస్, లక్ష్మి, జాంగిర్, రాము, శ్రీకాంత్ రెడ్డి, పీట్ల మధు, శివప్ప, నవీన్, హుస్సేన్, రాజు, భవాని పలు బస్తిలు, కాలానివాసులు పాల్గొన్నారు.

## నాగారం పరిధిలో ఎన్నికల ఫీల్డ్ వెరిఫికేషన్ కొనసాగింపు



**కీసర/డిసెంబర్/13 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, రాబోయే ఎన్నికలను పారదర్శకంగా, స్వేచ్ఛాయుతంగా, న్యాయసమ్మతంగా నిర్వహించేందుకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా ఫీల్డ్ వెరిఫికేషన్ కార్యక్రమం గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్, నాగారం సర్కిల్‌లో కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, సూపర్వైజర్లు, బూత్ లెవల్ అధికారులు వార్డు వారీగా పర్యటిస్తూ ఓటర్ల జాబితాను పరిశీలిస్తున్నారు. కొత్త ఓటర్ల నమోదు, అర్హత కోల్పోయిన మరియు మృతుల పేర్ల తొలగింపు, చిరునామా మార్పులు, ద్వంద్వ ఓటర్ల గుర్తింపు వంటి అంశాలపై దృష్టి సారిస్తున్నారు. పోలింగ్ కేంద్రాల స్థానం, పరిధి సరిహద్దులు, మౌలిక వసతుల లభ్యతపై తనిఖీలు జరుగుతున్నాయి. నాగారం సర్కిల్ %జుజూష్ట్రం% ఎస్. భాస్కర్ రెడ్డి క్షేత్రస్థాయిలో పర్యటించి, %ఔఉంరీ% ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి ఓటరు పూర్తి సహకారం అందించాలని, అవసరమైన వివరాలను సరైన ఆధారాలతో సమర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ఫీల్డ్ వెరిఫికేషన్‌లో నలుగురు సూపర్వైజర్లు నలభై నాలుగు %ఔఉంరీ% పాల్గొంటున్నారు.

## ఎన్నికల విధుల పట్ల పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**– శంషాబాద్ డిసిపి బి.రాజేష్**



**తలకొండపల్లి డిసెంబరు13 (ప్రజాజ్యోతి) :** ఎన్నికల బందోబస్తు విధుల్లో పోలీసు సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని శంషాబాద్ డిసిపి బి.రాజేష్ అన్నారు.రెండో విడత ఎన్నికల సందర్భంగా శనివారం తలకొండపల్లి మండల కేంద్రంలోని దేవకి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీసు సిబ్బందిని ఉద్దేశించి శంషాబాద్ డిసిపి బి.రాజేష్ మాట్లాడుతూ... బందోబస్తు విధుల్లో పాల్గొనే ప్రతి పోలీస్ నిర్లక్ష్యం వహించకుండా,పూర్తి అంకితభావం,క్రమశిక్షణతో తమ బాధ్యతలను నిర్వహించాలని ఆయన అన్నారు.ఎన్నికల విధుల నిర్వహణపై పోలీసు సిబ్బందికి అవగాహన కల్పించారు.ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతలను కాపాడడంలో పోలీస్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమన్నారు.బందోబస్తు విధుల్లో పాల్గొనే ప్రతి పోలీస్ నిర్లక్ష్యం వహించకుండా,పూర్తి అంకితభావం,క్రమశిక్షణతో తమ బాధ్యతలను నిర్వహించాలన్నారు.ఎన్నిక ప్రక్రియ పూర్తయ్యే వరకు కేటాయించిన విధులు,ప్రాంతాలను వదలవద్దన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను క్రమపద్ధతిలో ఉంచాలని సూచించారు.అనుమతిలేని వ్యక్తులను,ఓటరు కానీ వారిని పోలింగ్ కేంద్రం పరిసరాల్లోకి రానివ్వొద్దన్నారు.100 మీటర్ల పరిధిలో ఆంక్షలు పటిష్టంగా అమలు చేయాలన్నారు.ఓటర్లు సెల్ ఫోన్స్,ఎలక్ట్రానిక్ వస్తులు ఏమైనా వెంట తెస్తున్నారా అనేదానిపై నిఘా ఉంచాలన్నారు.ప్రతి పోలీస్ అధికారి,ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.విధుల నిర్వహణలో సిబ్బందికి ఏవైనా ఇబ్బందులు లేదా ఆకస్మిక సమస్యలు ఎదురైతే,వాటిని వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.వ్యక్తిగతంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని తెలిపారు.ఎన్నికలు ప్రశాంతంగా,పారదర్శకంగా జరిగేందుకు సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల భద్రత అనేది ఒక సమష్టి బాధ్యత అని,దీనిని విజయవంతం చేయడంలో సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు.కార్యక్రమంలో షాద్‌నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ,ఆమనగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జానకిరామ్ రెడ్డి ఇతర సిఐలు,తలకొండపల్లి స్థానిక ఎస్ఐలు శ్రీకాంత్,శేఖర్,మరియు ఎస్ఐలు దాదాపు 400 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు

- రానున్న ఎంపిటిసి జెడ్పిటిసి ఎన్నికల్లో మరోసారి సత్తా చాటి మండల కేంద్రంలో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం
- విలేకరుల సమావేశంలో సొసైటీ చైర్మన్ సురేందర్ రెడ్డి



**యాలాల్ డిసెంబర్ 13 ప్రజా జ్యోతి :** వచ్చే ఎంపిటిసి జెడ్పిటిసి స్థానాల్లో అత్యధిక మెజార్టీ సాధించి కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని యాలాల మండల కాంగ్రెస్ పార్టీ సొసైటీ చైర్మన్ సురేందర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని రెడ్డి కాలనీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్పంచ్ ఎన్నికల్లో మండలంలో అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు భారీ మెజర్ తో గెర్పొందించడం జరిగిందని అన్నారు. ఇది స్ఫూర్తితో రానున్న ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవడం ఖాయమని ఆయన సూచించారు.. ఏకగ్రీవమైన లక్ష్మీనారాయణపూర్ గ్రామ సర్పంచి నాగమణి కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తిగా ఆయన ఈ సందర్భంగా విలేకరులతో చెప్పారు. ఈ కార్యక్రమంలో అగ్గనూర్ ఉప సర్పంచ్ ఉప్పరి వెంకటయ్య బెన్నూర్ ఉప సర్పంచ్ రాఘవేంద్రరెడ్డి మహిపాల్ తదితరులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు

**– గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా – చెంగోల్ సర్పంచ్ మాల నర్సమ్మ**



**తాండూరు డిసెంబర్ 13 ప్రజాజ్యోతి :** నన్ను నమ్మి మీ అమూల్యమైన ఓటుతో చెంగోల్ గ్రామ సర్పంచ్‌గా గెలిపించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు అని నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ మాల నర్సమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 11న జరిగిన పంచాయతీ ఎన్నికలలో గ్రామ సర్పంచ్‌గా గెలిపించిన మీ ఆశయాన్ని నిలబెడతానని చెప్పారు. ఎన్నడు లేనివిదంగా గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని చెప్పారు. తనపై ఉన్న నమ్మకాన్ని ఇలాగే కొనసాగిస్తానని గుర్తు చేశారు. తన గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియ జేశారు.

## రెండవ విడత ఎన్నికల డీఆర్‌సీ కేంద్రాలను పరిశీలన చేసిన - జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 13(ప్రజాజ్యోతి) :** పేస్-2 ఎన్నికల పర్యవేక్షణలో భాగంగా వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, జిల్లాలోని పలు డీఆర్‌సీ కేంద్రాలను పరిశీలించారు. నవాబ్‌పేట్, మోమిన్‌పేట్, మర్పల్లి, కోట్‌పల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలోని కేంద్రాలను సందర్శించి ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా బ్యాలెట్ బాక్సుల పంపిణీ, తరలింపు, భద్రత అంశాలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా భద్రతతో, ఎలాంటి లోపాలు లేకుండా నిర్వహించాలని సూచించారు. రవాణా మార్గాల్లో బందోబస్తు, కేంద్రాల్లో పోలీస్ పహారా పటిష్టంగా ఉండాలని తెలిపారు.

## మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలి

**– "భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు**



**ఎల్బీనగర్ ప్రజాజ్యోతి ప్రతినిధి :** మహిళల స్వయం ఉపాధి ద్వారానే ఆర్థిక స్వావలంబన సాధ్యం అని రామచందర్ రావు మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు అన్నారు. గౌడ సరస్వతి సమాజంలో హ్యూమానిటీ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ కాలంశెట్టి లయ ఆధ్వర్యంలో నిర్వహించిన "సలారా ఎగ్జిబిషన్ - డెస్టినేషన్" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశాన్ని ఆత్మనిర్భర్ భారత్ దిశగా ముందుకు నడిపిస్తున్నాయని పేర్కొన్నారు. మహిళా శక్తి వికాసమే దేశ పురోగతికి బలమైన పునాది అని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మహిళల్లో వ్యాపార దృక్పథాన్ని పెంపొందించి, స్వయం ఉపాధికి కొత్త అవకాశాలు కల్పిస్తున్నాయని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు మేకల శిల్ప రెడ్డి, బిజెపి సీనియర్ నాయకురాలు పద్మ రెడ్డి, పోరెడ్డి కవిత రెడ్డి హ్యూమానిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ ప్రెసిడెంట్ బి.వరకుమార్, జనరల్ సెక్రెటరీ నీరజ, ట్రెజరర్ కాశీనాథ్, సలారా నిర్వాహకులు రాజేశ్వరి, సుమతి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల సంపూర్ణ విద్యా వికాసానికి నగరంలో పోదార్ ప్రెప్ కేంద్రం ప్రారంభం



**హైదరాబాద్, డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి) :** భారత దేశంలో అగ్రగామి విద్యా సంస్థలలో ఒకటైన పోదార్ ఎడ్యుకేషన్ నెట్వర్క్ నగరంలో కొత్త పోదార్ ప్రెప్ కేంద్రాన్ని ప్రారంభిం చినట్లు పోదార్ ప్రెప్ డైరెక్టర్ బిందు గడ్డిపట్టి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవంలో భాగంగా తల్లిదండ్రుల కోసం నిర్వహించిన 'స్క్రీన్ అండ్ స్క్రీమ్ పేరెంటింగ్' అనే వర్క్ షాప్ ను పిల్లల విద్య, అభివృద్ధి రంగంలో పేరొందిన పోదార్ ఎడ్యుకేషన్ నెట్వర్క్ ప్రెసిడెంట్, ఎర్లీ చైల్డ్ హుడ్ అసోసియేషన్ నిపుణురాలు డాక్టర్ స్వాతి పోపట్ వాట్స్ నిర్వహించినట్లు తెలిపారు. కొత్త కేంద్రం జాతీయ విద్యావిధానం-2020 స్ఫూర్తితో పాటు ఈవైఎఫ్ఎస్ (యూకే), ఈవైఎల్ఎఫ్(ఆస్ట్రేలియా) మార్గదర్శకాలను ఆధారంగా చేసుకుని, బాల్యం తొలి దశలోనే పోషణతో కూడిన, ఆసక్తిని రేకెత్తించే విద్యా వాతావరణాన్ని అందించేందుకు రూపొందిందని తెలిపారు. ఈ కేంద్రంలో ప్లే గ్రూప్(2-3 ఏళ్లు), నర్సరీ(3-4 ఏళ్లు), జూనియర్ కేజీ(4-5 ఏళ్లు), సీనియర్ కేజీ(5-6 ఏళ్లు) కోసం ప్రత్యేక ప్రోగ్రామ్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## 63వ జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణకు విజయం

**– కర్ణాటకపై ఇన్‌లైన్ హాకీ జూనియర్ బాలుర జట్టు ఘన విజయం**



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి) :** విశాఖపట్నంలో జరుగుతున్న 63వ జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ ఇన్‌లైన్ హాకీ జూనియర్ బాలుర జట్టు అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో తెలంగాణ జూనియర్ బాలుర జట్టు, కర్ణాటక జూనియర్ బాలుర జట్టును 4-1 గోల్స్ తేడాతో ఓడించి ఘన విజయం సాధించింది. తెలంగాణ జట్టు తరఫున సుశాంత్ దేశాయ్ రెండు గోల్స్ సాధించగా, ప్రణయ్ ఒక గోల్, శరత్ ఒక గోల్ నమోదు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. అలాగే రోహిత్, యానాల హర్షిత్ రెడ్డి, హరీష్, నీరజ్, ఆధిపత్, చంద్రహాస్ తదితర ఆటగాళ్లు సమన్వయంతో ఆటను ప్రదర్శించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈ విజయంతో తెలంగాణ జట్టు ఛాంపియన్‌షిప్‌లో తమ బలాన్ని మరోసారి చాటుకుంది.

# జగిత్యాల అభివృద్ధి ప్రజల కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తోంది

## - ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, డిసెంబర్ 13,ప్రజాజ్యోతి
జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ జగిత్యాల లో అతి పురాతనమైన మున్సిపాలిటీ జగిత్యాల బల్దియా.1978, 88 వరకు జగిత్యాల ఎంతో సుభిక్షంగా ఉంది.రాజకీయాల్లోకి నేను వచ్చిన తర్వాత అప్పటి సీఎం ను కోరడంతో జగిత్యాల కు మెడికల్ కాలేజీ మంజూరు చేశారు.రాష్ట్రం లో ఆరు మెడికల్ కాలేజీలు మంజూరు చేస్తే జగిత్యాల పేరు ఉండేందుకు కృషి చేశా.రాష్టంలో మొదటి అనుమతి జగిత్యాల మెడికల్ కళాశాలకు వచ్చింది. నాకున్న అనుభవం తో హెల్త్ సెక్రటరీ తో మాట్లాడి వసతులు బోధన సిబ్బంది నీ విద్యార్తుల మేలు కోసం కల్పించాను.మెడికల్ కాలేజీ ఆస్పత్రి సంపూర్ణంగా కావాలంటే రూ. 500 కోట్లు కావాలి.కాలేజీ బిల్డింగ్ కోసం రూ. 119 కోట్ల తో పనులు మొదలు పెట్టాం.2023 వరకు రూ. 60 కోట్ల తో కాంట్రాక్టర్ పనులు చేస్తే అప్పటి ప్రభుత్వం రూ.14.70 కోట్ల నిధులు మాత్రమే వచ్చాయి.నిధులు మంజూరు లేక ఇబ్బందులు అయ్యాయి.కాంట్రాక్టర్ పనులు విడిచి పారిపోయే పరిస్థితి వచ్చింది.అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి పని చేస్తే మెడికల్ కాలేజీ పూర్తి అయిన పనుల కోసం రూ. 40 కోట్లు మంజూరు చేశారు. మెడికల్ కళాశాల నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి అన్నారు.మెడికల్ స్టూడెంట్స్ ఫైనల్ ఇయర్ కు వచ్చే లోపు హాస్పిటల్ పూర్తి కావాలి.230 పడకల నూతన హాస్పిటల్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.200 కోట్లు మంజూరు చేయడం హర్షణీయం.కోరుట్ల లో ఉన్న ఆస్పత్రుల్లో వసతులు లేక జగిత్యాల ఆస్పత్రికి వస్తున్నారు కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ ముందు 30 పడకల ఆస్పత్రి బాగు చేసుకోవాలి.రోగులకు వసతులు కల్పించాలి.కోరుట్ల లో ముందు 100 పడకల ఆస్పత్రి తీసుకురా మెట్ పల్లి ఆస్పత్రి మరమ్మత్తులు చేపట్టు అని అన్నారు.కల్వకుంట్ల సంజయ్ తో కాకపోతే నా దగ్గరకు రా ముఖ్యమంత్రి,జిల్లా మంత్రి తో, ప్రభుత్వంతో మాట్లాడి అభివృద్ధి కి నిధులు ఇప్పిస్తా. కోరుట్ల పేషెంట్లు జగిత్యాల ఆస్పత్రులకు వస్తున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.జగిత్యాల నియోజకవర్గంలో 14 పల్లె దవాఖాన ఏర్పాటు చేయటం జరిగింది అని అన్నారు.రోల్లవాగు కు గేట్లు పెట్టాలంటే 52 వేల చెట్లు నాటాలి.కేంద్ర ప్రభుత్వ అనుమతులు కూడా రావాల్సి ఉంది.ఇప్పుడు గేట్లు బిగిస్తే అడవి మునిగిపోతుంది.రాజకీయాలు పక్కన పెట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పని చేస్తున్న.పేద ప్రజలకు సంక్షేమ అభివృద్ధి కోసం ప్రభుత్వం తో కలిసి పనిచేస్తున్నా.మాజీ జెడ్పి చైర్మన్ జిల్లా పరిషత్ నిధులతో జగిత్యాల మండలంలో ఎన్ని అభివృద్ధి పనులు చేశారో చెప్పాలి,సొంత గ్రామంలో ఎన్ని డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం జరిగింది చెప్పాలి. తెలంగాణ రాష్ట్రంలో అత్యదిక నిధులు జగిత్యాల కు మంజూరు అయ్యాయి అలాగే జగిత్యాల అభివృద్ధి ప్రజల కళ్లకు కట్టినట్లుగా కనబడుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం అడువాల జ్యోతి లక్ష్మణ్ గోలి శ్రీనివాస్ నాయకులు క్యాదసు నాగయ్యా చెట్పల్లి సుధాకర్ బద్దం జగన్ మోహన్ రెడి కుసరి అనిల్ పంబల రాము బోడ్ల జగదీష్ చైర్మెన్ గుమ్ముల అంజయ్య దుమాల రాజ్ కుమార్ శరత్ రావు కోరే గంగమల్లు కూతురు రాజేష్ క్యాదసు నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, డిసెంబర్ 13,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణానికి చెందిన 41 మంది లబ్దిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 12 లక్షల 54వేల రూపాయల విలువగల చెక్కులను లబ్దిదారులకు జగిత్యాల మోతే రోడ్డు పార్టీ కార్యాలయం లో పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా



సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, గోలి శ్రీనివాస్ నాయకులు క్యాదసు నాగయ్యా చెట్పల్లి సుధాకర్ బద్దం జగన్ మోహన్ రెడ్డి కుసరి అనిల్ పంబల రాము బోడ్ల జగదీష్ ఫ్ సీఎస్ ఛైర్మెన్ గుమ్ముల అంజయ్య దుమాల రాజ్ కుమార్ శరత్ రావు,కోరే గంగమల్లు ప్రభత్ సింగ్ ఠాగూర్ కూతురు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగదాలయ ఆధ్యాత్మిక బృందము ఆధ్వర్యంలో విశ్వ కళ్యాణ మహాభారత ప్రవచనములు

జగిత్యాల టౌన్, డిసెంబర్ 13,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణం లోని కరీంనగర్ రోడ్ లోని రెడ్డి కన్వెన్షన్ హాల్లో జరుగుతున్న నవాహిని క మహాభారత ప్రవచన మహా యజ్ఞం శనివారం 8 వ రోజుకు చేరింది. శృంగేరి శారదా పీఠం ఆస్థాన పండితులు, ప్రవచన నిధి బ్రహ్మశ్రీ డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి చే అద్భుతంగా సాగిపోతున్న ఈ ప్రవచన జ్ఞాన యజ్ఞం కు వచ్చే భక్తుల తో రెడ్డి కన్వెన్షన్ హాల్ కిక్కిరిసింది.ఈ 8వ రోజు కార్యక్రమానికి మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ఆధ్యాత్మికతను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని అన్నారు.తను మాట్లాడుతూ పక్క వాడి జాగా కబ్జా చేసే దుర్యోధనులు మన నిత్యజీవితంలో కూడా కనిపిస్తారని అన్నారు.ఈ 8 రోజులుగా జరుగుతున్న కార్యక్రమంలో ప్రతిరోజు జరిగే అన్న



ప్రసాద వితరణ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొని సేవలు అందిస్తున్నారు. ఈ కార్యక్రమం లో నిర్వాహకులు చెట్ల చంద్రశేఖర్,శీల శ్రీనివాస్, మార కైలాసం కోటగిరి శ్రవణ్ కుమార్, బోనగిరి రామనారాయణ, ముసి పట్ల దేవేందర్, జిల్లా ప్రభాకర్,నూనె కుమార్, మార రాజేశం, ఎర్ర అశోక్, క్యాస శేఖర్,కేఎల్ గ్రూఫ్స్ అధినేత కొండ లక్ష్మణ్, టీవీ సూర్యం,గీతా భవన్ కార్యదర్శి పాంపట్టి రవీందర్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి

జగిత్యాల టౌన్, డిసెంబర్ 13,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణం ఇందిరా భవన్ లో టిపిసిసి సేవాదళ్ సెక్రెటరీ బోగోజి ముఖేష్ కన్నా ఆధ్వర్యంలో కాంగ్రెస్ సేవాదళ్ ఆన్లైన్ మెంబర్షిప్ కార్యక్రమాన్ని మాజీ మంత్రి జీవన్ రెడ్డి,డిసిసి అధ్యక్షులు గాజంగి నందయ్య లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో సేవాదళ్ ఆర్గనైజేషన్ చాలా కీలకమై



నదని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను పార్టీ కార్యక్రమాలను క్రింది స్థాయి వరకు తీసుకెళ్లేది కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తలేనని సేవాదళ్ సభ్యత్వం లో కార్యకర్తలు ముందుండాలని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలను పేద ప్రజలకు అందే విధంగా సేవా సేవాదళ్ కార్యకర్తలు కష్టపడాలని వారు పిలుపిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గాజుల రాజేందర్,నాయకులు దేవనపల్లి రాజేందర్,నాగభూషణం,మహేందర్,వినయ్ రాకేష్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నవోదయ విద్యాలయం ప్రవేశ అర్హత పరీక్షను పర్యవేక్షించిన జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము

జగిత్యాల టౌన్, డిసెంబర్ 13,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణం లోని జవహర్ నవోదయ విద్యాలయంలో 2026–2027 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతి ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న అర్హత పరీక్షను జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము పర్యవేక్షించారు. పరీక్ష కేంద్రాలను ఆయన స్వయంగా సందర్శించి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పరీక్ష కేంద్రాల్లో తగిన వసతులు విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్ష రాసి మంచి ఫలితాలు సాధించాలని ఆయన



ఆకాంక్షించారు.జవహర్ నవోదయ విద్యాలయాలు గ్రామీణ ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కె. రాము తెలిపారు.

# నేడే రెండవ విడత పంచాయితీ పోరు

**ఎన్నికల నిర్వహణకు సర్వసిద్ధం**
**16 గ్రామపంచాయతీలు, బీర్ పూర్ మండలంలో రెండవ విడతలో ఓటేయనున్న 17,738 మంది ఓటర్లు**
**పోలింగ్ స్టేషన్లో వద్ద బందోబస్తు ఏర్పాటు, ఎస్సై సబ్బని రాజు**
**ఉదయం 7 నుంచి 1 గంటవరకు పోలింగ్**

బీర్ పూర్, డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి):
బీర్ పూర్ మండలంలో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధం అయ్యింది. ఇప్పటికే జోరుగా ప్రచారం నిర్వహించిన అభ్యర్థులు నేటి ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు ఎన్నికల్లో పోటీ




పెరిగింది. మండలంలో రెండవ దశ గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ఆదివారం జరగనున్నాయి.
మండలంలో రెండవ దశ పల్లె పోరుకు సర్వం సిద్ధం చేసినట్లు తెలిపారు. ఆదివారం ఉదయం 7.00 గంటల నుంచి ఈ పోలింగ్ ప్రారంభమవుతుందన్నారు.
ఈ రెండవ దశలో 17,738 మంది ఓటర్లు తమ ఓటు




హక్కు వినియోగించుకోనున్నారని ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మండల ఎన్నికల అధికారి తెలియజేశారు.

నేడే రెండవ విడత పంచాయితీ పోరు తొలి విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరగేలా విస్తృత చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. బీర్ పూర్ మండలంలోని గోండు గూడెం గ్రామపంచాయతీలో సర్పంచ్, వార్డు మెంబర్లకు ఒకే నామినేషన్లు రావడంతో ఏకగ్రీవమయ్యాయని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్, రెవెన్యూ యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందన్నారు. ఎన్నికల ప్రచారం కూడా శుక్రవారం సాయంత్రం 5 గంటలతో ముగిసింది. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి, ఎంపీడీవో భీమేష్, బీర్ పూర్ మండల ఎస్సై సబ్బాని రాజు ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ, భయభ్రాంతులు లేకుండా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య బలోపేతంలో ఓటు కీలకమని పేర్కొంటూ, గ్రామాల భవిష్యత్తు నిర్ణయంలో ఓటు శక్తిని గుర్తించాలని అన్నారు. బందోబస్తు, శాంతిభద్రతల అంశాన్ని పోలీసులు పరిశీలిస్తున్నారని చెప్పారు. పోలింగ్ పూర్తికాగానే కౌంటింగ్ జరుగుతుందన్నారు.

# అత్యవసర సమయంలో ప్రాణదాతలుగా మారిన సోషల్ సర్వీస్ సొసైటీ సభ్యులు

కోరుట్ల,డిసెంబర్ 13 ప్రజాజ్యోతి
కోరుట్ల పట్టణానికి చెందిన ఓ రోగికి అత్యవసర పరిస్థితుల్లో ఓ పాజిటివ్ రక్తం అవసరం ఉండగా.



రక్తం కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో రోగి బంధువులు కోరుట్ల సోషల్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు అమేర్ ఖాన్ ను సంప్రదించారు. విషయం తెలిసిన వెంటనే అమేర్ ఖాన్ స్పందిస్తూ తమ సొసైటీ సభ్యుడు జునేత్ కు సమాచారం అందించారు. సమాచారం అందగానే ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా జునేత్ వెంటనే స్పందించి అమేర్ ఖాన్‌తో కలిసి రక్త నిధి కేంద్రానికి చేరుకుని ఓ పాజిటివ్ రక్తాన్ని దానం చేశారు. సకాలంలో చేసిన రక్తదానం వల్ల రోగి ప్రాణాపాయం నుంచి బయటపడినట్టు వైద్యులు తెలిపారు.
ఈ సందర్భంగా అమేర్ ఖాన్ మాట్లాడుతూ, మానవత్వమే మా సొసైటీ లక్ష్యం. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి ఎప్పుడూ అండగా నిలబడటమే మా బాధ్యత అని పేర్కొన్నారు. జునేత్ మాట్లాడుతూ, ప్రాణం కాపాడే అవకాశం వచ్చినప్పుడు వెనుకాడాల్సిన అవసరం లేదు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి అని ప్రజలకు పిలుపునిచ్చారు.కోరుట్ల సోషల్ సర్వీస్ సొసైటీ సభ్యులు ఇలాంటి సేవా కార్యక్రమాలతో ప్రజల్లో మానవతా విలువలను పెంపొందిస్తూ ప్రశంసలందుకుంటున్నారు.
అత్యవసర సమయంలో ముందుకొచ్చి రక్తదానం చేసిన జునేత్, అమీర్ ఖాన్ ల సేవలను పట్టణ ప్రజలు అభినందించారు.

# సర్పంచ్ దంపతులకు ఘన సన్మానం...

## - ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన సర్పంచ్ దంపతులు..

రామడుగు,డిసెంబర్ 13(ప్రజా జ్యోతి)
రామడుగు మండలంలోని గోపాల్ రావు పేట గ్రామ నూతన సర్పంచ్ దంపతులైన ఎడవల్లి వనజ– నరేందర్ రెడ్డి దంపతులు భారీ మెజారిటీతో



గెలుపొందినందున శనివారం గ్రామ బేడ బుడగ జంగం (ఎస్సీ) కులస్తులు,యూత్ సభ్యులు పెద్ద ఎత్తున సర్పంచ్ దంపతులకు సన్మానం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులు మాట్లాడుతూ మాకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.అలాగే వార్డు సభ్యులు అయిన కళ్లెం సాయి,తూర్పటి అనిల్ లకు సన్మానం చేశారు.సర్పంచ్ దంపతులు కాలనీలో ఎటువంటి సమస్యలైనా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కుల నాయకులు,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట మండలంలో అతి చిన్న గ్రామపంచాయతీ "గుంటుపల్లి చెరువు తండా"

ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని గుంటపల్లి చెరువు తండా గ్రామపంచాయతీ మండలంలో అతి చిన్న గ్రామ పంచాయతీగా నమోదయింది ఇక్కడ కేవలం 138 ఓటు మాత్రమే నమోదయింది ఇంతకు పూర్వం అల్మాస్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉండేది ఊరుకు తండాకు నాలుగు కిలోమీటర్ల దూరం ఉండడంతో తండావాసులు తీవ్ర ఇబ్బంది పడ్డారు గత ప్రభుత్వం చిన్న గ్రామపంచాయతీ లను ఏర్పాటు చేయడంతో గుంటపల్లి చెరువు తండా ప్రత్యేక గ్రామపంచాయతీగా అతి తక్కువ ఓటర్లతో మొదటిసారి ఏకగ్రీవంగా ఎన్నికైనది రెండోసారి ఈసారి కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు




# ఎల్లారెడ్డిపేట సర్పంచ్ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి మద్దతుగా ఇంటింటా ప్రచారం

ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 13( ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఏర్పుల శ్రీనివాస్ మద్దతుగా శనివారం రోజు వాడ వాడలా



ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు మార్కెట్ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వంగా గిరిధర్ రెడ్డి నేవూరి రవీందర్ రెడ్డి, నంది కిషోర్, గంటా తిరుపతి గౌడ్, మిరియాల చెందు, పెద్దల నాయకులు అభ్యర్థిని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మంచి పనులను వారు ఓటర్లకు గుర్తు చేశారు.

# జవహర్ నవోదయ పరీక్ష కేంద్రాల తనిఖీ

కరీంనగర్ టౌన్, డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి)
జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష జరుగుతున్న కరీంనగర్ లోని భగవతి పాఠశాలలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే తనిఖీ చేశారు. పరీక్ష జరుగుతున్న తీరును, కల్పించిన సౌకర్యాలను



పరిశీలించారు. పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# వెండి పథకాన్ని సాధించిన కోరా విద్యార్థిని



కరీంనగర్ టౌన్, డిసెంబర్ 13( ప్రజాజ్యోతి)
ఈ నెల వేములవాడలో నిర్వహించిన షావోలిన్ కుంగు ఫు కరాటే పోటీల్లో కరీంనగర్ విద్యానగర్ కు చెందిన కోర విద్యార్థిని కె.హాసిని పాల్గొని అత్యున్నత ప్రతిభ కనభరచి రెండవ బహుమతిగా వెండి బహుమతిని కైవశం చేసుకుంది. దీనికి గాను పాటశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డి హాసినికి పుష్పగుచ్చంతో అభినందనలు తెలిపారు. తగిన ప్రోత్సాహం అందించిన తల్లితండ్రులకి అభినందనలు తెలియజేసారు.ఈ సందర్భంగా పాటశాల చైర్మన్ డైరెక్టర్లు మట్లాడుతూ విద్యార్థినులు చదువుతో పాటు ఆత్మరక్షణకి ఉపయోగపడే కరాటే నేర్చుకోవాలనీ అమ్మాయిలు అన్ని రంగాల్లో ముందుండాలని పేర్కొన్నారు.

# రెండవ విడత పంచాయతీ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 13( ప్రజాజ్యోతి)
రెండవ విడతలో నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు.గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు–2025లో భాగంగా కరీంనగర్ జిల్లాలో 14న రెండవ విడత పోలింగ్ జరగనున్న నేపథ్యంలో తిమ్మాపూర్ మండలం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేశారు. అదేవిధంగా మానకొండూర్ మండలానికి సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు.
ఈ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్ ను, ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు జిల్లాకేంద్రానికి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.



పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. రూట్, జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు.

# మద్యం పట్టివేత కేసు నమోదు చేసిన రెవెన్యూ అధికారులు

ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి )
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కిష్టం పల్లి గొల్లపల్లి మార్గమధ్యంలో ఆటోలో తీసుక వెళ్తున్న4 మద్యం కాటన్ లను ఎఫ్ ఎస్ టి టీ సభ్యులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు సీజ్ చేసినట్టు ఎఫ్ ఎస్ టి మెంబర్



డిప్యూటీ తాసిల్దార్ మురళీకృష్ణ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రావణ్ అశోక్ తదితరులు ఉన్నారు. వారి సందర్భంగా మాట్లాడుతూ ఒక వ్యక్తి 4 సీసాల కంటే ఎక్కువ ఉండరాదని అంతకంటే ఎక్కువ మద్యం ఉంటే సీజ్ చేస్తామని వారు హెచ్చరించారు.

# ప్రశాంతంగా ముగిసిన నవోదయ ఎంట్రన్స్



**సత్తుపల్లి డిసెంబర్13(ప్రజా జ్యోతి)** పట్టణంలోని బాలుర ప్రభుత్వ పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల రెండింటిలో నవోదయ ఎంట్రన్స్ 6వ తరగతిలో అడ్మిషన్ కోసం శనివారం ఎంట్రన్స్ పరీక్ష జరిగింది. మొత్తం రెండు సెంటర్లలోనూ కలిపి 474 విద్యార్థులను కేటాయించగా 418 మంది విద్యార్థులు హాజరయ్యారు. బాలురు ప్రభుత్వ పాఠశాలకు చీఫ్ సూపరింటెండెంట్ గా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ సొందు, బాలికల ఉన్నత పాఠశాలలో చీఫ్ సూపరింటెండెంట్ గా ప్రసాద్ వ్యవహరించారు.రెండు పాఠశాలలకు మండల విద్యాశాఖ అధికారి యన్ రాజేశ్వరరావు పరిశీలకులుగా వ్యవహరించారు. ప్రశాంతంగా నవోదయ ఎంట్రన్స్ ముగిసినది.

# రెండో విడత ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

## – అడిషనల్ డీసీపీ అడ్మిన్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉండాలని అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం అన్నారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు నేలకొండపల్లి మండలం ఎన్నికల సందర్భంగా పోలీస్ బందోబస్తు సిబ్బంది యొక్క విధివిధానాలపై నేలకొండపల్లిలోని ఫంక్షన్ హాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ..గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతం చేయడానికి పోలీస్ సిబ్బంది సమయసూర్తితో వ్యవహరించాలని సూచించారు.ఎన్నికల విధులలో ఎవరైనా నిర్లక్ష్యం వహించినా, నిబంధనలను ఉల్లంఘించినా శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.విధినిర్వహణలో సిబ్బందికి ఏదైనా ఇబ్బందులు, ఆకస్మిక సమస్యలు ఎదురైతే, వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని, వ్యక్తిగతంగా నిర యాలు తీసుకోవద్దని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావలిని ఖచ్చితంగా పాటిస్తూ..ఎన్నికల విధులలో ఎలాంటి అలసత్వం లేకుండా క్రమశిక్షణతో తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

# స్వతంత్ర అభ్యర్థి చెల్లారి మంగమ్మ ప్రచారం




**వేంసూరు :డిసెంబర్ 13 ప్రజాజ్యోతి** వేంసూరు మండలం అమ్మపాలెం గ్రామ సర్పంచిగా పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి చెల్లారి మంగమ్మ కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలు బలపరిచిన అభ్యర్థి ఈమె ఎన్నికల గుర్తు ఉంగరం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే అమ్మపాలెం గ్రామ ప్రజలకు డ్రైనేజీ వ్యవస్థ పారిశుధ్యం పనులు పంచాయతీ ట్రాక్టర్ బాగు చేయడం వీధి దీపాలు వర్షాకాలం బ్లీచింగ్ పంచాయతీ సమస్యలు పంచాయతీలో ఉన్నటువంటి ప్రజలకు ఇళ్ల సమస్య ఎవరైనా పేద కుటుంబంలో మరణించినట్లయితే వారి మట్టి ఖర్చులకు, రోడ్లు ఎక్కడైతే బురదగుతున్నాయో రోడ్ల విషయం అన్ని సమస్యల పైన ప్రజలకు వివరించి నెలకి రెండు గ్రామసభలు నిర్వహించి ప్రతి ఒక్క గ్రామసభకు గ్రామ ప్రజలు భాగస్వాములు చేసి వారి యొక్క సమస్యలను తీర్చిదిద్దటానికి ముందుకు వచ్చిన శ్రీమతి చెల్లారి మంగమ్మ గారికి మెజార్టీతో గెలిపించవలసిందిగా మంగమ్మ గారు అమ్మపాలెం గ్రామ ప్రజలను కోరడం జరిగింది

# బాలోత్సవ్‌లో గెలుపొందిన త్రివేణి విద్యార్థులు




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక బోడే పూడి విజ్ఞాన కేంద్రం తో 10, 11 తారీఖులతో ఖమ్మం బాలోత్సవ్" వారు నిర్వ హించిన వివిధ పోటీలలో ఆవేణి విద్యార్థులు పాల్గొని,బహుమతులు సాధించారని త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ డా వీరేంద్ర చౌదరి తెలిపారు.ఉపన్యాసం. సీనియర్స్ విభాగంలో బి. హరిచందన రెండవ స్థానం, శాస్త్రీయ న ృత్యం – సీనియర్స్ విభాగం లో పి. సాయి. గీతిక రెండవ స్థానం చిత్రలేఖనం సీనియర్స్ విభాగం లో టి. లోకేష్ సాయి– ప్రత్యేక బహుమతినిబీ గ్రూప్ సాంగ్ – సీనియర్స్ విభాగంలో నిత్యహానినిబీ జెస్సిబీ యం. నిహారిక బీ యని సీహెచ్. తేజస్విని లు పాల్గొని గెలు పొందారు. గెలు పొందిన విద్యార్థులను త్రివేణికృష వేణి విద్యా సంస్థల అధి పతి వై. వేంకటేశ్వర రావు రావు,సి.ఆర్.బ మురళీ కృష గారు, ప్రిన్సి పాలి పి. రాజేంద్ర ప్రసాదిబీ కిడ్స్ ఇంచార్జి స్వప్న అకడమిక్ ఇంచార్జి యం.డి.ముస్తఫా, ఐ.ఐ.టి ఇంచార్జి నయీమ్, క్యాంపస్ ఇంచార్జి చార్లెస్, ట్రాన్స్ పోర్ట్ ఇంచార్జి సందీప్,ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

### రెండవ విడత గ్రామపంచాయతీ

# ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

## – ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు పకడ్బందీ చర్యలు
## – జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 13, ప్రజా జ్యోతి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నేడు ఆదివారం నిర్వహించనున్న రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



ఎన్నికల ప్రక్రియను శాంతియుతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని ఏడు మండలాల్లో 155 గ్రామపంచాయతీలకు సర్పంచ్, 1,392 వార్డులకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా, ఎన్నికల ప్రక్రియలో భాగంగా 16 గ్రామాల్లో సర్పంచ్ పదవులు, 386 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. దీంతో మిగిలిన 138 గ్రామపంచాయతీల్లో సర్పంచ్ పదవులకు, 1006 వార్డులకు రేపు ఆదివారం ఉదయం 7.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం ఓట్ల లెక్కింపు ప్రారంభించనుండగా, అదే రోజున ఫలితాలు ప్రకటించేలా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. ఇందుకోసం లెక్కింపు కేంద్రాల్లో అవసరమైన సిబ్బంది, భద్రతా ఏర్పాట్లు, మౌలిక వసతులు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. రెండవ విడత ఎన్నికలు అన్నపురెడ్డిపల్లి, అస్వారావుపేట, చంద్రుగొండ, చుంచుపల్లి, దమ్మపేట, ములకపల్లి, పాల్వంచ మండలాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ విడతలో మొత్తం 1,392 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, 2,11,892 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నారని కలెక్టర్ వివరించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో తాగునీరు, విద్యుత్, ఫర్నిచర్ తదితర మౌలిక వసతులు అందుబాటులో ఉంచామని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, సీల్స్, ఓటర్ల జాబితాలు, ఫారాలు తదితర అన్ని ఎన్నికల సామగ్రిని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ద్వారా సంబంధిత పోలింగ్ కేంద్రాలకు ఇప్పటికే తరలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు సమయానికి చేరుకుని విధులు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. పోలింగ్ సిబ్బంది, సెక్టార్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు, రిటర్నింగ్ అధికారులకు ముందుగానే శిక్షణ అందించామని, ఎన్నికల నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. భద్రతా పరంగా జిల్లా పోలీస్ శాఖతో సమన్వయం చేసి సున్నితమైన, అత్యంత సున్నితమైన పోలింగ్ కేంద్రాలను గుర్తించి అదనపు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, చెక్ పోస్టులు, మొబైల్ ప్యాట్రోలింగ్ ద్వారా అక్రమ నగదు, మద్యం రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కీలక పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ద్వారా పర్యవేక్షణ చేపడుతున్నట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి వెబ్ కాస్టింగ్ ద్వారా ఐడీఓసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా ఎన్నికల ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే స్పందించేందుకు ప్రత్యేక బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ఎన్నికల సిబ్బంది అందరూ ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటిస్తూ సహకరించాలని కోరారు. జిల్లాలో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు

# ఆదరించండి.. గెలిపించండి అభివృద్ధి చేస్తాను.. బొడ్డు రోజాలక్ష్మి

## – అభివృద్ధి చేశాము ఇంకా అభివృద్ధి చేస్తాము – బుగ్గపాడు సర్పంచ్ బరిలో బిఆర్ఎస్ అభ్యర్థి బొడ్డు







**సత్తుపల్లి డిసెంబర్13(ప్రజా జ్యోతి)** సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా బుగ్గపాడు గ్రామపంచా యతీకి బొడ్డు శివబాబు సతీమణి రోజాలక్ష్మి బరిలో ఉన్నారు. శనివారం గడపగడపకు తిరుగుతూ, ప్రతి ఒక్కరిని పరిచయం చేసుకుంటూ,ఉంగరం గుర్తుపై ఓటేయండి, బుగ్గపాడును అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్తాను, అనంతరం ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలోనే ఎంతగానో అభివృద్ధి చేశామని, ప్రతి ఒక్కరూ ఆదరించి గెలిపిస్తే, ఇంకా మంచి అభివృద్ధి పథంలో నడిపించడానికి మా కుటుంబం, గ్రామస్తుల సహకారంతో కృషి చేస్తామని అభ్యర్థులను వేడుకొన్నారు. గత కాలంలో పాఠశాలను కార్పొరేట్ పాఠశాలగా తీర్చిన ఘనత బి.ఆర్.ఎస్ టైం లో మనకే దక్కిందని అన్నారు. సిసి రోడ్లు, అభివృద్ధి పనులు, రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసిన ప్రభుత్వం బి.ఆర్.ఎస్ అని, ప్రతి ఒక్కరూ ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అభివృద్ధి చేసే వారిని ఆదరించండి,ఇంకా అభివృద్ధికి తోడ్పడండి గ్రామంలో ఎవరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా సుపరిపాలన అందిస్తానని, అభివృద్ధిలో ముందు ఉంచి, ఉత్తమ గ్రామపంచాయతీ దిశగా బాటలు వేస్తానని ఓటరు మహానుభావులకు తెలియజేశారు. ఓటు వేసే ముందు అభివృద్ధి చేసే వ్యక్తి ఎవరు,ఎవరి వలన గ్రామపంచాయతీ అభివృద్ధి చెందుతుంది ఆలోచించి మీ అమూల్యమైన ఓటు వేసి అభివృద్ధికి బాటలు వేసే వారిని ఎన్నుకోవాలని ఇది మన బాధ్యత అని గుర్తు చేశారు. గ్రామపంచాయతీ మొత్తం తిరుగుతూ, గుర్తులను చూపిస్తూ, అందర్నీ పరిచయం చేసుకుంటూ,ప్రచారం చేశారు. ఆమె వెంట బి.ఆర్. ఎస్ నాయకులు,మహిళలు ఉన్నారు.

# అభివృద్ధి చేసే వారిని ఆదరిద్దాం బొమ్మారెడ్డిని గెలిపిద్దాం కామ్రేడ్ యోబు

## – అఖిలపక్షాల ఆదరణలు ఉన్నాయి గెలిపే లక్ష్యం – చెరుకుపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఖాయం





**సత్తుపల్లి డిసెంబర్13(ప్రజా జ్యోతి)** స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో చెరుకుపల్లి సర్పంచ్ అభ్యర్థిగా బొమ్మ రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి ఇటీవల నామినేషన్ వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీ, అధిష్టానం,ఎంఎల్ పార్టీ, తెలుగుదేశం,సిపిఎం, సిపిఐ, అన్ని పార్టీల ఐక్యతతో ఆయనను సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు జరిపించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల పార్టీ అధ్యక్షుడు తడికమల్ల యోబు మాట్లాడుతూ అభివృద్ధి చేసే వారికి ఆదరణ ఇద్దాం, అభివృద్ధి కి పట్టం కట్టాలని అన్ని పార్టీలు ఏకమై ఆయనను సర్పంచ్ అభ్యర్థిగా ఎంచుకున్నామని, గత పాలనలో అనేక పర్యాయాలు వారి మాతృమూర్తి, విజయకుమార్ రెడ్డి సర్పంచులుగా చేసి గ్రామాన్ని ఎంతో అభివృద్ధిలో ముందు ఉంచారని, స్వార్థం లేని నాయకుడిని,సర్పంచ్ గా ఎన్నుకుంటే గ్రామం ఎంతగానో అభివృద్ధి చెందుతుందని, పరిపాలన చేసిన అనుభవం వారికి ఎంతగానో ఉందని, చెరుకుపల్లి గ్రామపంచాయతీ ప్రజలందరూ కత్తెర గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి, గ్రామ అభివృద్ధికి అందరు సహాయ సహకారాలు కావాలని యోబు కోరారు. ఒక వ్యక్తిగా ఎన్నో పదవులు చేశారని, మంచి వ్యక్తి కాబట్టే అనేక పదవులు ఇచ్చారని, గ్రామ ప్రజలకు,అభివృద్ధికి ఎటువంటి ఇబ్బంది ఉండదని, అతనిని మేమందరం కలిసి ఎంచుకున్నామని తెలియజేశారు. పంచాయతీలోని ప్రతి ఒక్కరిని సలహా తీసుకొని అభివృద్ధిలో ముందు ఉంటామని, అందరూ ఆశయాలు మేరకు ఏమి చేయాలి అనేది ఒక నిర యం మీదే ఉంటుందని, అభివృద్ధి చేసే వారిని ఆదరించి గెలిపించాలని కోరారు.

# మధుబాబు మేనిఫెస్టో గంగారం రూపురేఖలు మార్చుతుంది

## – ఆడబిడ్డగా ఆదరించండి, ఆశీర్వదించండి, గెలిపించండి.. కాకర్ల రేవతి
## – అధిష్టానం,పెద్దల ఆశీస్సులు ఉన్నాయి అభివృద్ధికి డోకా ఉండదు





**సత్తుపల్లి డిసెంబర్13 (ప్రజా జ్యోతి)** స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో,ప్రజా సేవ చేసేందుకు ముందుకు వచ్చిన గంగారం, గ్రామపంచాయతీకి చెందిన కాకర్ల రేవతి అధిష్టానం,స్థానిక శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్, గంగారం అభివృద్ధి ప్రదాత అయిన, మాజీ వైస్ ఎంపీపీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు మధుమోహన్ రెడ్డి (మధుబాబు) గంగారం గ్రామ ప్రజల ఆశీస్సులతో బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి సర్పంచ్ బరిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే అదృష్టం నాకు కల్పించినందుకు, గ్రామ పెద్దలు నాపై నమ్మకంతో,నన్ను బలపరిచినందుకు, ఎంతో ఆనందంగా ఉందని, పెద్దల దీవెనల, ప్రజల కోసం ప్రజాసేవ చేసేందుకు నిత్యం ప్రజలతో ఉంటూ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటానని, మీ ఆడబిడ్డగా నన్ను గెలిపించండి. మీ అందరి ఆశీస్సులు కావాలని అన్నారు. మీ అందరూ ఆశీస్సులు తో నన్ను ఏర్పాటు చేసుకున్నందుకు చాలా గర్వంగా ఉందని, గంగారం గ్రామ పంచాయితీ బాధ్యత నాపై పెట్టినందుకు,మీ నమ్మకాన్ని కచ్చితంగా అభివృద్ధి దిశగా కొనసాగిస్తానని, మీరు చెప్పినట్లుగా, మీ అడుగుజాడల్లో నడుచుకుంటూ, అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా, సమస్యలేని గంగారం గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని తెలియజేశారు. గంగారం గ్రామ ప్రజలంతా ఒక తాటిపై ఉండి నా సేవ ద్వారా గంగారం గ్రామపంచాయతీ రుణం తీర్చుకుంటానని, ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ, ఎలాంటి సమస్య అయినా తీర్చిదిద్దుతానని, పెద్దలు సలహాలతో ముందుకు నడుస్తూ,అభివృద్ధి బాటలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతానని తెలియజేశారు. గంగారం ప్రజలందరూ నన్ను గెలిపించాలని, కచ్చితంగా సేవ చేస్తానని, అభివృద్ధిలో ముందు ఉంచుతానని, ప్రతి ఒక్కరూ ఆశీస్సులు నాపై ఉంచి,ఆడబిడ్డగా గెలిపించాలని, మనసూర్తిగా కోరుకుంటున్నాను. దాసరి మధుమోహన్ రెడ్డి గంగారం గ్రామం కోసం అభివృద్ధి ప్రణాళికను ఇటీవల రిలీజ్ చేయటం ఎంతో ఆనందమని, దానివలన గంగారం గ్రామం రూపురేఖలు మారి అభివృద్ధి దశలో ముందుంటుందని, ప్రజలకు కావలసింది అభివృద్ధిని, ప్రజలంతా అభివృద్ధి చేసే వారిని ఆశీర్వదించి గెలిపించాలని ప్రతి ఒక్కరిని గుర్తు చూపించు కత్తెరపై ఓటు వేసి నన్ను గెలిపించాలని ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు. గ్రామం మొత్తం కలియ తిరుగుతూ, అందరితో కలిసిమెలిసి ప్రచారం గెలుపు దిశగా ముమ్మరం చేశారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు,వార్డు సభ్యులు,అభిమానులు అధికంగా పాల్గొన్నారు.

# ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

## – ర్యాలీలు, డిజెలకు అనుమతులు లేదు – రోడ్డు ప్రమాదాల నివారనే లక్ష్యం
## – గంజాయి రవాణాపై పటిష్ట నిఘా: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**ఇల్లందు, డిసెంబర్ 13, ప్రజాజ్యోతి:** ఈ నెలలో 14, 17వ తేదీలలో జరిగే 2, 3వ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ బి. రోహిత్ రాజు కోరారు. మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా శనివారం ఇల్లందు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఇల్లందు సబ్ డివిజన్ పరిధిలోని డిఎస్పి, సీఐలు, ఎస్ఐలతో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ 17న ఎన్నికల అనంతరం ఫలితాలు వచ్చాక ర్యాలీలు, డిజె లకు అనుమతులు లేవని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారనే తమ లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లాలో గంజాయి రవాణాపై పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మూడో విడతలో జిల్లా వ్యాప్తంగా 160 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వ హించడం జరుగుతుందని, ఇల్లందు సబ్ డివిజన్ పరిధిలో 88 పంచాయతీలకు ఎన్నికలు నిర్వహిం చనున్నట్లు పేర్కొన్నారు. సుమారుగా 1400 మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో ఉంటారన్నారు. ముఖ్యంగా గంజాయి అమ్మి వచ్చిన డబ్బులను సైతం రికవరీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 3 పిడి కేసులను నమోదు చేయడం జరిగిందని, మరో 2 రెండు కేసులు సైతం నమోదు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సైబర్ నేరాల బారినపడి చాలామంది ఆర్థికంగా నష్టపోతున్నారని, అవగాహన కల్పించినప్పటికీ ఏదో ఒక రూపంలో మోసపోతూనే ఉన్నారని తెలిపారు. ఇల్లందు డిఎస్పి ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించడం సంతోషకరమని, ఇల్లందు పోలీసుల పనితీరు భేష్ అని కొనియాడారు. ఇల్లందు సబ్ డివిజన్ పరిధిలో ఎల్ డబ్ల్యూఈ ప్రభావిత ప్రాంతాలు, పొలిటికల్ అసెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలు ఉండడంవల్ల ఎలాంటి చర్యలు తీసుకోవాలో సూచించినట్లు పేర్కొన్నారు. ఆటోలలో పాఠశాలలకు తరలించే క్రమంలో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించడం జరుగుతుందని, వాటిపై దృష్టి సారించినట్లు తెలిపారు. ద్విచక్ర వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా ఇష్టానుసారంగా సంచరించడం జరుగుతుందని వాటిని త్వరలోనే అరికడతామని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా నార్కోటిక్ శిక్షణ పొందిన శునకం చే తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, ఇది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రథమమని తెలిపారు. అజ్ఞాతంలో ఉండి లొంగిపోయిన నక్సల్స్ కు నష్టపరిహార చెక్కులను వెంటనే ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా లొంగిపోయిన నక్సల్స్ కదలికలపై నిఘా పెట్టడంతోపాటు, ఎప్పటికప్పుడు పర్యవేక్షించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో మావోయిస్టుల ఉనికి లేదని, కర్రెగుట్టలు, కొన్ని ఏరియా సరిహద్దుల్లో సంచరించడం జరుగుతుందన్నారు. ఎల్ డబ్ల్యూఈ లకు సంబంధించి 22 నుంచి 25 రోడ్డు పనులను ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖలకు అప్పగించినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నెట్వర్క్ సమస్య ఉంటే సంబంధిత నెట్వర్క్ వారితో సిగ్నల్ సమస్య లేకుండా చూస్తానని పేర్కొన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పూర్తయ్యేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పీ ఎన్. చంద్రభాను, ఇల్లందు, టేకులపల్లి, గుండాల సీఐలు తాటిపాముల సురేష్, బత్తుల సత్యనారాయణ, టి. రవీందర్, ఎస్ఐలు హసీనా, నాగుల్ మీరా, రాజేందర్, సైదా రవూఫ్, శ్రీనివాస్ రెడ్డి, సమ్మిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్రాంతికి ప్రత్యేక రైళ్ళు

### దక్షిణ మధ్య రైల్వే వెల్లడి రద్దీని తగ్గించేందుకు చర్యలు

న్యూఢిల్లీ,డిసెంబర్13(ప్రజాజ్యోతి): సంక్రాంతి పండగ, శబరిమల యాత్రల సందర్భంగా ప్రయాణికుల రద్దీని ద ృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే పలు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ప్రకటించింది. ప్రయాణికుల డిమాండ్‌కు



అనుగుణంగా ఈ రైళ్లను ఏర్పాటు చేసినట్లు రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. సంక్రాంతి పండగ కోసం సికింద్రాబాద్-అనకాపల్లి (07041) మధ్య జనవరి 4, 11, 18 తేదీల్లో ప్రత్యేక రైలు నడుస్తుంది. తిరుగు ప్రయాణంలో అనకాపల్లి-సికింద్రాబాద్ (07042) మధ్య జనవరి 5, 12, 19 తేదీల్లో ఈ సర్వీసు అందుబాటులో ఉంటుంది. అలాగే హైదరాబాద్-గోరఖ్‌పూర్ (07075) మధ్య జనవరి 9, 16, 23 తేదీల్లో, గోరఖ్‌పూర్-హైదరాబాద్ (07076) మధ్య జనవరి 11, 18, 25 తేదీల్లో ప్రత్యేక రైళ్లు నడపనున్నారు. వీటితో పాటు మచిలీపట్నం-అజ్మీర్ (07274) మధ్య ఈ నెల 21న, అజ్మీర్-మచిలీపట్నం (07275) మధ్య ఈ నెల 28న కూడా ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేశారు. శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం జనవరి నెలలో నాలుగు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే వెల్లడించింది. చర్లపల్లి-కొల్లాం మార్గంలో 07135/07136 నంబర్లతో ఈ రైళ్లు నడుస్తాయి. 07135 నంబర్ రైలు జనవరి 14, 21 తేదీల్లో చర్లపల్లి నుంచి కొల్లాంకు బయలుదేరుతుంది. తిరుగు ప్రయాణంలో 07136 నంబర్ రైలు కొల్లాం నుంచి చర్లపల్లికి ప్రయాణిస్తుంది. ఈ రైళ్లకు కాచిగూడ, కర్నూలు, డోన్, గుత్తి, కడప, తిరుపతి, కాట్పాడి, ఈరోడ్, త్రిచూర్, ఎర్నాకుళం స్టేషన్లలో హాల్ట్ సౌకర్యం కల్పించినట్లు అధికారులు వివరించారు.

## బెంగాల్‌లో 58 లక్షల ఓట్లు తొలగింపు

న్యూఢిల్లీ,డిసెంబర్13(ప్రజాజ్యోతి): పశ్చిమ బెంగాల్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (%ూా=%) ప్రక్రియ రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. రాష్ట్రవ్యాప్తంగా ఏకంగా 58 లక్షలకు పైగా ఓట్లను ఎన్నికల సంఘం (ఈసీ) తొలగించడమే ఇందుకు ప్రధాన కారణం. శుక్రవారం నియోజకవర్గాల వారీగా తొలగించిన ఓటర్ల వివరాలను ఈసీ విడుదల చేసింది. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రాతినిధ్యం వహిస్తున్న భవానీపూర్ నియోజకవర్గంలో 44,787 ఓట్లను జాబితా నుంచి తొలగించారు. అదే సమయంలో, ప్రతిపక్ష నేత సువేందు అధికారి నియోజకవర్గమైన నందిగ్రాంలో 10,599 ఓట్లను తొలగించారు. త ృణమూల్ కాంగ్రెస్‌కు పట్టున్న చౌరింగీలో అత్యధికంగా 74,553 ఓట్లు, కోల్‌కతా పోర్టులో




63,730 ఓట్లు తొలగించారు. జిల్లాల వారీగా చూస్తే, టీఎంసీకి కంచుకోటగా భావించే దక్షిణ 24 పరగణాల జిల్లాలో అత్యధికంగా 8,16,047 ఓట్లు గల్లంతయ్యాయి. మరణాలు, ఓటర్లు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడం, నకిలీ ఓట్లు ఉండటం వంటి కారణాలతో ఈ తొలగింపులు చేపట్టినట్లు ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఈ నెల 16న ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నట్లు, ఆ తర్వాత పూర్తి వివరాలు వెల్లడవుతాయని తెలిపింది. ఇదిలా ఉండగా, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పర్యవేక్షించేందుకు 8 రాష్ట్రాలకు ఎన్నికల సంఘం ప్రత్యేక పరిశీలకులను నియమించింది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, గుజరాత్ సహా ఎనిమిది రాష్ట్రాలకు 'స్పెషల్ రోల్ అబ్జర్వర్స్' ను నియమించినట్లు ప్రకటించింది. వీరు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో తుది జాబితా ప్రచురించే వరకు క్షేత్రస్థాయిలో పనిచేస్తూ, రాజకీయ పార్టీలతో సమన్వయం చేసుకుంటారు.

## హిట్ అండ్ రన్ కేసులో బెయిల్ నిరాకరణ

### ఇలాంటి వారికి గుణపాఠం నేర్పాల్సిందే ముంబై కేసులో సుప్రీం తీవ్ర వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,డిసెంబరు13 (ప్రజాజ్యోతి): ముంబయిలో గతేడాది చోటుచేసుకున్న హిట్-అండ్-రన్ కేసు లో సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తనకు బెయిల్ ఇవ్వాల్సిందిగా కోరుతూ.. నిందితుడు మిహిర్ షా వేసిన పిటిషన్‌పై దర్యాప్తునకు నిరాకరించింది. ఇలాంటి అబ్బాయిలకు తగిన గుణపాఠం నేర్పించాల్సిందేనని వ్యాఖ్యానించింది. హిట్-అండ్-రన్ కేసులో బైక్‌పై



వస్తోన్న వారిని అతివేగంగా తన కారుతో ఢీకొట్టడమే కాకుండా నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఏజీ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. చేసిన నేరానికి గానూ అతడు కొద్ది రోజుల పాటు జైల్లోనే ఉండాలని ఆదేశించింది. గతేడాది ముంబయిలోని వర్లీ ప్రాంతంలో శివసేన నేత రాజేశ్ షా కుమారుడు మిహిర్ షా మద్యం మత్తులో బీఎండబ్ల్యూ కారును వేగంగా నడుపుతూ ముందు వెళ్తున్న స్కూటీని ఢీకొట్టాడు. దీంతో స్కూటీపై ఉన్న దంపతులు ఎగిరిపడ్డారు. వేగంగా వెళ్తున్న కారు మహిళపై నుంచి దూసుకెళ్లడంతో కావేరి నక్వా (45) అక్కడికక్కడే మరణించగా.. ఆమె భర్త గాయపడ్డారు. అయితే, ప్రమాదం తర్వాత మిహిర్ ఘటనకు కొద్ది దూరంలో తన కారును వదిలేసి ఆటోలో అక్కడి నుంచి పరారయ్యాడు. అనంతరం పోలీసులు అతడిని అరెస్టు చేశారు. ఈ కేసులో బెయిల్ ఇవ్వాలని మిహిర్ ముంబయి హైకోర్టులో పిటిషన్ వేయగా న్యాయస్థానం నిరాకరించింది. దీంతో అతడు సుప్రీంను ఆశ్రయించాడు.

# హామీలు అమలు చేయలేకే ఎన్నికలు ఆలస్యం..!

## - కాంగ్రెస్‌పై మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఫైర్

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి):** వనపర్తి జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి తన నివాసంలో శనివారం బీ ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో



నిర్వహించిన ప్రెస్ మీట్‌లో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు రెండు సంవత్సరాల సమయం తీసుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. హామీలు అమలు చేస్తే ఎప్పుడో ఎన్నికలు నిర్వహించేవారని, ప్రజల అమాయకత్వాన్ని సొమ్ము చేసుకోవడంలో కాంగ్రెస్ ముందుంటుందని మండిపడ్డారు. హామీలు అమలు చేయడం సాధ్యం కాదన్న విషయం కాంగ్రెస్ నాయకులకు తెలుసని, అయినా ఎన్నికల సమయంలో సీఎం, డిప్యూటీ సీఎం పెద్ద పెద్ద మాటలు మాట్లాడారని విమర్శించారు. ఇప్పుడు హామీల అమలు సమయం వచ్చేసరికి ఎవరూ మాట్లాడటం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 700 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, గురుకులాల్లో చదువుతున్న సుమారు 60 మంది విద్యార్థులు మ ృతి చెందారని తెలిపారు. చేనేత కార్మికులు కూడా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కంటే ఎక్కువ జీతాలు ఇచ్చారని గుర్తు చేశారు. అయితే గత రెండేళ్లుగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రభుత్వం అందజేయకపోవడంతో ఉద్యోగులు ప్రభుత్వానికి లేఖలు రాసి ఆత్మహత్యలకు పాల్పడుతున్న పరిస్థితి ఏర్పడిందని అన్నారు. రైతులకు బోనస్, కరెంట్, నీళ్లు, వడ్ల కొనుగోలు, రైతు బంధు, యూరియా విషయంలో తీవ్ర ఇబ్బందులు పెట్టారని విమర్శించారు. యాసంగి సీజన్ ప్రారంభమైనా రైతు బంధు ఇస్తారో లేదో ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకే ఒక సీజన్‌లో రైతు బంధు వేసిందని గుర్తు చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం సీఎం పర్యటనలు చేసి ప్రచారం చేశారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థులు గెలవడం సహజమని, ప్రజల మన్ననలు పొందితే అధికార పార్టీకి అనుకూలంగా తీర్పు వస్తుందని తెలిపారు. ఎంత అధికార దుర్వినియోగం చేసినా ప్రజలు బీ ఆర్ ఎస్ వైపే మొగ్గు చూపారని, సోలీపూర్ తీర్పు ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు. కొంతమంది అధికారులు ఉద్దేశ్యపూర్వకంగా తప్పులు చేశారని ఆరోపిస్తూ, ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. బీ ఆర్ ఎస్ బలపరిచిన అభ్యర్థులు అనేక చోట్ల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్న సమయంలో ప్రతి నియోజకవర్గంలో సర్పంచ్ స్థానాల్లో ప్రతిపక్షానికి ఐదు నుంచి పది శాతానికి మించి రాలేదని గుర్తు చేశారు. తమ పరిపాలనపై నమ్మకం ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం విధ్వంసమైందని సీఎం, మంత్రులు మాట్లాడటం సరికాదని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం 60 వేల కోట్ల అప్పుతో ప్రారంభమైందని, కేసీఆర్ దిగిపోయే సమయానికి 3 లక్షల 25 వేల కోట్ల అప్పు ఉందని పార్లమెంటులో కేంద్రం ప్రకటించిందని తెలిపారు. రాష్ట్రం సాధించిన ప్రగతిపై కేంద్రం నివేదికలు ఇస్తుందని, తెలంగాణకు కేంద్రం ఇచ్చిన అవార్డులే కేసీఆర్ పాలనకు నిదర్శనమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సమ్మిట్‌లలో అనేక మంది తెలంగాణ అభివ ృద్ధిని కొనియాడారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందని విమర్శించారు. మొదటి విడతలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఇచ్చిన తీర్పుకు ధన్యవాదాలు తెలిపారు. ఇదే విధంగా రెండో, మూడో విడతల్లో కూడా ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. పార్టీ కోసం కష్టపడుతున్న నాయకులు, కార్యకర్తలకు హ ృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, జిల్లా రైతు సమితి మాజీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎం.పి.పి. క ృష్ణా నాయక్, చంద్రశేఖర్ నాయక్, వేణుగోపాల్, మాజీ కౌన్సిలర్లు నాగన్న యాదవ్, ప్రేమ్ నాథ్ రెడ్డి, గులాం ఖాదర్ ఖాన్, ఇమ్రాన్, బొబ్బిలి ప్రేమ్ కుమార్, సయ్యద్ జమీల్, నందిమల్ల సుబ్బు, మంద రాము, సూర్యవంశం మునికుమార్, నీలస్వామి, పెద్ద ముక్కల రవి, జె. శ్రీనివాసులు, అలీమ్, నవాజ్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవెంట్ మేనేజర్‌లా రేవంత్ వ్యవహారం

మొదటిపేజీ తరువాయి..

విమర్శించారు. ప్రజా సమస్యలు పక్కన పెట్టి మెస్సీతో ఫుట్‌బాల్ ఆడుతున్నారని మండిపడ్డారు. సింగరేణిలో క్వార్టర్లు బాగు చేయడానికి, సిబ్బందికి జీతాలు ఇవ్వడానికి డబ్బులు లేవు. కానీ సింగరేణి డబ్బులు రూ.100 కోట్లు పెట్టి ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడుతున్నారు. పేదల ఇళ్లను కూలుస్తున్న హైడ్రా.. పెద్దల కబ్జాను పట్టించుకోవడం లేదు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత చేసిన ఆరోపణలపై ప్రభుత్వం విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గుర్తులు ఉండవు. ఈ ఎన్నికలంటేనే అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. అధికారంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ



50 శాతం కూడా గెలవలేదు. గెలిచిన వారిని తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తోంది. ప్రజలకు ఆ పార్టీ పట్ల ఎంత విముఖత ఉందో దీన్ని బట్టి అర్థం చేసుకోవాలని ఈటల రాజేందర్ అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పీఆర్వో సోషల్ మీడియాలో పెట్టిన పోస్టుపై ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను బీజేపీ ఎంపీనని... తాను కూడా కొన్ని పోస్టులను చూశానని ప్రస్తావించారు. అవగాహన లేకుండా కొంతమంది తనపై కుట్ర పూరితంగా పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. అయితే వాటిని తాను పట్టించుకోనని స్పష్టం చేశారు. అవగాహన ఉన్నవారు అలా పోస్టులు పెడతారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. తాను ఏ పార్టీలో ఉండాలో ప్రజలు తేల్చుకుంటారని చెప్పుకొచ్చారు. ఈ అంశాలను బీజేపీ హైకమాండ్ తేలుస్తుందని.. సమయమే ఇది డిసైడ్ చేస్తుందని వ్యాఖ్యానించారు. తనపై ఎవరు ఏమి చేస్తున్నారు.. ఎవరేం చెబుతున్నారో ప్రజలకు అర్థమవుతోందని తెలిపారు. సందర్భం వచ్చినప్పుడు అన్ని విషయాలు చెబుతానని అన్నారు. రెండు, మూడో విడత పంచాయతీ ఎన్నికలు పూర్తి అయ్యాక ఇటీవల జరిగిన పరిణామాలన్నీ తాను చెబుతానని ఈటల రాజేందర్ పేర్కొన్నారు .

## నల్లమల ప్రాజెక్టుకు అనుమతులివ్వొద్దు

మొదటిపేజీ తరువాయి..

ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదిస్తున్న నల్లమల సాగర్ ప్రాజెక్టు, ఆల్మట్టి డ్యాం కోసం కర్ణాటక చేపడుతున్న భూ సేకరణకు అనుమతులు నిరాకరించాలని కోరారు. గోదావరి నీటిని తరలించేందుకు ఏపీ ప్రభుత్వం కొత్తగా నల్లమల సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి సిద్ధమవుతోందని, ఇది బచావత్ ట్రైబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా ఉందని లేఖలో పేర్కొన్నారు. గతంలో పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రతిపాదించగా.. ప్రీ ఫీజిబిలిటీ నివేదికను కేంద్ర అటవీ, పర్యావరణశాఖ తిరస్కరించినట్లు



గుర్తు చేశారు. ఆ ప్రాజెక్టు స్థానంలో తాజాగా నల్లమల సాగర్ నిర్మాణానికి డీపీఆర్ తయారీ కోసం ఏపీ సర్కారు టెండర్ నోటీసు విడుదల చేసిందని పేర్కొన్నారు. 2026-2031 సంవత్సరాలకు తెలంగాణలోని ప్రాణహిత చేవెళ్ల సుజల స్రవంతి, నారాయణ్‌పేట్- కొడంగల్ లిఫ్ట్, సీతారామ లిఫ్ట్, పాలమూరు, రంగారెడ్డి లిఫ్ట్, ముక్తేశ్వర్ లిఫ్ట్, మోడికుంట వాగు, చనక-కొరాట ప్రాజెక్టులకు పీఎంకేఎస్‌వై-ఏఐబీపీ కింద నిధులు కేటాయించాలని ఉత్తమ్ విజ్ఞప్తి చేశారు. కృష్ణా ట్రైబ్యునల్-2 విచారణ త్వరగా పూర్తి చేసి.. ఈ ప్రాజెక్టులకు అనుమతులివ్వాలని కోరారు. పాలమూరు -రంగారెడ్డి తొలిదశ, సమ్మక్క-సారక్క ప్రాజెక్టుల డీపీఆర్‌లు ఇప్పటికే కేంద్ర జలసంఘానికి అందించామని తెలిపారు. ఈ రెండు ప్రాజక్టులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని కోరారు. మంత్రి రాసిన లేఖను రాష్ట్ర నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా.. జలశక్తి కార్యదర్శికి అందజేశారు.



# ఉప్పల్‌లో ఆద్యంతం ఆనంద క్షణాలు

మొదటిపేజీ తరువాయి..

మెస్సీకి పరిచయం చేశారు. రేవంత్ మనువడితో మెస్సీ కాసేపు ఫుట్‌బాల్ ఆడారు. అనంతరం తన మనువడితో కలిసి సీఎం రేవంత్ మెస్సీతో ఫొటో దిగారు. మెస్సీ మ్యాచ్ చూసేందుకు హైదరాబాద్ వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.. మ్యాచ్ అనంతరం అతడితో కలిసి ఫొటో దిగారు.

ఇక, తన కోసం వచ్చిన ప్రేక్షకులకు స్టేడియం చుట్టూ తిరుగుతూ మెస్సీ అభివాదం చేశారు. దీంతో ఉప్పల్ స్టేడియం మొత్తం మెస్సీ నామస్మరణతో మోరుమోగిపోయింది. మొత్తానికి మెస్సీ హైదరాబాద్ పర్యటన విజయవంతంగా ముగిసింది. మెస్సీ మ్యాచ్ సందర్భంగా, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ వారసులు.. కుమారుడు అల్లు అయాన్ , కుమార్తె అల్లు అర్హ ఉప్పల్ స్టేడియంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తమ స్నేహితులతో కలిసి వచ్చిన ఈ అన్నాచెల్లెళ్లు అక్కడి వాతావరణాన్ని ఉల్లాసంగా మార్చేశారు. కెమెరాల కంట పడినప్పుడు, అయాన్ అక్కడున్న వారందరికీ ఉత్సాహంగా 'హాయ్' చెప్పారు. సరదాగా, తన చెల్లి అర్హ ముఖం కెమెరాకు కనిపించకుండా అయాన్ చెయ్యి అడ్డం పెట్టడం అందరి దృష్టిని ఆకర్షించింది. స్టేడియంలో ఉన్న వారితో ఈ అన్నాచె÷-లలెళ్లు కాసేపు సరదాగా మాట్లాడారు. ప్రస్తుతం ఈ క్యూట్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది, అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. కోల్‌కతాలోని సాల్ట్ లేక్ స్టేడియంలో మెస్సీ కార్యక్రమం సందర్భంగా జరిగిన గందరగోళ పరిస్థితుల దృష్ట్యా, హైదరాబాద్ పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు. ఉప్పల్ స్టేడియం పరిసరాల్లో మాత్రమే స్టేడియంలోకి అనుమతించారు. మ్యాచ్ దృష్ట్యా ఉప్పల్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు, పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. మెస్సీ పర్యటన




భద్రతను కట్టుదిట్టం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కేవలం పాసులు ఉన్నవారిని హైదరాబాద్‌లో క్రీడా , సామాజిక అంశాలలో ఒక మరపురాని రోజుగా నిలిచింది.

## మ్యాచ్ అడకుండానే వెనుదిరిగిన మెస్సీ

మొదటిపేజీ తరువాయి..

మెస్సీకి క్షమాపణ చెప్పారు. ఈ మేరకు ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'సాల్ట్ లేక్ స్టేడియంలో నిర్వాహణ లోపం గురించి తెలిసి షాక్‌కు గురయ్యాను. బాధ కూడా వేసింది. నేను స్టేడియానికి వస్తూ ఉన్నాను. లియోనల్ మెస్సి, స్పోర్ట్స్ లవర్స్, మెస్సి ఫ్యాన్స్‌కు క్షమాపణ చెబుతున్నాను. సంఘటనపై నేను ఎంక్వైరీ కమిటీ వేస్తున్నాను. కమిటీ ఈ సంఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తుంది.




భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకుంటాము. మరో సారి స్పోర్ట్స్ లవర్స్‌కు నా హృదయ పూర్వక క్షమాపణలు చెబుతున్నాను' అని ఆమె అన్నారు. కాగా, మరికాసేపట్లో మెస్సి హైదరాబాద్ బయలుదేరుతారు. రాత్రి ఏడు గంటల సమయంలో ఉప్పల్ స్టేడియంలో జరిగే ఫుట్‌బాల్ మ్యాచ్‌లో పాల్గొంటారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మెస్సితో ఫుల్‌బాల్ ఆడనున్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967